# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, డిశంబరు 8, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VII సంబరు --2

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 17

**WEDNESDAY, THE 8th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VII No. - 2**

17 - Agrahayan , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాష్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( రెండవ  సమావేశపు  రెండవ రోజు  )

**బుధ వారము,  డిశంబరు 8, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

(   గౌ.  సభాపతి  అధ్యక్ష స్థానములో   వున్నారు   )

----------

**8-12-2004**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సంతాప ప్రతిపాదన
5. సభా సమక్షములో ఉంచిన పత్రములు
6. సభా కార్యక్రమము
7. భారీ నీటిపారుదల శాఖామంత్రిగారి వివరణ
8. లఘుచర్చ

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయుట గురించి

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము

MR. SPEAKER: I have received adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding inaction of the Government in checking the middlemen, thereby the farmers are put to huge losses and committing suicides for not getting minimum support price for their agriculture produce and the same has been disallowed.

I have received another adjournment motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding regularization of illegal electricity connections to agriculture farmers and disconnection to SC/ST colonies is also disallowed.

I have received adjournment motion given notice of by Sri G. Kishan Reddy regarding need to pass resolution requesting Government of India to bring in legislation providing 'A', 'B', 'C' 'D' categorization Scheduled Castes as per the directions of the Supreme Court is also disallowed.

There is another adjournment motion given notice of by Sri Komireddy Ramulu regarding shifting of Tirumala Engineering College to Rangareddy District from Metpalli Constituency is also disallowed.

I request the concerned Members to come in different form and I would consider the same.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః ఈ రోజున రైతాంగానికి సంబంధించిన ప్రాజెక్ట్స్ ప్రారంభం కావడం మంచిదే. కానీ వారికి వెంటనే ఇవ్వవలసిన రిలీఫ్ కానీ, కనీస మద్దతు ధర కానీ రావడం లేదు. ప్రత్తి ధరలు అడ్డగోలుగా ఉన్నాయి. రైతులను దగా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః వేరే రూల్ క్రింద రండి. ఎలవ్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్యః రైతులను రక్షించాలి. రైతులు ఆత్మహత్యలకు కారణం దోపిడీకి వారు గురి కావడమే. వారిని ప్రకృతి ఒక వైపున మోసం చేస్తోంది. ఒక వైపున ధరలు మోసం చేస్తున్నాయి. గిట్టుబాటు ధరలు లేవు. ఇది ప్రధాన సమస్య. అధికారులకు వదిలితే పోయేది కాదు. అసెంబ్లీలో చర్చించాలి. ప్రత్యేకంగా కమిటీ వెయ్యాలి. అదేం లేకుండా రైతాంగం బాగు పడే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్ః దానికి రూల్స్ ఉన్నాయి. డిఫరెంట్ రూల్ యూజ్ చెయ్యండి. నోటీస్ ఇవ్వండి. డెఫినిట్‌గా ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్యః ఆల్‌రెడీ నోటీస్ ఇచ్చాము. నిన్నటి పరిస్థితిని చూస్తే, ఈ రోజు కూడా వస్తుందనిపించడం లేదు. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ అన్నీ deemed to be answered అయ్యాయి. ఇది చాలా ప్రధానమైన సమస్య. రైతాంగం నాశనం అవుతోంది. మధ్య దళారుల వల్ల వారు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు. చాలా అధ్వాన్న పరిస్థితిగా ఉంది.

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. క్వశ్చన్ అవర్ చాలా ఇంపార్టెంట్. We can not waste it. కూర్చోండి. మీరు రెయిజ్ చేసిన విషయాలు డిస్‌ఎలవ్ అయ్యాయి. ఇంకొక రూల్ క్రింద అవకాశం ఉంది. ఆ రూల్ ప్రొవిజన్ యూజ్ చెయ్యండి. Definitely, I will consider it.

క్వశ్చన్ నెం. 1229, మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్.

(ఇంటరప్షన్స్)

(సి.పి.ఐ, సి.పి.ఎం, బి.జె.పి, టి.డి.పి పార్టీల సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి)ః అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్: వేరే రూల్ క్రింద రండి. ఎగ్జామిన్ చేసి, కన్సిడర్ చేస్తాను. ఇప్పుడు క్వశ్చన్ అవర్ ..

(ఇంటరప్షన్స్)

దయచేసి కూర్చోండి. క్వశ్చన్ అవర్ ఉంది. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. వాటిని తీసుకోవాలి. డిఫరెంట్ ఫార్మ్‌లో రండి. దయచేసి కూర్చోండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి: మేము 304 క్రింద ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్: ఎగ్జామిన్ చేసి కన్సిడర్ చేస్తాను. దయచేసి కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ నోముల నర్సింహయ్య: రైతులకు తిండి దొరకడం లేదు అధ్యక్షా . రైతాంగానికి సంబంధించిన సమస్య . చర్చించాలి. రైతాంగం అణగారిపోతోంది. వ్యవసాయ కార్మికులున్నారు. వారి సమస్యలు ఉన్నాయి. బిక్షగాళ్ల మాదిరిగా తయారవుతున్నారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి: 304, 74 క్రింద కూడా ఇచ్చాము. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ఎగ్జామిన్ చేస్తాను. మీరు ఇచ్చిన ఇష్యూస్ మీద ఎగ్జామిన్ చేస్తాను. ప్రయారిటీ ఇస్తాము. కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య: టెండర్స్ కంటే కూడా ప్రధాన సమస్య రైతులది. దానిని చూసుకుంటూ, ప్రాజెక్టులు చూడాలి. మధ్య దళారుల వల్ల మోసపోతున్నారు.

మిస్టర్ స్పీకర్: సమయం వృధా అవుతోంది. ఎట్లాగండీ?

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): టెండర్స్ మీద చర్చ ఏమయింది?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు రెయిజ్ చేసిన ఇష్యూస్ వేరే రూపంలో తీసుకు రండి. నేను ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రపంచ బ్యాంకు విధానాలతో రైతాంగాన్ని ఆత్మహత్యల పాలు చేశారు. ఇప్పుడు సబ్సిడీలు లేవు. రైతుల దళారుల దోపిడీకి గురి అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్. దయచేసి కూర్చోండి. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్‌ఎలవ్ చేశాను. ప్రతి దాని మీద సభలో చదివాను. డిస్‌ఎలవ్ అయ్యాయి. డిఫరెంట్ రూల్ ప్రొవిజన్ క్రింద రండి. ఎగ్జామిన్ చేస్తాను. క్వశ్చన్ అవర్ ఇంపార్టెంట్. మీరు కూడా చెబుతారు. ఈ సమయాన్ని యుటిలైజ్ చేసుకుందాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్)ః సమస్య తీవ్రంగా ఉంది. ఎస్.సిలు ఆందోళన చేస్తున్నారు. దాని కోసం మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ః రూల్స్ ఉన్నాయి. దాని క్రింద రండి. ఎగ్జామిన్ చేస్తాను. కూర్చోండి. క్వశ్చన్ అవర్ తీసుకుందాము.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పి. కేశవ్ః నిన్న సభ అర్థాంతరంగా వాయిదా పడింది.

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. I will come to you. We are in question hour. షార్ట్ డిస్కషన్ ఉంది. దానిని ఏ రూపంలో తీసుకోవాలో ఆ డిస్కషన్ వచ్చినప్పుడు మాట్లాడండి. We will complete the question hour.
ఉ. 8.40

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః క్లియర్‌గా చెప్పాను. షార్ట్ డిస్కషన్ తీసుకోబోతున్నాము. అది కూడా ఎజెండాలో ఉంది. చర్చ వచ్చినప్పుడు ఏ డిస్కషన్ ఏ రకంగా చెయ్యాలో అప్పుడు మాట్లాడుదాము. ఇప్పుడు క్వశ్చన్ అవర్ ఉంది. తరువాత దానిని టేకప్ చేద్దాము. I am coming to your subject.

డా. ఎన్. జనార్దన రెడ్డి(నాగర్‌కర్నూలు)ః మేము నిన్న టెండర్స్ కుంభకోణం గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. కానీ మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. అందరికీ ఇచ్చారు. నాకు అర్థం కావడం లేదు. నిన్న అబ్‌రప్ట్‌గా క్లోజ్ చేశారు. ఎందుకో మాకు అర్థం కాలేదు. ఇంత పెద్ద కుంభకోణం ఎప్పుడయినా జరిగిందా? రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ తరువాత చూద్దాము. When the subject matter comes up for discussion under short discussion - ఆ సమయంలో మీకేమయినా అభ్యంతరాలు ఉంటే చెప్పండి. Till then let me complete the question hour. ఆ సబ్జెక్ట్ వచ్చినప్పుడు మాట్లాడండి. ఆ సబ్జెక్ట్ వస్తుంది.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఆ సబ్జెక్ట్ ఎప్పుడొస్తుంది సర్? ఎక్కడుంది? లేదు.

మిస్టర్ స్పీకర్ః ఆ సమయంలో మాట్లాడండి. ఇది క్వశ్చన్ అవర్. తరువాత మాట్లాడండి. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ చేశాను. The subject is listed in the agenda and when it comes up for discussion, I will look into your objection or request.

( అధికార పక్ష సభ్యుల నుండి '' క్వశ్చన్ అవర్ తీసుకోవాలి'' అంటూ అభ్యంతరాలు)

శ్రీ పి. కేశవ్ః సర్ ...

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ తీసుకుంటున్నాను. కూర్చోండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః సబ్జెక్ట్ గురించి లేదండీ. ప్రాజెక్ట్స్ విషయం వేరు.

మిస్టర్ స్పీకర్ః ఏ ప్రొవిజన్ క్రింద చెప్పాలి? Can you show me the rule provision? I am sorry, I cannot allow like this. The House has to run by certain rules and regulations. You cannot have pandemonium all the time. When the issue comes up for discussion, you can raise it.

శ్రీ ఇ. దయాకర రావు(వర్ధన్నపేట)ః మమ్మల్ని కనికరించండి అధ్యక్షా

డా. ఎన్ జనార్ధన రెడ్డిః మేము అడిగింది కుంభకోణం గురించి. ప్రాజెక్టుల గురించి అభ్యంతరం లేదు. చర్చించుకోవచ్చు.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు ఎజెండాలో క్వశ్చన్ అవర్ ఉంది. షార్ట్ డిస్కషన్ వచ్చినప్పుడు చెప్పండి. నేను ఎగ్జామిన్ చేస్తానని చెబుతున్నాను కదా? క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేసుకుందాము. ఇది కంప్లీట్ చెయ్యాలి కదా?

శ్రీ నోముల నర్సింహయ్యః నిన్న కూడా టైమ్ పోయింది. ఈ రోజు కూడా పోతే ఎట్లా?

శ్రీ చాడా వెంకట రెడ్డిః నిన్న కూడా టైం వేస్ట్ అయింది. రోజూ అదే మాదిరి చేస్తే ఎట్లా? కుంభకోణం ఉంటే మాట్లాడుకోవచ్చు. కానీ వారు అనవసరంగా సభా సమయం వృధా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః షార్ట్ డిస్కషన్ ఉంది. అభ్యంతరాలుంటే అప్పుడు చెప్పవచ్చును. ముందు క్వశ్చన్ అవర్ కంప్లీట్ చెయ్యాల్సి ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ప్రజల సమస్యలు ప్రధాన ప్రతిపక్షం వారికి తెలియవా? కాంట్రాక్టర్ల సమస్య ఉంటే బయటకు పంపండి.

శ్రీ చాడా వెంకట రెడ్డిః ప్రాజెక్టుల సమస్య చర్చించాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః నిన్నా, ఈ రోజు కూడా అదే పరిస్థితా అధ్యక్షా?

శ్రీ చాడా వెంకట రెడ్డిః నిన్నా వృధా అయింది. ఈ రోజు కూడా అదే పరిస్థితా?

మిస్టర్ స్పీకర్ః కొన్ని రూల్స్, రెగ్యులేషన్స్ ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః టెండర్స్ విషయం ఎక్కడుంది చెప్పండి? షార్ట్ డిస్కషన్ క్రింద లేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః తెలుగు దేశం పార్టీ వారు ఏ ప్రాతిపదికన చెబుతున్నారు అధ్యక్షా? వారికి రూల్స్ పట్టవు. రాజ్యాంగం పట్టదు. దేని మీద మాట్లాడుతున్నారు? వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారా?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ తరువాత షార్ట్ డిస్కషన్ ఉంది. అప్పుడు మాట్లాడవచ్చు అభ్యంతరాలుంటే.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః షార్ట్ డిస్కషన్ ఉన్నది టెండర్స్ స్కామ్ మీద కాదు. అది వేరే.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ తరువాత వస్తుంది. అప్పుడు చెప్పండి. ముందు క్వశ్చన్ అవర్ కానివ్వండి. దయచేసి కూర్చోండి. అది రాకముందే అడిగితే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

ప్లీజ్ కూర్చోండి. క్వశ్చన్ అవర్ కానివ్వండి. క్వశ్చన్ అవర్ ఇంపార్టెంట్ అని అందరూ అంటారు. ఐ యాం సారీ. కూర్చోండి.

శ్రీ చాడా వెంకట రెడ్డిః నిన్న వృధా అయింది. ఈ రోజు కూడా టైం పోతే ప్రజలు క్షమించరు. మేము కూడా రెడీగా ఉన్నాము చర్చించడానికి. మాట్లాడుదాము. ప్రజల సమస్యలు చాలా ఉన్నాయి. ఈ రోజు కూడా సమయం వృధా కాకుండా చూడండి.

మిస్టర్ స్పీకర్ః మీ సజెషన్ ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్యః నేను తమరి ద్వారా మనవి చేసేది,ప్రధానమైన రైతాంగం సమస్య మీద తమరికి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. అట్లాగే సి.పి.ఐ, బి.జె.పి వారు కూడా వేరే వేరే సమస్యల మీద ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీని మేము కోరేది, నిన్న కూడా ఈ విధంగానే సభను వాయిదా వేయించారు. మేము అడుగుతున్నాము. ఖచ్చితంగా నిగ్గతీద్దాము. చర్చిద్దాము అంటే కూడా ఈ రోజు ఎజెండా లేకుండా, వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వకుండా, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్ఎలవ్ అయిన తరువాత, క్వశ్చన్ అవర్ ప్రారంభ కాబోతుండగా మళ్లీ అదే రాద్ధాంతం అయితే ఎట్లా? నేను వారిని కోరేది, అవినీతి ఎవరి విషయంలోను సహించేది లేదు, కాంగ్రెస్ కానీ టి.డి.పి కానీ ఎవరయినా కానీ. మాట్లాడుకుందాము. చర్చించుకుందాము అంటే ప్రధాన సమస్యలను ప్రక్కకు పెట్టి, కాంట్రాక్టర్ల కోసం పంచాయతీ ఎందుకు? కాంట్రాక్టర్లను అట్లాగే ఉంచండి, వారు కానీ వీరు కానీ. ప్రధాన సమస్యలను చర్చించండి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి '' షేమ్ షేమ్'' అనే కేకలు)

శ్రీ చాడా వెంకట రెడ్డిః తెలుగు దేశం పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న కూడా సభా సమయం వృధా అయింది. ఈ రోజు యావత్ ఆంధ్ర ప్రజలు చూస్తున్నారు. ఈ కాంట్రాక్టర్ల సమస్యను అందరం చర్చిద్దాము. ట..డి.పి పాలనలో ఎన్ని కుంభకోణాలు జరిగాయి అది కూడా మాట్లాడుదాము. ఇప్పుడు గల కాంట్రాక్టర్ల విషయం కూడా మాట్లాడుదాము. ఎజెండాలో ఉంది. ప్రాజెక్టులు

లేకుండా టెండర్స్ ఎట్లా వస్తాయి? అందు వల్ల ప్రాజెక్టుల సమస్య మీద టెండర్ల సమస్యలు చర్చిస్తే బాగుంటుంది. సభా సమయం వృధా కాకుండా చూడండి.

మిస్టర్ స్పీకర్: ఎట్లా రన్ చెయ్యాలో అడ్వయిజ్ ఇవ్వండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి: సభను కొనసాగించాలి. ఎజెండాలో పెట్టారు. డిస్కషన్ ఉంది. అల్లరెందుకు? టెండర్స్ కానీ, ప్రాజెక్టుల విషయం కానీ ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడతారు. వారు టెండర్ల మీద మాట్లాడవచ్చు. అన్నీ మాట్లాడుకోవచ్చు. అప్పుడు టెండర్లు,ఇప్పటి టెండర్లు, ఎస్టిమేట్స్ అన్నీ చూద్దాము. సభా సమయం వృధా కాకుండా చూద్దాము.
ఉ.8.50

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, తమ ద్వారా ప్రధాన ప్రతిపక్షానికి, ముఖ్యంగా లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు ఒక విషయం తెలియజేయదలచుకున్నాను. నిన్న జరిగిన బిఎసి సమావేశంలో ఒక నిర్ణయానికి రావడం జరిగింది. దాని ప్రకారం మనమందరం నడచుకోవాలి. నిన్నటి సమావేశంలో ఒక general consensus ఎవాల్వ్ అయింది. తమ ముందు జరిగిన నిర్ణయం ప్రకారం అందరూ నడవాలి. అలా కాకుండా హౌస్ నడవకుండా చేయడం మంచిది కాదు. హౌస్‌ను నడపడానికిక ప్రధాన ప్రతిపక్షం సహకరించాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్): ప్రజా రంజక ప్రభుత్వానికి , రైతు సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు యివ్వక తప్పదు.

మిస్టర్ స్పీకర్: మీరు చైర్‌ను అడ్రస్ చేయండి. టేక్ యువర్ సీట్.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, హౌస్ జరగాలి. అసెంబ్లీలో ఎజెండా పూర్తి కావాలి. ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. నిన్నటి నుండి మా పార్టీ తరఫున క్లియర్‌గా చెబుతున్నాము. ఈ రోజు ప్రాజెక్టులకు సంబంధించిన ప్రధానాంశాలు వేరుగా వున్నాయి. టెండర్స్‌కు సంబంధించిన ప్రధానాంశాలు వేరుగా వున్నాయి. రెండింటిని కలిపి చర్చించడంవల్ల యిబ్బంది ఏర్పడుతుంది.

(ఇంటరప్షన్స్)

అందువల్ల రెండింటిని డివైడ్ చేసి డిస్కస్ చేయాలి. ప్రభుత్వం ఎందుకు ప్రతిష్టకు పోతున్నది? ప్రధాన ప్రతిపక్షం చెప్పినట్లుగా రెండూ విడివిడిగా చర్చిస్తే కొంప ఏమి మునిగింది?

( మైక్ తొలగించడం జరిగింది)

( అధికార పక్షం నుండి యింటరప్షన్స్)

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్): అధ్యక్షా, నిన్న సభాసమయం వృధా చేశారు. గతంలో వారే చెప్పారు ఒక నిముషం అసెంబ్లీ సమావేశమవుతే రు.8,000 ఖర్చవుతుందని. నిన్న రు. 9 లక్షల పైచిలుకు డబ్బు వృధా అయింది. హౌస్‌లో ప్రజా సమస్యల పైన చర్చ జరగాలి. ఈ రోజైనా సభాసమయం వృధా కాకుండా క్వశ్చన్ అవర్ టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మీరు డప్పు కొట్టే వారికే సమయం యిస్తారు. మాకు యివ్వరు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: హౌస్ ఎలా రన్ చేయాలనేదానిపైన సజెషన్స్ యివ్వండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మాట్లాడవద్దనా? ఇప్పుడు నోముల నర్సింహయ్య, వెంకటరెడ్డి చెప్పారు. మేము ఎప్పుడూ ఏ విషయాల పైన వ్యతిరేకం కాదు. వారు చెప్పిన విషయాలపైన కూడా మాట్లాడాలి. చాలా సమస్యలు వున్నాయి. హౌస్‌లో ఒక ప్రత్యేక పరిస్థితి వుంది అధ్యక్షా. మేము ప్రజలకు రిమైండ్ చేయవలసిన అవసరం వుంది. సిపిఐ, సిపిఐ(యం), టిఆర్‌యస్, కాంగ్రెస్ అందరూ కలిసి అలియెన్స్‌గా పోటీ చేశారు. కొన్ని వాస్తవాలు తెలుసుకోవలసిన అవసరం వుంది. శాసనసభా సమావేశాలకు ముందు ముఖ్యమంత్రి గారు ఒక మీటింగ్ పెట్టుకొని స్ట్రాటజీని వర్కవుట్ చేశారు. అసోసియేట్ మెంబర్స్‌గా వున్న కొందరు సియల్‌పి మీటింగ్స్‌కు కూడా పోతున్నారు. మేము ప్రజాస్వామ్యంలో దీన్ని కాదనడం లేదు. మేము ప్రతిపక్షంగా వున్నాము. ప్రతిపక్షం వ్యూ కూడా మీరు తీసుకోవలసిన అవసరం వుంది. మేము నిన్న స్పష్టంగా అడిగాము. టెండర్స్ వేరు, ప్రాజెక్టులు వేరు. రెండింటిని గురించి విడివిడిగా డిస్కస్ చేద్దాము. తమ ద్వారా మరలా ఒకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. అవసరమైతే టెండర్స్ విషయంలో డిబేట్ చేద్దాము. దానిమీద సమాధానం చెప్పమనండి. అది అయిన తరువాత ప్రాజెక్టులు తీసుకుందాము. దాని మీద రిప్లయ్ యివ్వమనండి. రాష్ట్రం మొత్తం ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచించాలి. కమ్యూనిస్ట్ పార్టీ ఆలోచించాలి. కరప్షన్‌కు సహకరించే విధంగా ఎవరు మాట్లాడినా మంచిది కాదు. పేపర్స్ వ్రాస్తున్నాయి. ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఘోషిస్తోంది. ఇటువంటి పరిస్థితిలో మన డ్యూటీ మనం చేయవలసిన అవసరం వుంది. ఇది కేవలం తెలుగుదేశం పార్టీ బాధ్యత మాత్రమే కాదు, ప్రతిపక్షాలు, రాజకీయపార్టీలందరి బాధ్యత. కాంగ్రెస్ పార్టీలోని వారందరూ అవినీతిపరులని నేను చెప్పడం లేదు. జరిగిన వాస్తవాలను గురించి మీరు కూడా ఆలోచించాలి. వాటిని కరెక్ట్ చేసుకునే పరిస్థితి వుండాలే తప్ప సపోర్ట్ చేసే పరిస్థితి వద్దు.

( ఇంటరప్షన్స్)

ఇప్పుడే నోముల నర్సింహయ్యగారు అంటున్నారు కాంట్రాక్టర్స్ విషయం అని. కేవలం కాంట్రాక్టర్స్ విషయం కాదు, ఇందులో ప్రజాధనం యిమిడి వుంది. డబ్బు ప్రజలది. ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వం కాంట్రాక్టర్స్ తరఫున వుంది కాబట్టి ఆ విషయం మాట్లాడవలసిన అవసరం వుంది. విడిగా డిస్కషన్ కావాలని మేము అడుగుతున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వారు చాలా డేమేజింగ్‌గా మాట్లాడారు. అధ్యక్షా, పెద్దలు చంద్రబాబు నాయుడు గారు కొంత అస్పష్టంగా, డేమేజింగ్‌గా , వారు తమకున్న గుణాన్ని, లక్షణాన్ని ఇతరులకు అంటగడుతున్నారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఖచ్చితంగా మేము కాంగ్రెస్ అలియెన్స్‌గా పోటీ చేశాము. కానీ ఈనాడు కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో పెంటపడి పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెరగకుండా ఆపి, ప్రజలమీద భారం పడకుండా చేస్తున్నాము. ప్రజలకు సంబంధించిన అన్ని విషయాల్లో ముందు వుంటున్నాము. ఎవరి తోకో పట్టుకునే కార్యక్రమం మేము చేయడం లేదు. ఇప్పుడు వుంటాము, ఎప్పుడూ వుంటాము, ప్రజల కోసం వున్నాము తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్‌ను పట్టుకొని పోతున్నామని అంటున్నారు. ఎవరికోసం పోతున్నాము? ఎందుకోసం పోతున్నాము? ఈ విషయాలు వారే చెప్పాలి. ఈ రోజు కాంగ్రెస్ టెండర్స్‌కు సంబంధించి అవినీతి చేస్తే చర్చిద్దాము, బైట పెడదాము అని చెప్పామే తప్ప మరొకటి కాదు. కమ్యూనిస్టులు వారితో కలిశారని చెప్పడం ఆత్మవంచన తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు మా పార్టీ విషయం కూడా తెచ్చారు కనుక ఒక్క నిముషం అవకాశం యివ్వండి. మాజీ ముఖ్యమంత్రిగారు పదేపదే సిపిఐ, సిపిఐ-(యం), కాంగ్రెస్ , ఈ పార్టీలన్నీ కట్టకట్టాయని చెబుతున్నారు. వారు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలే మేమంతా అలియెన్స్ కావడానికి కారణం అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్: కం టు సబ్జెక్ట్ .

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, వారి ప్రభుత్వ కాలంలో విద్యుత్ విషయంలో అవినీతి, యింకా అనేక కుంభకోణాలు వున్నాయి. వాటిపై మాట్లాడడానికి వారు సిద్ధంగా వున్నారా? కాంగ్రెస్ కుంభకోణాలను మేము వెనుకవేసుకు రావడం లేదు. టెండర్స్ విషయం చర్చిద్దాము. ప్రాజెక్టులు లేకుండా టెండర్స్ లేవు. ప్రాజెక్టులు, టెండర్స్, రెండింటిని కలిపి చర్చించవలసిన అవసరం వుంది. ప్రాజెక్టులు వారు కట్టలేదు కాబట్టి, మీరు కడుతున్నారు కాబట్టి దీన్ని తప్పుదారి పట్టించే వుద్దేశం తప్ప మరొకటి కాదు. సభా సమయం వృధా చేయడం మంచిది కాదు.

SPEAKER: Let us not go into the issue of alliance. The question is how to run the House and how to take up the Agenda.

శ్రీ మందడి సత్యనారాయణ రెడ్డి(హన్మకొండ): అధ్యక్షా, సభ ద్వారా ఎథిక్స్ కమిటీ వేశారు. నేను అందులో సభ్యుడిని. రాజేశ్వరరావుగారు, కురువృద్ధులు . ఆయన కూడా అందులో సభ్యులు. వారు యిక్కడే వున్నారు. వారు స్పీకర్ గారు చెప్పిన మాటలు ఎలా వినాలో ఎన్నోసార్లు చెప్పారు. వారు నిన్నటి నుండి ఎందుకనో మౌనంగా వున్నారు. టెండర్స్, ప్రాజెక్ట్స్ విషయం 'విత్తు ముందా? చెట్టుముందా?' అన్నట్లుగా వుంది. వడ్లగింజలో బియ్యం గింజ. వడ్ల మీద వుండే పొట్టు పోతేనే బియ్యం వస్తుంది. ప్రాజెక్టులను గురించి చర్చిస్తే టెండర్స్ విషయం అదే వస్తుంది. ప్రభుత్వం తరఫున ప్రకటన చేయడానికి మంత్రిగారు సిద్ధంగా వున్నారు. ప్రాజెక్టుల విషయంలో చర్చ కానీయండి. ఆ సందర్భంలో టెండర్స్‌ను గురించి మాట్లాడదాము. అనవసరంగా చర్చలను ఆపడం మంచిది కాదు.

ఉ.9.00

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇప్పుడు సభా అభిప్రాయాన్ని తమరు తీసుకున్నారు. నిన్న కొంత చర్చ జరిగింది. ఇప్పుడు నేను ఆ వ్యవహారాల జోలికి వెళ్లదలచుకోలేదు. ఈ రోజున ప్రశ్నోత్తరాల సమయాన్ని టేకప్ చేసే ముందు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను

మీరు డిస్‌అలౌ చేశారు. కాబట్టి ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేస్తామన్నారు. ఏ రకమైన నిబంధనను ఉటంకించకుండా, తెలుగుదేశం పార్టీకి చెందిన మిత్రులు నిన్న ముగిసినటువంటి సమస్యనే మరలా ఇవ్వాళ చర్చించాలంటున్నారు అధ్యక్షా.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

అయ్యా జనార్ధనరెడ్డిగారూ కొంచెం ఓపిక పట్టండి. మీరు మాట్లాడుతున్నప్పుడు చాలా ఓపికగా నేను కూర్చొన్నాను. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతుంటే విన్నాము. రెండు మాటలు వినే ఓపిక తెచ్చుకోండి దయచేసి.

అధ్యక్షా, అజెండాలో ఉన్నటువంటి బిజినెస్ టేకప్ చేసిన తరువాత ఇంకా చర్చకు సంబంధించినంతవరకు నిన్న చెప్పినా, ఇవ్వాళ చెప్పినా, బయట చెపుతున్నారు, ప్రాజెక్టుల ప్రస్తావన లేకుండా వట్టి టెండర్ల గురించే మాట్లాడుదామంటున్నారు. ....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఇదెలా ఉందంటే, ఆరేడు ఏళ్ల వయస్సు కల్గిన పిల్లలు ...

(అంతరాయం )

అందులో ఒక పిల్లవాడు తొండి ఆటలు ఆడదామంటాడు. నిబంధనలు ఏవీ లేకుండా ఆడదామంటాడు. ఆ రకంగా వ్యవహారం చేయడం మంచిది కాదు. మేము ఒక్కటే చెప్పాము ఈ రోజైనా, నిన్న అయినా, మొన్న అయినా కూడా, ప్రభుత్వం చర్చకు సంసిద్ధముగా ఉంది...

(అంతరాయం )

అధ్యక్షా, నేను మాట్లాడుతున్న అంశం అజెండాలో ఉన్న అంశమే. ఒకటి, మేము మొదటి నుండి చెపుతున్నాము, ఏ రకమైన విషయాలను ప్రస్తావించినా, వారికి తోచిన విషయాలు మాట్లాడినా, మేము అన్నిటికి జవాబు చెపుతాము. అయితే ప్రతిపక్షనాయకులు మాట్లాడింది గౌరవప్రదమేనా? సిపిఐ, సిపిఎం మాతో ఒక అవగాహన పెట్టుకుని గెలిచారన్నారు. వారు చూసే ఉంటారు, ఈ ఆరు మాసాల్లో ఆ పార్టీలు అనేక సమస్యలపై ప్రభుత్వ విధానాల గురించి ఇది సరిగా లేదే, అది బాగోలేదని విమర్శిస్తునే ఉన్నారు. నేను వారిని అడుగుతున్నాను--మీరు బిజెపి కలిసి పోటీ చేశారు, అయితే గోద్రా సంఘటన తరువాత మీరు మోడీని గుజరాత్ ముఖ్యమంత్రిగా తీసేయాలని ఎందుకు అన్నారు? మీరిద్దరూ కలిసి పోటీ చేశారు కదా? ఎందుకు అన్నారు? ఆ తరువాత మళ్లీ మోడీని కంటిన్యూ చేయవచ్చునని ఎందుకు సర్దుకున్నారు? మీకో ధర్మం, ఇతరులకో ధర్మమా? సభలో ఉన్నటువంటి మిగిలిన పార్టీలను చులకన చేసి మాట్లాడటం అది ఏ మాత్రం గౌరవప్రదంగా ఉండదు. దయచేసి సభను హుందాగా నడుపుకొందామని పదే పదే కోరుతున్నాను.

అధ్యక్షా, నేను గవర్నమెంట్ నుండి తమరిని ఒక రిక్వెస్టు చేస్తున్నాను. అజెండాలో, 'Short Discussion on completion of Irrigation Projects in the State' అని పెట్టారు. అధ్యక్షా, నేను తమరి అనుమతి కోరుతున్నాను, 'Short discussion on Irrigation Projects cum Tenders and completion of Irrigation Projects in the State' అనే మాట చేరిస్తే మాకేమి అభ్యంతరం లేదు. టెండర్లూ మీద మాట్లాడుదాము, అలాగే ప్రాజెక్టుల మీదా మాట్లాడుదాము. ప్రజా ధనం వృధా కాకుండా ఎవరు మంచి సలహా ఇచ్చినా తీసుకునేందుకు మేము రెడీగా ఉన్నాము.

నిన్న ఎవరో చెపుతున్నారు...పది వేల కోట్ల రూపాయలు తీసుకున్నారు అని. మరలా రెండు నిమిషాలకే 12 వేల కోట్ల రూపాయలు తీసుకున్నారు అని. రెండు నిమిషాల్లోనే రెండు వేల కోట్ల రూపాయలు ఎలా పెరిగిందో వారికే తెలియాలి. నాకు ఒకటే అనిపిస్తున్నది, ఇదివరకు వారు చేపట్టిన కార్యక్రమాల సందర్భంలో అంచనాలు వేసుకుని ఎంత వచ్చింది, ఏమిటి అని వారు బహుశా లెక్కలు వేసుకుని ఉంటారు, కాబట్టి మాకు కూడా అలాగే వస్తాయేమో అనే భయంతో మాట్లాడుతున్నారు తప్ప అందులో ఏ మాత్రం వాస్తవం లేదు. మేము భేషజాలకు పోవడం లేదు. మాకు భేషజం లేదు. ప్రభుత్వం తయారుగా ఉంది. అనుమతించమని తమరిని కోరుతున్నాను.

SPEAKER: Government has come up with some suggestion. The issues of tenders and early completion of projects will be taken up simultaneously for discussion.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇప్పుడు రోశయ్యగారు మాట్లాడుతూ, కొన్ని అనుచితమైన కామెంట్లు కూడా పాస్ చేశారు. ...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం. కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు, సుప్రీంకోర్టు కూడా చెప్పింది అని అన్నారు )

ప్రభుత్వం మీ దగ్గర ఉంది. ఎంక్వయిరీ చేసుకోండి. ...

SPEAKER: Please don't disturb.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నోముల నర్సింహయ్యగారు మా ప్రస్థావన తీసుకొని వచ్చారు కాబట్టి చెప్పాను కాని లేకపోతే చెప్పేవాళ్లమే కాదు. ప్రతిపక్ష నాయకుల్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు అనే మాట చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కలిసి పోటీ చేశారు కాబట్టి, కొంతవరకు వారికి అఫిలియేషన్ ఉందనే అర్థంతో చెప్పడంలో తప్పు లేదు. బిజెపితో కలిసి పోటీ చేశాము. అదే మాదిరిగా గోద్రా సంఘటన తరువాత ఛీఫ్ మినిస్టర్‌గా ఉన్న మోడీని రాజీనామా చేయాలని అడిగాము. లాస్ట్ వరకూ అడిగాము. అయితే దాని తరువాత జరిగిన దానిని మీరు వక్రీకరించి మాట్లాడుతున్నారు. మోడీని కంటిన్యూ చేయాలని చెప్పి మేము ఎప్పుడూ అనలేదు. దీనిని బట్టే అర్థమవుతున్నది--మీ యొక్క వక్రీకరణ ఎంత ఇదిగా ఉందో ! We are very clear. అదే మాదిరిగా ఇప్పుడు మాట్లాడుతూ చెపుతున్నారు--టెండర్సు గురించి కూడా మాట్లాడుదామన్నారు. అయితే ముందు 10 వేల కోట్లు అన్నారు, రెండు నిమిషాలకే అది 12 వేల కోట్లు ఎట్లా అయింది అని అన్నారు. అందుకే చెపుతున్నాను డిస్కషన్‌కు పెట్టండి, ఎంత వస్తున్నది, ఎంత ఇస్తున్నారు, ఎంత పోతున్నది ప్రజలకు అర్థం అవుతుంది. మీలో చాలా మందికి ఒకవేళ డబ్బులు ఇస్తామంటే .....

(కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యుల నుండి అంతరాయం )

అందుకే చెపుతున్నాను, వాస్తవాలు బయటకు రావాలి అంటే చర్చను ఇప్పుడే తీసుకోండి. You can take up. మేము టెండర్సు వరకే పెట్టాము, ప్రాజెక్టులు కూడా చేర్చుదామంటున్నారు కాబట్టి ఇప్పుడు తీసుకోండి, దానిపైన డిస్కస్ చేద్దాము, ఎవరు ఏమి చేశారో బయట కూడా తెలుస్తుంది, మేము రెడీగానే ఉన్నాము, చర్చించండి.

(తెలుగుదేశం పార్టీ గౌ.సభ్యుల నుండి హర్షధ్వనాలు )

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, గవర్నమెంట్ యొక్క బిజినేస్ సజావుగా జరగడం కోసం, మేము భేషజాలకు పోకుండా........

(తెలుగుదేశం పార్టీ గౌ.సభ్యుల నుండి తిరిగి అంతరాయం )

నిన్న చూశారు, తెలుగుదేశం పార్టీ ఏకంగా ఏకాకిగా మిగిలిపోయి వాదన చేస్తున్నప్పుడు, మేము మర్యాదపూర్వకంగా వ్యవహరించాలనే ఉద్దేశ్యంతో, ఆ wording కూడా ఛేంజ్ చేయమని మిమ్మల్ని కోరుతున్నాము. నేను ఒక్కటే కోరుతున్నాను--క్వశ్చన్ అవర్ తీసుకుని, నెక్స్ట్ బిజినెస్‌కు వెళ్లదామంటే, అలా కాకుండా, గౌరవ ప్రతిపక్షనాయకులు, అది తీసేయండి,ఇది తీసేయండి, నేను చెప్పినట్లుగానే నడపండి, నేను చెప్పినట్లుగానే వ్రాయండి, నేను చెప్పినట్లుగానే కూర్చోండి ....ఏమి పద్ధతి ఇది? ఇదేమి డిక్టేటర్‌షిప్? ఇది ప్రజాస్వామ్యం కాదా? మేము కూడా కొన్ని సలహాలు ఇస్తాము, అయితే అంతిమ నిర్ణయం తమరే తీసుకోవాలి. మీ నిర్ణయం ప్రకారం సభ నడవాలి. అంతేగాని, మిగిలిన బిజినెస్ అక్కర్లేదు, ఇలాగే చేయండి అనడం ఏమిటి అధ్యక్షా?

(శ్రీ పి. జనార్ధనరెడ్డి, శ్రీ ఎన్.దివాకర్‌రావు తదితరుల నుండి అంతరాయం )

SPEAKER: Now there is unanimity in the House. Let us get back.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌ను ప్రక్కన పెట్టి, ప్రయార్టీ ఇష్యూస్‌ను వెంటనే డిస్కస్ చేయడం కొత్తేమి కాదు. రోశయ్యగారు ఇవ్వాళ ఏదో కొత్తగా చెపుతున్నారు. ఎందుకంటే, గతంలో జరిగిన సెషన్‌కు, ఈ సెషన్‌కు మధ్య ఎంతో ప్రాధాన్యత కల్గిన ఈ టెండర్సు ఇష్యూ చోటు చేసుకుంది. కాబట్టి, అజెండాను ప్రక్కన పెట్టి టెండర్సు గురించి డిస్కస్ చేయడంలో తప్పేమి లేదు. రోశయ్యగారు చాలా ఉదారంగా అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చామని చెపుతున్నారు. కాని నిజంగా మీ నిర్ణయంలో చిత్తశుద్ధి ఉన్నట్లయితే, ఈ షార్ట్ నోటీసు డిస్కషన్ మీద మేము అబ్జెక్షన్స్ రేయిజ్ చేసినపుడే, మొత్తం టెండర్స్ ఇష్యూను కూడా మీరు నిన్ననే ఎందుకు ఫ్రేమ్ చేయలేదు?

ఉ.9.10

నిన్నంతా టైము వృధా చేయడానికి చేశారు. నిన్ననే ఈ విధంగా చెప్పివుంటే చర్చ చేసి ఉండేవాళ్లం. చిత్తశుద్ధి లేకుండా చేసినందు వల్ల నిన్న చర్చ జరగలేదు. నిన్న మీరు అంగీకరించి ఉంటే స్ట్రెయిట్ ఎవే డిస్కషన్ చేసుకోవడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు డిస్కస్ చేద్దాము. ఎవరు ఏ విధంగా సపోర్టు చేస్తారో, ఎవరు కాంగ్రెసుకి సపోర్టు చేస్తారో, ఎవరు ఇష్యూ మీద వెనక్కి పోతారో చూద్దాము. It is not a new thing.

SPEAKER: Question hour is important.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, రామకృష్ణుడు గారు మాట్లాడుతూ నిన్న టెండర్సు గురించి మేము జంకినట్లు చెబుతున్నారు. Records are very clear. You are the custodian of records. The Hon'ble Minister for Finance and Legislative Affairs has made it very clear that the Government was prepared for discussion any subject relevant to projects. మీరు దీనికి సంబంధించిన విషయాన్ని డిస్కషన్‌కి ఇప్పుడు అనుమతి ఇచ్చారు. నిన్న మేము జంకేమని చెప్పడం తప్పు. Therefore, there is no question of going back on that. సంప్రదాయబద్ధంగా పోవాలని, కాబట్టి స్పీకరు గారి ఆదేశాలను బట్టి పోవాలి కాబట్టి, we have never backed out on tenders issue. This is what I want to clarify.

SPEAKER: Now, I will take up the question hour. After question hour, we will take up short discussion.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## బైరెడ్డి మండలం నుండి తమిళనాడుకు రోడ్డు

ప్రశ్న నెం. 11(1229)

శ్రీమతి ఎల్. లలిత కుమారి(పలమనేరు) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పలమనేరు నియోజకవర్గంలోని బైరెడ్డి మండలాన్ని తమిళనాడు రాష్ట్రంలో కలపడానికి రోడ్డు వేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే, సదరు రోడ్డును ఎప్పుడు మంజూరు చేస్తారు, పనులు ఎప్పుడు చేపడతారు?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామమోహనరావు) :**

అ) లేదండీ. అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. దయాకర రావు : అధ్యక్షా, మేము మీరు చెప్పినట్లు సహకరించాము. దయచేసి డిస్కస్ చేద్దాము.

MR.SPEAKER: I will take up after the question hour. Now, it is 9.15 a.m. In one hour, we will complete the question hour. Soon after the question hour, we will take up short discussion. It is listed in the agenda. There has been an amendment and it was agreed upon. I have made myself very clear.

SRI N.CHANDRABABU NAIDU: Again, we are appealing to you, we are requesting you. ఈ ఇష్యూ మీద ఇప్పుడే కాదు, చాలా రోజుల నుంచి నలుగుతూ వుంది. నిన్న బి.ఎ.సి.లో చెప్పాము. ఇప్పుడు ఫైనాన్సు మినిస్టరు గారు చెప్పారు. మేము చర్చకు రెడీ అన్నాము. మేము కూడా అపీల్ చేశాము. ఇప్పుడీ రోజు మనందరం అనుకున్నాక పంతాలు, పట్టింపులూ ఎందుకు? ఇప్పుడే చర్చించవచ్చు. We are requesting you. ఇది చాలా ప్రాధాన్యత కలిగిన విషయం. పంతాలకు పట్టింపులకు పోవడం ఎందుకు? మేము రిక్వెస్టు చేస్తున్నాం. ఇప్పటికీ మించిపోయింది లేదు. లెఫ్ట్ పార్టీస్ ఉన్నాయి. టెండర్సు పేరు అని, ప్రాజెక్టులు పేరు అని పెట్టమన్నాం. ప్రభుత్వం మొండి వైఖరితో ఉంది. టెండర్సు ముసుగులో అన్నీ చేయాలనుకుంటున్నారు. రెండూ మాట్లాడదామంటే ఒప్పుకున్నాం. ఇప్పుడే డిస్కషనుకు పెట్టండి.

MR.SPEAKER: One minute. You have made your point. Let me clarify on that. Please take your seat. It has been listed for discussion. The Government has suggested a small amendment and it has been agreed upon. Now, we will go as per the agenda. We will finish up question hour and then, we will take up short discussion. షార్ట్ డిస్కషనులో ఏకాభిప్రాయం వచ్చింది. Now, please take your seat.

SRI CH.RAJESWARA RAO(Sirisilla): My name was referred to by Hon'ble Members. You please permit me for personal explanation.

MR.SPEAKER: It was referred to with a very good intention to bring some normalcy in the House.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : పార్లమెంటరీ సాంప్రదాయాన్ని అధ్యక్షులుగా తాము దీనిని గుర్తించారు. గౌరవిస్తారని నాకు నమ్మకం. అధ్యక్షా, తమరి అనుమతితో కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడతాను. మొదటిది, మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. దయచేసి వినండి. నా ముందు కూర్చున్న ముఖ్యమంత్రి, వారి మంత్రి వర్గ సిబ్బంది అంతా కార్యవర్గంగా ఎగ్జిక్యూటివ్ ఉంది. రాజ్యాంగంలో కార్యవర్గం శాసనసభకు జవాబుదారుగా ఉండాలి. గత కొన్ని మాసాలుగా హైకోర్టు తీర్పుని బట్టి, జడ్జిమెంటు ఫలితంగా ఈ నాడు ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ పైన చాలా తీవ్రమైన విమర్శలు వచ్చినపుడు ఆ విమర్శల యొక్క అంతరార్థం ఏమిటో, దాని సంజాయిషీ ఏమిటో శాసనసభలో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మేము ప్రతిపక్షంగా ఉండి, అడ్జర్నుమెంటు మోషను ఇచ్చి ప్రభుత్వానికి చక్కని అవకాశం ఇచ్చాక, దానికి సమాధానం చెప్పి, టెండరు ప్రొసీజరులో తప్పు జరిగిందా లేదా అనేటటువంటి సమాధానం చెప్పడానికి, రాజ్యాంగ బద్ధమైన సదవకాశం మీకు కల్పిస్తే, మేమేదో ప్రాజెక్టులకు వ్యతిరేకమని చెబుతున్నారు. ప్రాజెక్టులన్నీ కావలసినవే. దయచేసి, స్పీకరుగా మేము ఏ పరిస్థితులలో డిమాండు పెట్టామో తమరు చూడాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని గౌరవించి, ఎట్టి పరిస్థితులలో టెండరు ప్రొసీజరుగాని, వాటితో ప్రాజెక్టులను కూడా చర్చిస్తామని ముందుకు వచ్చారో, దయచేసి ఆ చర్చను కొనసాగించాలి.

MR.SPEAKER: The matter has been resolved now. You have made your point. Please take your seat. Now, let us get back to the question hour.

(At that point of time, when Smt.L.Lalitha Kumari rose to ask supplementary questions, she was hinted from her party Members not to do so.)

SRI KANNA LAXMINARAYANA: Through you, I want to ask the Leader of the Opposition as to whether it is correct in a Democracy.

MR.SPEAKER: If the Member does not want to raise supplementaries, we will leave it to her.

## ప్రచురణ సంస్థకు బంజారా హిల్స్‌లో భూమి కేటయింపు

ప్రశ్న నెం. 12(1719)

శ్రీ టి. వెంకట రావు (గుంటూరు – 2)– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బంజారా హిల్సులోని ప్రధానమైన 6.00 ఎకరాల ప్రభుత్వ భూమిని పబ్లికేషన్ కంపెనీకి కేటాయించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, కేటాయింపు నియమ నిబంధనలతో బాటుగా అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ) అవునండీ.
ఆ) డి.ఓ.టి. పబ్లిషర్సు వారికి జీ.ఓ.ఎంఎస్. నెం. 800, రెవిన్యూ శాఖ, తేది 5.8.94 ద్వారా పరిపాలనా కార్యాలయం, విశ్రాంతి గృహం మున్నగు వాటి నిర్మాణం కోసం; జీ.ఓ.ఎంఎస్. నెం. 825, రెవిన్యూ శాఖ, తేది 24-10-98 ద్వారా ఆంధ్రజ్యోతి పత్రిక ఏర్పాటు చేయడం కోసం స్థలం మంజూరు చేయడం జరిగింది.

మెసర్స్ బాలాజీ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు ప్రయివేటు లిమిటెడు వారికి జీ.ఓ.ఎంఎస్. నెం.1096, రెవిన్యూ శాఖ, తేది 31.10.1994 ద్వారా పరిపాలనా బ్లాకు, ప్రింటింగ్ ప్రెస్ నిర్మాణం కోసం; మరియు జీ.ఓ.ఎంఎస్. నెం.484, రెవిన్యూ శాఖ, తేది 20.7.2004 ద్వారా ఉదయం దిన పత్రిక ప్రింటింగ్ ప్రెస్‌ను, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి స్థలం మంజూరు చేయడమయింది.

మెసర్స్ మహర్షి పబ్లిషర్ ప్రయివేటు లిమిటెడు వారికి జీ.ఓ.ఎంఎస్. నెం.1098, రెవెన్యూ శాఖ, తేది 31-10-1994 ద్వారా భవన నిర్మాణానికి వార్తాపత్రిక కార్యాలయం నిర్మాణానికి; మరియు జీ.ఓ.ఎంఎస్. నెం. 482, రెవిన్యూ శాఖ, తేది 20-7-2004 ద్వారా ఆంధ్ర పత్రిక ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు కోసం స్థలం మంజూరు చేయడం జరిగింది.

మెసర్స్ క్రియేటివ్ ఇండస్ట్రీస్ ప్రయివేటు లిమిటెడ్ వారికి జీ.ఓ.ఎంఎస్. నెం.1099, రెవెన్యూ శాఖ తేది31-10-1994 ద్వారా ప్రింటింగ్ ప్రెస్ మున్నగునవి ఏర్పాటు చేయడానికి; మరియు జీ.ఓ.ఎంఎస్. నెం. 482, రెవెన్యూ శాఖ, తేది 20-7-2004 ప్రకారం ప్రింటింగ్, గార్డియన్ ఆంగ్ల దినపత్రిక కార్యాలయం ఏర్పాటు కోసం స్థలం మంజూరు చేయడం జరిగింది.

డిఒటి పబ్లిషర్ల అభ్యర్థనపై, 10-12-1998 తేదీన కేటాయింపు పత్రాన్ని వ్రాసుకుని, ఈ క్రింద పేర్కొన్న షరతులను నిర్దేశించడమయింది:
ఉ 9 . 20

1. ఈ భూమిని ప్రింటింగ్‌ప్రెస్, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాలు, విశ్రాంతిగృహాలు మున్నగువాటికి నిర్మాణానికి మాత్రమే ఉపయోగించాలి .
2 . కేటాయింపు పత్రం తేదీ నుండి ఒక సంవత్సర కాల పరిమితి లోపల భవనాన్ని నిర్మించాలి .

పైన పేర్కొన్న షరతులను పేర్కొంటూ సదరు (03 ) పబ్లికేషన్ల పేరిట కేటాయింపు పత్రాన్ని వ్రాసుకోవడమయింది .

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

MR.SPEAKER: Keshav Garu, I have made myself very clear. Amendment has been agreed to. Short discussion will have to be taken up and it will be taken up soon after the question hour. That is the decision of the Chair. Now, you have to abide by it. Kindly take your seat.

శ్రీ టి వెంకట రావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రింటింగ్‌ప్రెస్ అవసరాలకు ఏదైతే ప్రభుత్వస్థలాలు ఇవ్వదలచుకున్నారో వాటిని వివరంగా చెప్పడం జరిగింది . కానీ గౌరవ మంత్రిగారిని తమద్వారా అడిగేది ఏ అవసరాలకు ఆ సంస్థలకు ఆ స్థలాలను కేటాయించారో వాటికి కాకుండా ఇతర అవసరాలకు ఆ స్థలాలను వాడుకుంటున్నారా ?

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాలలో నిలబడి కేకలు వేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిముషం, వెంకట రావుగారూ, కూర్చోండి . జనార్ధన రెడ్డిగారూ కూర్చోండి . మీరంతా కూర్చోండి . One minute. When I am asking you to sit down, please sit down for a minute. Today, the issue has been made clear. In the short discussion, the Government has suggested a small amendment and it has been agreed upon. Now the question is when to take up the short discussion. I have made it very clear. Since, it is listed in the short discussion, we will take it up with amendment after the question hour. Question hour is also important. I have to go through the question hour. In another 10 to 15 minutes, the question hour will be over. After question hour, with the amendment, I will take up the short discussion.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

MR.SPEAKER: I request everybody to cooperate now. Kindly cooperate with the Chair. I have made myself very clear. I am sorry. I cannot go on like this. Devender Goud Garu, the Chair has made it very clear. There is no ambiguity in it. There is no confusion in it. A small amendment moved by the Government has been accepted. Short discussion will take place soon after the question hour is over. This is my decision. I request everybody to cooperate. Now, let us take up the question hour.

శ్రీ టి వెంకట రావు ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా పత్రికా సంస్థలకు ప్రభుత్వభూమి ఇవ్వడం జరిగిందని చెప్పారు . ప్రభుత్వం విధించిన నియమ నింబధనల మేరకే ఈ సంస్థలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయా ? లేదా ? ఈ కేటాయించబడిన ప్రభుత్వ స్థలంలో ఆ సంస్థలు తమ కార్యకలాపాలు గానీ, భవనాలు గానీ నిర్మించారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాలలో నిలబడి కేకలు వేయసాగారు )

MR.SPEAKER: I cannot allow any more explanation. I am sorry. I have to run the House. I have given ample time to every body. Please cooperate. I have made myself very clear. We have to go through the Question hour. Flexibility adopted in the House should be appreciated and everybody should cooperate. We have come to a conclusion. We have come to an understanding and we have to go by the same.

శ్రీ టి వెంకట రావు ః అధ్యక్షా, ఈ ప్రచురణ సంస్థలు తమకు కేటాయించిన స్థలాల్లో భవనాలు నిర్మించి కార్యకలాపాలు ప్రారంభించారా ? లేకపోతే ఎప్పటిలోగా కడతారు అని తమద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, పైన పేర్కొన్న 4 సంస్థలలో డి వో టి పబ్లిషర్స్‌కు మాత్రమే డీడ్ ఆఫ్ ఎలాట్‌మెంట్ కేటాయించడం జరిగింది . ఈ కేటాయించిన నాలుగు సంస్థలకు కొన్ని కండిషన్స్ పెట్టాము . ఇందులో డి . వో టి పబ్లిషర్స్ ఇప్పటికే కండిషన్ వయొలేట్ చేసినట్లు యంత్రాంగం గుర్తించారు . వారికి షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది . మిగతా మూడు సంస్థలకు సంబంధించి డీడ్ ఆఫ్ ఎలాట్‌మెంట్ ఎగ్జిక్యూట్ చేయబడలేదు . చేసిన తరువాత కండిషన్స్ వయొలేట్ చేస్తే తప్పకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది . స్థలాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకుంటుంది .

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, మిత్రులు కేశవ్‌గారు హౌస్ ఆర్డరులో లేదని చెప్పడం వింటే నాకు ఆశ్చర్యం వేస్తున్నది . ఒక యువకుడు తండ్రిని హత్యచేసిన కేసులో కోర్టు విచారణలో ఉన్నాడు . ఐపోయిన తరువాత జడ్జిగారు ఏమన్నారంటే నీ ఆఖరుకోర్కె ఏమిటి అంటే, నేను తండ్రిలేని పేదవాడిని, నన్ను కనికరించమని అడిగాడుట . హౌస్ ఆర్డరులో లేకుండా ప్రొద్దున లేచిన దగ్గర నుండి ఎడ్జర్న్ అయేవరకు ఒక్క క్షణం ఖాళీ లేకుండా అడ్డు తగులుతూ, హౌస్ ఆర్డరులో లేదంటే ఎవరు లేకుండా చేస్తున్నారు ? మీరు ఎప్పుడయినా కూర్చున్నారా ? ప్రతిపక్ష నాయకుడు, దేవేందర్ గౌడ్‌గారు, అప్పుడప్పుడు జనార్ధన రెడ్డిగారు, రామకృష్ణుడు గారు అర్థం చేసుకుని పరిస్థితి సవ్యంగా ఉండేదానికి ప్రయత్నం చేస్తున్నారు . ఇదెక్కడి గోల ? హౌస్‌ను డిజార్డర్‌లోకి నెడుతూ, ఎప్పుడూ కూడా శాసనసభ సమావేశాల ముందునుండీ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది . ఆరోపణలు, ప్రత్యారోపణలు, కొందరు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు . వాటిని చర్చించుకుని ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం సబబు అనే ఉద్దేశ్యంతో నేను నిన్న, మొన్న కూడా చెప్పాను . మొన్న తమరు బిఏసి పెడితే స్పష్టంగా చెప్పాను . టెండర్ల గురించి మాట్లాడండి, ఇది మాట్లాడాలి, ఇది కూడదు అని దేనిమీద రెస్ట్రిక్షన్, ఆంక్షలు ఎవరూ పెట్టరు అని చెప్పాము . వారు బహుశా సర్దుకోడానికి కొంత ఇబ్బంది కరంగా ఉంటుంది వారి సెంటిమెంట్ అర్థం చేసుకోవాలి, ప్రధానపక్షంగా 9 సంవత్సరాలు పరిపాలన చేసిన పార్టీ . ఏదో సర్దుకున్నారు అనే భావనతో ఉంటారని నేను ముందుకు వచ్చి ఎమెండ్‌మెంట్ పెడతాను అన్నాను . ఇంత అయిన తరువాత ఈ పద్ధతి న్యాయమా ? చిన్నపిల్లలు ఆడుకునే ఏ ఆటకు కూడా నిబంధన ఉంటుంది . మన ప్రజాస్వామ్యంలో .........

( తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుండి కథలు వద్దు అని అనసాగారు )

కథలు వద్దు గానీ మీ అరుపులు కావాలా ? నీ ప్రవర్తన కథల ద్వారా చెబితే మామూలు జనానికి అర్థం అవుతుంది . మీకు చేతనయిన కథలు మీరు కూడా చెప్పండి . నేను చదువుకునే రోజుల్లో ఇద్దరు పిల్లలు ఉన్నారు . ఒకాయన పేరు రాజు, ఇంకొకరు బాబు . బాబుగారు ఏడేండ్లు కూడా రాకముందే మీసాలు మెలేసి నాతో రాజు అడగలడా అని సవాలు చేస్తే వూర్లో పెద్దలు అంతా సరే మీరు ఆడండి, మేము చూస్తాము అన్నారు . సరే ప్రొద్దున ఆట మొదలు పెట్టారు . బాబుగారు ఏమన్నారంటే నేను ఎక్కడ నుండి ఆడాలో నాకు అవకాశం ఇవ్వాలని అన్నారు . సరేనని పెద్దలు అంటే నేను తూర్పుకే తిరిగి నిలబడతానని అన్నారు . ఆట మొదలు పెట్టబోయే సరికి , సూర్య కిరణాలు నామీద పడుతున్నాయి నేను ఆడను అన్నారు . సరే ఇటు రమ్మంటే అటునుండి ఆడను అన్నాడు, సాయంత్రం చూద్దామని అంటే సరేనని మా అమ్మ వద్దంది అంటారు . ఇదెక్కడి గోల ? ఇది ప్రజాస్వామ్యం . మీకు విషయం వుంటే, మీ దగ్గర శక్తి ఉంటే ప్రభుత్వాన్ని నిలదీసే దానికి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రయత్నం చేయండి . అవకాశాలు ఉన్నాయి .
ఉ.9.30

మీకు అవకాశాలు వున్నాయి, కొంచం ఓపిక పట్టండి. అంతే కాని, సభను డిజార్డర్‌లోకి నెట్టి 'అయ్యా హౌజ్ ఆర్డర్‌లో లేదు', 'అయ్యా హౌజ్ ఆర్డర్‌లో లేదు' అంటే, ఇదేమి న్యాయమండీ ?

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ పి.కేశవ్ ః స్పీకర్ సర్, నేను సబ్జక్ట్‌లోకి పోవడం లేదు. రోశయ్య గారిని వయస్సు రీత్యా గౌరవిస్తాము, అనుభవం రీత్యా వారంటే మాకు అభిమానం. అయితే అడ్డుగోలుగా ఈ విధంగా అసత్యాలు మాట్లాడితే ఊరుకునేది లేదు. తండ్రిని చంపిన కొడుకు గురించి వారు మాట్లాడారు. సభలో సాంప్రదాయాలను అనుసరించి, నియమ నిబంధనలను అనుసరించి ప్రజాస్వామ్యయుతంగా చర్చలు కొనసాగాలి, మీరు ప్రజాస్వామ్యయుతంగా నిలదీయాలని అన్నారు. సర్, మేము ఇంకా

నేర్చుకుంటున్నామనే అనుకుంటున్నాము. తల్లి బిడ్డను పట్టించుకోకపోతే, ఆ బిడ్డ ఏడవకపోతే ఏమి చేస్తుందో చెప్పండి సార్. ఇక్కడ మా ఆవేదనను ప్రభుత్వం కాని, మీరు కాని వినిపించుకోకపోతే మేము ఏమి చెయ్యాలి.

గత 50 సంవత్సరాల చరిత్రలో ప్రజాస్వామ్యాన్ని ఈటెలు పెట్టి పొడిచిన సంఘటనను ఇంతకంటే ఏమైనా మీరు చూసారా అని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మీకు వేరే సాక్ష్యం ఏమీ అక్కరలేదు. ఈ రోజు హౌజ్ ప్రారంభమైన దగ్గర నుంచి కేశవ్ గారి ప్రవర్తన నియమ నిబంధనలకు అనుకూలంగా వుందా లేక అడ్డుగోలుగా వుందా అనేది తమరే చెప్పండి. వారు హౌజ్ ఆర్డర్‌లో లేదని చెబుతుంటే అది ఏ రకమైన న్యాయం ? చదువుకున్నవాడు, యువకుడు అయి వుండి కూడా ఆ విధంగా ప్రవర్తించి, హౌజ్ ఆర్డర్‌లో లేదని అంటే ఎట్లా ? హౌజ్‌ని ఆర్డర్‌లో వుంచవలసిన బాధ్యత మీకు, మాకు, మన అందరికీ వుంది. హౌజ్‌ని ఆర్డర్‌లో వుంచుకుని చర్చ చేసుకుందాము. ఇప్పటికైనా మంచి వాతావరణంలో చర్చించుకుందాము. విషయంలో ఎంత తీవ్రత వుంటే, అంతగా అరమరికలు లేకుండా మీ దగ్గర వున్న సమాచారాన్ని బయట పెట్టండి, ప్రభుత్వం జవాబు చెబుతుంది. అంతిమంగా ప్రజలే న్యాయ నిర్ణేతలు. వారే న్యాయాన్ని నిర్ణయిస్తారు. ఇప్పటికైనా సభా కార్యక్రమాలను ఎజండా ప్రకారం అర్థవంతంగా నడుపుకుందామని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (నిర్మల్): సర్, ఇప్పటికే వన్ అవర్ అయింది. మనం క్వశ్చన్ అవర్‌లోకి పోయి, ఎజెండాను పూర్తి చేయాలి. వారు నిన్నయితే ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఈవాళ అది కూడా ఇవ్వలేదు. ప్రభుత్వమే ముందుకు వచ్చి క్వశ్చన్ తరువాత డిస్కస్ చేద్దామంటే ఇప్పుడు ఇట్లా హౌజ్‌ను డిజార్డర్‌లో వుంచుదాము అంటే ఎట్లా ? Sir, it should not be repeated. దయచేసి హౌజ్ టైమ్‌ను వేస్ట్ చేసే వారిని గురించి you have to take a firm decision. You have to pull them up. ఆ విధంగా చేయనట్లయితే మనం హౌజ్‌ను నడపలేము.

MR.SPEAKER: Question hour is important. We will get back to the question hour.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, రోశయ్య గారు ఇప్పుడే చెప్పారు. హౌజ్ ఆర్డర్‌లో లేదని, మేమే ఏదో కావాలని చేస్తున్నామని చెబుతున్నారు. రోశయ్య గారు ఇప్పుడు 5, 6 పిట్ట కథలు చెప్పారు. కాని పిట్టకథల వల్ల సమస్యలు పరిష్కారం కావు. పేపర్లు ఏమి చెబుతున్నాయి, బయట ప్రజలు ఏమనుకుంటున్నారు అనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అన్ని వాస్తవాలనూ లెక్కలోకి తీసుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టడం మా కర్తవ్యం, వచ్చేలా చూడడం మా బాధ్యత. అది ప్రజలకు చాలా అవసరం. మేము మా విధానం గురించి నిన్ననే చెప్పాము. టెండర్లు వేరు, ప్రాజక్టులు వేరు అన్నాము. అందుకు కూడా కారణం వుంది.

ఇటీవలి కాలంలో టెండర్ల విషయంలో చోటు చేసుకున్న అవినీతి గురించి మాట్లాడదామని అన్నాము. మీరు ఒక మాట అన్నారు. మేము ఏదో చేతకాకుండా వున్నామని మీరు మాట్లాడుతున్నారు. అదే మాదిరిగా బయట కూడా మాట్లాడారు. ఈ రెండు విషయాల మీదా ఓపెన్‌గా డిబేట్ చేద్దామని మేము చాలా క్లియర్‌గా చెప్పాము. మీరు ముందు సరేనని తరువాత తోక ముడిచేసారు, డిబేట్‌కు రాలేదు. ఈ వాళ హౌజ్‌లో మీకు సిన్సియారిటీ వున్నట్లుగా మాట్లాడుతున్నారు.

బి.ఎ.సి. అయిన తరువాత ఎజెండాలో షార్ట్ డిస్కషన్ ఆన్ ఇరిగేషన్ ప్రాజక్ట్స్ పెట్టారు. అప్పుడే తెలిపోయింది, మీ చిత్తశుద్ధి ఎంత వుందో. మీరు కావాలని ప్రాజక్ట్‌ల ముసుగులో వీటి గురించి తప్పించుకోవాలని చూస్తున్నారు. మేము గట్టిగా

పట్టుకున్నాము కాబట్టి, విధిలేని పరిస్థితులలో ఈ రోజు ఈ విషయం గురించి మాట్లాడుతున్నారు. ఈ రోజు మీ విధానం కొద్దిగా మార్చుకుని, విధిలేని పరిస్థితులలో మేమేదో కావాలని చేస్తున్నామని మాట్లాడుతున్నారు. ఫేస్ సేవింగ్ మీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. మీరు కాంట్రాక్టర్ల తరపున వున్నారు, మేము ప్రజల తరపున వున్నాము.

( ఈ దశలో మైక్ ఒకసారి కట్ చేయబడి తరువాత అనుమతించబడింది )

అధ్యక్షా, ఈ విధంగా చేస్తే ఎట్లా సర్. ఇది చాలా అన్యాయం. రోశయ్య గారు ఎన్నోసార్లు పిట్టకథలు చెప్పారు. ఆయన మమ్మల్ని ఎన్నిసార్లు విమర్శించినా ఆయనకు మైకు వుంటుంది, కట్ కాదు. నేను ఒక మంచి విషయం చెబుతుంటే మీరు మైక్ కట్ చేయడమనేది చాలా బాధాకరమైన విషయం.

మిస్టర్ స్పీకర్ : మీరు పాయింట్‌కి రండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను పాయింటే చెబుతున్నాను. రోశయ్య గారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము చర్చకు సిద్ధంగా వున్నామని అన్నారు. మేము కూడా సిద్ధంగా వున్నాము. ఎన్ని సందర్భాలలో మనం క్వశ్చన్ అవర్‌ను పోస్ట్‌పోన్ చేసి చర్చించామో రికార్డులు పరిశీలించండి. మాకు ఈ విషయం మీద సిన్సియారిటీ వుంది, ఇమ్మీడియట్‌గా చర్చిద్దాము, ముందుకు రమ్మని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాము.

MR.SPEAKER: We are going into the question hour. After question hour, I will take it up. The issue is very clear. వెంకట్రావు గారూ, మీరు సప్లిమెంటరీ అడగండి.

శ్రీ టి.వెంకట్రావు : అధ్యక్షా, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రభుత్వం ఇచ్చిన టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌కు వ్యతిరేకంగా తమ కార్యకలాపాలను ప్రారంభించని .........

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్రమైన అంతరాయం )

MR.SPEAKER: We are getting back into the agenda. There is lot of repetition. Nothing new is coming from the arguments. I cannot give time for repetitions. I am getting into the question hour. You have made yourself clear. Everybody has made his point clear. But what is coming out? Only repetitions. The matter is resolved. The matter is settled. Let him complete.

( తిరిగి అంతరాయం )

శ్రీ టి.వెంకట్రావు : స్పీకర్ సర్, ఈ హౌజ్‌లో నాది మొట్టమొదటి క్వశ్చన్. సావధానంగా సభ్యులందరూ వినడానికి అవకాశం కల్పించాల్సిందిగా నేను కోరుతున్నాను. ప్రభుత్వం పబ్లికేషన్ సంస్థలకు భూమిని కేటాయించింది. కాని ఆ సంస్థలు టైమ్ బౌండ్ అని మరచిపోయి, ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలను గురించి పట్టించుకోకుండా, బిల్డింగ్స్ కట్టకుండా కాలయాపన చేస్తున్నాయి. నిర్ణీత కాల పరిమితికి లోబడి తమ కార్యకలాపాలను ప్రారంభించని ఈ సంస్థలపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలను తీసుకుంటుంది ? వారికి ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తారా అనేదానికి సమాధానం చెప్పాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం )

MR.SPEAKER: After question hour, I am taking up short discussion. This is the decision of the Chair and the decision of the Chair is final. You kindly bear with me. I have to complete the question hour.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సర్, 4 సంస్థలకు ఇప్పటి వరకూ భూమిని ఎలాట్ చేయడం జరిగింది. ' డీడ్ ఆఫ్ ఎలాట్‌మెంట్ ' అనేది డి.ఓ.టి. సంస్థకు మాత్రము 3.6 సంవత్సరాల క్రితం ఇవ్వడం జరిగింది. ఆ సంస్థ ఇప్పటి వరకూ కన్‌స్ట్రక్షన్ పూర్తి చేయలేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది, వారికి షోకాజ్ నోటీసు ఇవ్వడం కూడా జరిగింది. ప్రధానంగా కండిషన్స్‌ను వయొలేట్ చేసిన ఏ సంస్థ అయినా కాని, వారి పైన చర్య తీసుకోవడం జరుగుతుంది. తిరిగి గవర్నమెంట్ వారికి ఇచ్చిన ల్యాండ్‌ను రెజ్యూమ్ చేస్తుంది. కండిషన్స్‌ను వయొలేట్ చేసిన వారిని ఒప్పుకునే ప్రసక్తే లేదు.

ఉ.9.40

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు 6 ఎకరాల ల్యాండ్‌ని పబ్లిషర్స్‌కి అలాట్‌చేసామని అన్నారు. జవాబులో (1) డి.ఓ. టి పబ్లిషర్స్‌కి జి.ఓ.యం.యస్. నెం:800 రెవెన్యూ శాఖ, తేది.5.8.94 (2) జి.ఓ.యం.యస్. నెం:825 రెవెన్యూ శాఖ, తేది.24.10.98న ఆంధ్ర జ్యోతి పత్రిక ఏర్పాటు చేయడం కోసం అన్నారు. ఇది మూడు సంవత్సరాల క్రితం అగ్రిమెంట్ అయిందని అన్నారు. దానికి వారు కట్టుబడి ఉన్నారా? లేదంటే చర్య తీసుకుంటామని అన్నారు. ఆది వారి మీద వదిలిపెడతాము. చాలా చోట్ల కార్మికులకి గ్రాట్యూటీ, ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వకుండా పత్రికలను మూసి వేయడం జరిగింది. సదరు ప్రెస్ రిపోర్టర్స్ ఆత్మహత్యలకు కూడా గురయినారు. వారి కుటుంబాలన్నీ సర్వనాశనం అయ్యాయి. అటువంటి పత్రికలకు ల్యాండ్‌ని అలాట్ చేయడం జరిగింది. ఆ విధంగా పత్రికలు మూత పడిన తరువాత భూమిని అలాట్ చేయడం ఏమిటి?

మెసర్స్ బాలాజి అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు ప్రయివేట్ లిమిటెడ్, జి.ఓ.యం.యస్. నెం:1096 రెవెన్యూ శాఖ, తేది.31.10.94న పరిపాలనా బ్లాకు, ప్రింటింగ్ ప్రెస్ నిర్మాణం కోసం, జి.ఓ.యం.యస్. నెం:484 రెవెన్యూ శాఖ, తేది.20.7.2004న ఉదయం దిన పత్రిక ప్రింటింగ్ ప్రెస్‌ను, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి భూమిని ఇచ్చారు. అసలు ఉదయం పత్రిక ఉన్నదా, ఎవరయినా పని చేస్తున్నారా, ఎలా భూమిని ఇచ్చారు?

మెసర్స్ మహర్షి పబ్లిషర్ ప్రయివేట్ లిమిటెడ్‌కి జి.ఓ.యం.యస్. నెం:1098 రెవెన్యూ శాఖ, తేది.31.10.94న భవన నిర్మాణానికి, వార్తా పత్రిక కార్యాలయం నిర్మాణానికి, జి.ఓ.యం.యస్. నెం:482 రెవెన్యూ శాఖ, తేది.20.7.2004 ఆంధ్ర పత్రిక ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు కోసం అన్నారు. ఆంధ్ర పత్రిక ఉన్నదా, ఇది మూత పడి 15 సంవత్సరాలు అయ్యింది. అటువంటప్పుడు భూమిని ఎలా ఇచ్చారు? మెజర్స్ క్రియేటివ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటె డ్‌కి జి.ఓ.యం.యస్. నెం:1099 రెవెన్యూ శాఖ, తేది.31.10.94న ప్రింటింగ్ ప్రెస్ మున్నగునవి ఏర్పాటు చేయడానికి, జి.ఓ.యం.యస్. నెం:482 రెవెన్యూ శాఖ, తేది.20.7.2004న ప్రింటింగ్‌కి, గార్డియన్ ఆంగ్ల దిన పత్రిక కార్యాలయం ఏర్పాటు కోసం ఇవ్వడం జరిగిందని అన్నారు.

మిస్టర్ స్పీకర్: ఇవన్నీ జవాబులో ఉన్నాయి. వారు చదివారు కదా....

శ్రీ పి. జనార్ధన రెడ్డిః నాకు అర్థం కావడం లేదు. అందుకే రిపీట్ చేస్తున్నాను. ఇండస్ట్రీస్ అన్నీ మూత పడ్డాయి. సదరు పత్రికల అడ్రస్ లేదు. G.O.Ms.No.483, Rev.Dept. dt.20-7-2004, for establishment of printing Guardian and English Daily Newspaper Office. ఇవన్నీ మూతపడ్డాయి. ఉదయం, ఆంధ్ర పత్రిక, గార్డియన్ ఆంగ్ల దినపత్రికలకి ఎంత భూమిని అలాట్ చేశారో చెప్పమనండి?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః 1994లో ఈ సంస్థలకు భూమిని అలాట్ చేశారు. డి.ఓ.టి. పబ్లిషర్స్ తప్ప మిగతా మూడింటికి తదనంతరం క్యాన్సిల్ చేయడం జరిగింది. ఈ మూడు సంస్థలకు క్యాన్సిల్ చేసిన తరువాత వారు వారు హైకోర్ట్‌కి వెళ్లారు. 1996లోహైకోర్ట్‌లో అడ్మిట్ చేస్తూ తీర్పు రావడం జరిగింది. నాలుగు వారాల్లో సదరు భూమిని ఇవ్వమని హైకోర్ట్ డైరెక్షన్ ఇచ్చింది. దాని మీద ప్రభుత్వం సుప్రీం కోర్ట్‌కి వెళ్లడం జరిగింది. హైకోర్ట్ ఇచ్చిన జడ్జిమెంట్‌ని సమర్థిస్తూ సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం గత్యంతరం లేని పరిస్థితిలో భూమిని వారికి కేటాయించడం జరిగింది. అన్నింటికన్నా ముఖ్యమైనది ఈ సంస్థలు పని చేస్తున్నాయా అని గౌరవ సభ్యులు అడిగారు. ఈ సంస్థలకు భూమిని కేటాయించేటప్పుడు ప్రాక్టికల్ కండీషన్ ఉంది. ఏ ప్రయత్నం కోసం ఇచ్చారో ఆ ప్రయత్నం డీవియేట్ అయితే అనుమతించదు. కండీషన్స్ ఫాలో కాకపోతే ప్రభుత్వం భూమిని మళ్లీ తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ఎటువంటి పొరపాటు చేసినట్లు కనిపించలేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః మంత్రిగారు హైకోర్ట్ నుండి సుప్రీం కోర్ట్‌కి వెళ్లామని అన్నారు. ప్రభుత్వం తరఫున అగ్రిమెంట్ వేసినప్పుడు ఈ పత్రికలు పని చేయడం లేదు, మూత వేయబడ్డాయని గత ప్రభుత్వమైనా వ్రాసిందా? ఈ ప్రభుత్వమైనా చెప్పి దానిని క్యాన్సిల్ చేయవచ్చుకదా. ఆ ఇండస్ట్రీ లేదు. పేపర్ లేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఇప్పటికి కూడా ఏ ప్రయత్నం కోసం భూమిని కేటాయించామో, ఆ ప్రయత్నానికి సంస్థలు ఉపయోగించకపోతే సదరు భూమిని తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. వారు సదరు భూమిని ఉపయోగించుకోకపోతే ప్రభుత్వం వెనుకకు తీసుకోవచ్చు, కాబట్టి వారు లేపిన ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డిః కార్మికులు, సదరు ప్రెస్ రిపోర్టర్లు బజారున పడ్డారు. కాబట్టి వాటిని క్యాన్సిల్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్ ః కండీషన్స్ చాలా స్పష్టంగా ఉన్నాయని మంత్రిగారు చెప్పారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పశువైద్యుల పదవులు

ప్రశ్న నెం. 13(960 )

శ్రీ గోవింద నాయక్ (ఖానాపూర్)- గౌ.న పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆదిలాబాద్ జిల్లాలో అధిక సంఖ్యలో పశువులు ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) సదరు జిల్లాలో31 వెటర్నరీ డాక్టరు పదవులు ఖాళీగా ఉండటం, చాలినంతగా మందులు సరఫరా జరగడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఆయా ఖాళీలను భర్తీ చేయడానికి, సరిపోయే మందులు సరఫరా జరిగేలా చూడడానికి తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ జి. సూర్యారావు ):**

అ) అవునండి

ఆ) ఆదిలాబాద్ జిల్లాలో 27 వెటర్నరీ అసిస్టెంటు సర్జను పదవులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో చాలినంతంగా మందులను సరఫరా చేయడం జరుగుతున్నది.

ఇ) 32 వెటర్నరీ అసిస్టెంటు సర్జను ఖాళీ పదవులకుగాను ఇటీవలె ఆ పదవులను భర్తీ చేయడం జరిగింది. మిగిలిన పదవులను రాష్ట్రంలో ఉపాధి కోసం వెటర్నరీ గ్రాడ్యుయేట్లు అందుబాటులో ఉన్నప్పుడు కాలక్రమంలో భర్తీ చేయడమవుతుంది. కళాశాలల నుండి తదుపరి బ్యాచ్ గ్రాడ్యుయేట్లు 2005 ఫిబ్రవరి, మార్చి నెలల్లో అందుబాటులో ఉంటారని ఆశించడమయింది. 2004-05 మొదటి అర్ధ సంవత్సరానికి మందులు కొనుగోలు కోసం జిల్లాకు రూ.7.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది.

శ్రీ ఎ. గోవింద నాయక్: ఆదిలాబాద్ జిల్లాలో ద ట్టమైన అడవులు ఉండడంవల్ల ఎటు చూసినా, అక్కడ పశువు లేని కుటుంబం లేదు. ఒక్క జిల్లా కలెక్టర్‌కితప్ప ఏ కుటుంబం చూసినా, పశువు లేని కుటుంబం ఉండదు. తన బాధను చెప్పుకోలేని పశువుల ఆరోగ్యాన్ని చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో 32 వెటర్నరీ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అక్కడంతా దట్టమైన అడవులు, లక్షల సంఖ్యలో పశువులు ఉన్నాయి. కాబట్టి అక్కడ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలి. గౌరవ మంత్రిగారు ఆసుపత్రులలో ఏ మందుల కొరత లేదని చెప్పడం దురదృష్టకరం. ఏ ఆసుపత్రిలో చూసినా మందులు లేని పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే మందులు సప్లై చేసి వెటర్నరీ డాక్టర్ల పోస్టులు భర్తీ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఆసుపత్రులను కూడా అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది. పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రిగారు ఒప్పుకున్నారు. కాంపౌండర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. అప్‌గ్రేడ్ చేసి ఆసుపత్రులను ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది.ప్రభుత్వం తప్పకుండా వీటిపై పరిశీలించి పోస్టులు భర్తీ చేయవలసిందిగా, మందులు సప్లై చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఈ ప్రశ్న ఆదిలాబాద్ జిల్లాకి సంబంధించింది. దీనిని డైవర్ట్ చేయడానికి వీలు లేదు.

( అంతరాయం )

రాష్ట్ర వ్యాప్తంగా సమస్య ఉండవచ్చు. ప్రశ్న మాత్రం ఆదిలాబాద్ జిల్లాకే పరిమితం.

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, 32 వెటర్నరీ అసిస్టెంట్ సర్జను పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలియచేయడం జరిగింది. 5 పోస్టులు ఈ మధ్యనే భర్తీ చేయడం జరిగింది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఈ ప్రశ్న ఆదిలాబాద్ జిల్లాకి సంబంధించింది. దీనిని డైవర్ట్ చేయడానికి వీలు లేదు.

( అంతరాయం )

రాష్ట్రవ్యాప్తంగా సమస్య ఉందనే ఫీలింగ్ ఉంది.

శ్రీ జి. సుర్యారావుః గత నాలుగు మాసాల్లో ఆంధ్ర రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్ల పోస్టులు భర్తీ చేయడం కోసం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో, ప్రభుత్వ పరంగా లోకల్ న్యూస్ పేపర్స్ ద్వారా ప్రకటించడం జరిగింది.
ఉ.9.50

ఈనాడు, వెటర్నరీ సైన్స్ చదువుకొన్న 138 విద్యార్థులు ఆంధ్ర రాష్ట్రంలో ఉండగా, వారందరికి వెటర్నరీ డాక్టర్‌లుగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అదిలాబాద్ జిల్లాలో 32 వేకెన్సీల నిమిత్తం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వగా, కేవలం 5మంది మాత్రమే అప్లై చేసుకొన్నారు. వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇంకా మిగిలి ఉన్న 28 పోస్టులకు డాక్టర్లు అందుబాటులో లేరు. 500 వెటర్నరీ డాక్టర్ పోస్టుల నిమిత్తం ఉద్యోగ ప్రకటన ఇవ్వగా, కేవలం 138 మంది మాత్రమే అప్లయ్ చేసుకొన్నారు. వీరినే వివిధ చోట్ల నియమించడం జరిగంది. మందుల నిమిత్తం అదిలాబాద్ జిల్లాకు రూ.7.00 లక్షలు కేటాయించడం జరిగింది. వెటర్నరీ క్లీనిక్‌లకు రూ.40వేలు, వెటర్నరీ పాలీ క్లీనిక్‌లకు రూ.25వేలు, వెటర్నరీ హాస్పటల్ రూ.9వేలు, గ్రామీణ పశువైద్య శాలలకు రూ.9వేల చొప్పున మందుల నిమిత్తం సొమ్ము అలకేట్ చేయడం జరిగింది. మందుల కొరత ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వచ్చే సంవత్సరం నుండి పెంచడానికి ఆలోచన చేస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ.గోవిందనాయక్ :- అధ్యక్షా, వచ్చే రెండు మూడు సంవత్సరాల వరకు వెటర్నరీ డాక్టర్ల పోస్టులను భర్తీ చేయడానికి వీలు లేదని చెప్పారు. నిరుద్యోగ యువతకు ట్రెయినింగ్ ఇచ్చి భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు :- అధ్యక్షా, వేకెన్సీలు ఫిలప్ చేయడానికి అర్హులైన అభ్యర్థులు లేరు. వచ్చే ఫిబ్రవరి, మార్చి మాసాల్లో 150మంది వెటర్నరీ సైన్సెస్ చదువుకొంటున్న విద్యార్థులు కళాశాలల నుండి బయటకు వస్తారు. వారు వచ్చిన వెంటనే ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది.

**బాల నేరస్తుల సదనాలు**

ప్రశ్న నెం.14(1790)

శ్రీమతి వి.సునీత లక్ష్మారెడ్డి (నరసాపూర్)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ)రాష్ట్రంలోని బాల నేరస్థుల సదనాలలోని పిల్లలను వేదిస్తూ, వారి శిక్షాకాలం పూర్తి అయినప్పటికి వారి తల్లిదండ్రులకు అప్పగించడం లేదన్న విషయం వాస్తవమేనా;
ఆ)బాలనేరస్థుల సంక్షేమ మండలిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా ?
ఇ)అయితే, ఆ మండలి విధి విధానాలు ఏమిటి? దానిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు ?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (శ్రీమతి జె.గీతారెడ్డి )ః**

అ)లేదండి.
ఆ)అవునండి. ప్రభుత్వం 6-12-2004వ తేదీ మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం (జె.జె.) శాఖ ఎం.ఎస్.నెం. 29, 30 జి.ఓ.ల ద్వారా బాలనేరస్థుల న్యాయ మండళ్లు, శిశు సంక్షేమ కమిటీలను ఏర్పాటు చేసింది.
ఇ)ఇప్పటికే ఏర్పాటు చేయడమయింది.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి :- అధ్యక్ష, మొదటి ప్రశ్నకు సమాధానం, 'లేదండి' అని మంత్రి గారు చెప్పారు. ఇది వాస్తవ పరిస్థితులకు చాలా దూరంగా ఉంది. జువెనైల్ హోం ల గురించి పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా, మహిళా శిశు సంక్షేమ సమితి జువెనైల్ హోం ని సందర్శించడం జరిగింది. అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. తెలిసో, తెలియకో నేరస్థులుగా మారిన పిల్లలు, తల్లిదండ్రులకు దూరమై రోడ్డున పడ్డ పిల్లలను, అక్కున చేర్చుకోవాల్సిన బాల సదనాలు నరక కూపాలుగా మారుతున్నాయి. జువెనైల్ అధికారులు, అక్కడ ఉన్న పిల్లలను వారి సొంత పిల్లలుగా చూసుకుంటూ విద్యా బుద్ధులతో పాటు వృత్తి విద్యల యందు శిక్షణ ఇవ్వాలి. దీనికి విరుద్ధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారు. హోం నడిపిస్తున్న ఎన్.జి.ఓ.లు కూడా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. అక్కడ ఉన్న బాలలను లైంగిక వేదింపులకు అధికారులు గురి చేస్తున్నారు. దీని వల్ల, ఆక్కడ ఉన్న బాలలకు వారి బ్రతుకుపై వారికే విరక్తి కలుగుతోంది. ఆ విధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని తలియజేస్తున్నాను. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న అధికారులపై ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకొంటోందో తెలియజేయండి.

బాలకు కడుపు నిండా భోజనం పెట్టడంలో, వైద్య సదుపాయాలు అందించడంలో, హాస్టల్ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు సక్రమంగా పనిచేయడం లేదు. ఎన్.జి.ఓ.లను వెంటనే తొలగించి, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన బాధ్యతలను పూర్తిగా ప్రభుత్వం తీసుకొంటుందా? నా దగ్గర చాలా ప్రెస్ కటింగ్స్ ఉన్నాయి. తల్లిదండ్రులు గుర్తించిన పిల్లలను, 'జువెనైల్ బోర్డు' లేదన్న నెపంతో వారికి అప్పగించడం లేదు. జువెనైల్ బోర్డుని మొన్ననే ఏర్పాటు చేసినట్లు మంత్రి గారు చెప్పారు. ఈ బోర్డు ఎప్పుడు సమావేశమౌతుంది. తల్లిదండ్రులు గుర్తించిన పిల్లలను ఎప్పటిలోపు వారికి అప్పగిస్తారు?

శ్రీమతి జె.గీతారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలి ఆవేదనను అర్థం చేసుకొన్నాను. ప్రత్యేకంగా ఏ బాల సదనంలో అటువంటి సంఘటనలు జరిగాయో చెప్పగల్గితే తప్పకుండా వారిపైన విచారణ జరిపించి, విచారణ నివేదికను సభ్యురాలికి పంపిస్తాను. అధికారుల నుండి నాకు ఇప్పుడే సమాచారం అందింది. There was one rare incident of sudomi reported on 8th October,2004 in Saidabad. దానిపైన చర్య తీసుకోవడం జరిగింది. The Superintendent of that home was suspended and the male Nurse orderly was also suspended. This is for the information of the Members.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి :-జువెనైల్ బోర్డుని ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 15 మంది పిల్లలు వారి వారి తల్లి దండ్రులను గుర్తించడం జరిగింది. వారిని, వారి వారి తల్లిదండ్రులకు ఎప్పడు అప్పగిస్తారు. ఈ సమస్యలు కేవలం ఒక్క హోం కే సంబంధించినవి కావు, అన్ని చోట్లా ఉన్నాయి. తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డి :- 6-12-2004తేదీన బోర్డు కాన్‌స్టిట్యూట్ కాబడింది. మెంబర్స్‌కి సమాచారం పంపిస్తున్నారు. కొత్త మెంబర్స్ వారం రోజుల్లో సమావేశమౌతారు. వారు, వారం రోజుల్లో ఏ ఏ పిల్లల్ని ఇళ్లకు పంపించాలో నిర్ణయిస్తారు.

## గుంటూరు జిల్లాలోని పిట్టబండలో పాఠశాల భవన నిర్మాణం

ప్రశ్న నెం.15(1248)

సర్వశ్రీ చాడా వెంకటరెడ్డి, పి.వెంకటరెడ్డి(మునుగోడు), జి.దేముడు(చింతపల్లి), షేక్ నాజర్ వలి (విజయవాడ - పడమర), పి. వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్), ఆర్. రవీంద్ర కుమార్(దేవరకొండ) - గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గుంటూరు జిల్లా, వినుకొండ మండలం, పిటబండ గ్రామంలోని దళితవాడలో పాఠశాల భవనం నిర్మాణానికి 2002 అక్టోబరులో డి.పి.ఇ.పి. క్రింద 5సెంట్ల భూమిని రూ.2.40 లక్షల మొత్తాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే, ఇప్పటి వరకు ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

అ)అవునండి. వినుకొండ రెవెన్యూ అధికారి ఈ పాఠశాల భవన నిర్మాణం కోసం సర్వే నెం.679/1, 680/2 మరియు 550/2 లో తేదీ 10-7-2002 తేదీన 5 సెంట్ల భూమిని కేటాయించిన విషయం వాస్తవమే. వినుకొండ మండలంలోని పిట్టబండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం కోసం అక్టోబరు 2002 లో పి.ఎం.జి.వై. నిధుల క్రింద గుంటూరు జిల్లా కలెక్టరు మరియు ఛైర్మను, డి.పి.ఇ.పి./ఎస్.ఎస్.ఎ. వారు తేదీ 4.10.2002న 2.40లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.
ఆ)నవంబరు 2002లో అప్పటి పాఠశాల కమిటి ఛైర్‌పర్సన్ అంకం ప్రసాద్ ఆధ్వర్యంలో పని ప్రారంభించబడి పునాది స్థాయి వరకు పూర్తి చేయబడింది. కానీ కొందరు గ్రామస్తులు మరియు సర్పంచ్ శ్రీమతి అచ్చమ్మలు ఆ స్థలంలో భవన నిర్మాణం జరపరాదనే అభ్యంతరాన్ని లేవదీస్తూ వేరొక స్థలంలో భవన నిర్మాణం జరగాలని ప్రతిపాదించారు. కాని స్థల కేటాయింపు జరగనందున పని నిలిచి పోయింది.

ఈ విధమైన కారణాల వల్ల 2002 నుండి పని ప్రారంభించిన చోటనే ఆగిపోయింది. తిరిగి జూన్ 2004 వరకు ఎలాంటి ప్రగతికి నోచుకోలేదు. జూన్ 2004లో గుంటూరు జిల్లాకలెక్టరు మరియు ఛైర్ పర్సన్, డిపిఇపి./ఎస్.ఏ. ప్రస్తుతం కేటాయించిన స్థలంలోనే నిలిచిపోయిన పనిని వెంటనే తిరిగి ప్రారంభించవలసిందిగా తేదీ 16.6.2004న నరసరావుపేట పి.ఆర్. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరును కోరడం జరిగింది.

ప్రస్తుత పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీమతి గంజి పిచ్చమ్మ ఆధ్వర్యంలో పనిని తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం లెంటల్ స్థాయి వరకు పని పూర్తయింది. మరో 40 రోజుల్లో భవన నిర్మాణం మొత్తం పూర్తి చేయబడుతుంది.
ఉ.10.00

శ్రీ చాడా వెంకట్ రెడ్డి : అధ్యక్షా, 2002 సంవత్సరం జూలై 10 వ తేదీన శంకుస్థాపన చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా ఈ ఎస్.సి స్కూల్ భవనం నిర్మాణానికి నోచుకోక పోవడం వెనుక కారణం ఎవరు? అందుకు బాధ్యులు ఎవరు? ఎందుకు జాప్యం జరిగింది? దీనికి గల కారణాలు ఏమిటి? భవన నిర్మాణం జరుగుతున్నది అని మంత్రి గారు సమాధానం చెప్పారు. సంతోషం . వారి సమాధానం సంతృప్తికరంగా ఉంది. రెండు సంవత్సరాలుగా స్కూలు భవన నిర్మాణం చేపట్టక పోవడం మూలంగా దళితులైన పిల్లలు చెట్లుపుట్టల మధ్య, బజారులో కూర్చోవలసిన దౌర్భాగ్యస్థితి కలగడానికిగాను అసలు బాధ్యులు ఎవరు? ఒక ఎమ్.ఎల్.ఏ భవనానికి శంకు స్థాపన చేసినప్పటికీ , విద్యా కమిటీ ప్రారంభం చేసినప్పటికీ ఈ పనిలో ఆలస్యం జరగడానికి కారణం ఎవరు? ఆటంకం కల్పించిన వారి పైన చర్యలు తీసుకోవలసిందిగా నేను తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అప్పుడు పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ అంకం ప్రసాద్ గారి ఆధ్వర్యంలో పని ప్రారంభించబడింది అయితే కొందరు గ్రామస్తులు, సర్పంచ్ అచ్చమ్మ గారు ఆ రోజు భవన నిర్మాణం ఆ స్థలంలో జరపరాదు అని , వేరే స్థలం జరపవలసిందిగా ఆటంకం తీసుకు రావడం జరిగింది. ఆల్టర్నేట్ గా వారు

ప్రతిపాదించిన స్థలంలో భవన నిర్మాణానికి మంజూరీలేదు. అందువల్ల అప్పుడు ఆటంకం కలిగి పని ఆగిపోయినప్పటికి, తిరిగి ఇప్పుడు మొట్టమొదట మనం ప్రతిపాదించిన స్థలంలోనే భవన నిర్మాణం పూర్తి చేయబడుతున్నది.

## అటవీ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం .16(1398)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్), శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ), శ్రీమతి వి. సునీత లక్ష్మా రెడ్డి – గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉన్న అటవీ భూములు ఆక్రమణకు గురి అవుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, నెల్లూరు జిల్లాలో ఆక్రమణకు గురైన భూమి విస్తీర్ణం ఎంత?
ఇ) అటవి భూములను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్న విషయం వాస్తవమేనా ?
ఈ ) ఆ అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**అడవులు , పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి (శ్రీ ఎస్. విజయ రామరాజు) ః**

అ) అవునండీ.
ఆ) 476.52 హెక్టార్లు .
ఇ) లేదండీ. కొన్ని కేసులలో మాత్రమే నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నట్లు తెలిసింది.
ఈ ) నిర్లక్ష్య వైఖరిని అవలంభించినట్లు రుజువైన అన్ని కేసులలో అధికారులపై క్రమశిక్షణ చర్యను తీసుకోవడ మవుతున్నది.

శ్రీ అనం వివేకానంద రెడ్డి : నమస్కారం అధ్యక్షా, ఈ ప్రశ్నలో మొదటిది మంత్రి గారు ఒప్పుకున్నారు. దాదాపు 11 వేల ఎకరాల భూమి రాష్ట్రంలో ఆక్రమణకు గురైన మాట వాస్తవమని తెలియజేస్తున్నారు. నెల్లూరు జిల్లాకు సంబందించిన ప్రభుత్వ లెక్కలలో 476.52 హెక్టార్స్ అని ఉంది. మా వద్ద ఉన్న సమాచారం ప్రకారం 457.48 హెక్టార్స్ అధికంగా అంటే వారు చెప్పిన దానికన్నా , నే చెప్పినంత అధికంగా భూమి దురాక్రమణకు గురి అయింది. మరో విషయం కొన్ని విషయాలలో నిర్లక్ష్య వైఖరి వహించారని అంటున్నారు. వెంకటగిరి రేంజ్‌లో గంజాయి, సారాయికాచి అమ్మే పరిస్థితులు ఈ రోజు ఉన్నాయి. రాపూర్, ఉదయగిరి ప్రాంతాలలో వారిస్ ఇచ్చిన దానికన్నా ఎక్కువ చేసే పరిస్థితి ఉంది. అదే విధంగా మరుపూర్, పదుకూర్ లలో సి.జి.ఎఫ్ఎస్. భూములను ఇచ్చినట్లయితే, వాటిని ఆక్రమించు కోవడమే కాకుండా దాని వెనుక ఉన్న అటవీ భూములను ఆక్రమించుకునే పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఇక్కడ ఒప్పుకున్న పర్మిట్స్‌లో కూడా ఆ కార్యక్రమంలో అవినీతి ఎక్కువగా జరుగుతున్న మాట వాస్తమని మీ ద్వారా తెలియజేస్తున్నాను. లాంగ్ స్టాండింగ్ అధికారులు అక్కడ ఉండటమే దీనికి కారణాలు . దాదాపు వేయి కోట్లు దొంగతనం జరుగుతున్నది. వీటిని దృష్టిలో పెట్టుకుని ఆవిధంగా జరగడంలో ఉన్న బంధిత అధికారులపై చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని తమద్వారా కోరుతున్నాను.

కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్ వారు రిపోర్టు ఇచ్చారా? వారు ఇచ్చిన రిపోర్టు మీ వద్ద ఉందా? దానిని పరిశీలించి ఇప్పటి వరకు ఎంతమంది అధికారులపై చర్యలు తీసుకోవడం జరిగిందో తెలియజేయవలసిందిగా తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయ రామరాజు : అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా, కరెక్ట్‌గా సమాధానం చెప్పాను. మొత్తం నెల్లూరు జిల్లాలో ఆక్రమణలకు గురైన ఫారెస్ట్ ల్యాండ్ 476.52 హెక్టార్స్ మాత్రమే. 1980 వ సంవత్సరానికి ముందు 0.36 హెక్టార్స్ మాత్రమే ఉంది. 1980 సంవత్సరం నుంచి 2000 సంవత్సరాల మధ్య అంటే 20 సంవత్సరాల కాలంలో 458.41 హెక్టార్స్ భూమి ఇచ్చారు. అలాగే 2000-01 సంవత్సరంలో 17.75 హెక్టార్స్ మాత్రమే ఆక్రమణకు గురి అయింది. 2001 వ సంవత్సరం తర్వాత భూమి ఆక్రమణలకు గురి కాలేదు. భూ ఆక్రమణలు చేశారని తెలిసిన తర్వాత, సంబంధం ఉందని తెలిసిన వారందరి మీద కేసులు పెట్టాము. నిర్లక్ష్య వైఖరి వహించిన అధికారుల మీద కూడా కేసులు పెట్టడం జరిగింది. దానిలో ముగ్గురు ఫారెస్టు బీట్ ఆఫీసర్స్ ఉన్నారు. ముగ్గురు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్ ఉన్నారు. వారందరి మీద క్రమశిక్షణ చర్య తీసుకుంటున్నాము. కేసులు బుక్ చేశాము. కొంతమందిపై కోర్టులో కేసులు పెండింగ్ ఉండటం మూలంగా , ఆ కేసులపై తీర్పు వచ్చే వరకు వారి మీద చర్యలు తీసుకునేందుకు అవకాపశం లేదు. రెడ్ స్కాండిల్స్ అన్న విషయం వేరేది. If separate question is put I will answer.

MR. SPEAKER: Q.No. 929 is postponed at the request of the Member.

## ప్రభుత్వ శాఖలలో తెలుగు సాఫ్ట్ వేర్

ప్రశ్న నెం . 18(1611)

శ్రీ ఎమ్. బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ) –గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్లలో తెలుగు సాఫ్ట్ వేర్‌ను చేర్చారా?
ఆ) లేనిచో, ఎప్పటిలోగా చేస్తారు?

**ముఖ్యమంత్రి గారి తరఫున భారీ నీటి పారుదల శాఖా మంత్రి ( శ్రీ పి. లక్ష్మయ్య ) :**

అ) అవునండి.
ఆ) ఐ-లీప్ తెలుగు సాఫ్ట్ వేర్ వెబ్‌సైట్‌లో WWW.aponline.gov.in లో చేర్చబడినది. దీని నుండి అన్ని ప్రభుత్వ శాఖలు తీసికొని ఉపయోగించుటకు అవకాశం కల్పించబడినది.

శ్రీ ఎమ్. బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో 88 శాతం మంది మాతృ భాష తెలుగు. సామాన్య నిత్య వ్యవహారాలన్నీ తెలుగులో సాగుతాయి. అయినప్పటికీ ప్రభుత్వం మండల స్థాయి వరకూ కంప్యూటరీకరణ చేసున్నందున తెలుగు సాఫ్ట్ వేర్ ను కంప్యూటర్‌లో విధిగా ఉంచవలసిన అవసరం ఉంది. గౌరవ మంత్రి గారు రాష్ట్ర కార్యాలయాలలో తెలుగు సాఫ్ట్ వేర్ చేసినట్లుగా చెప్పారు. కాని వాస్తవానికి పరిస్థితి వేరుగా ఉందని నేను మనవి చేస్తున్నాను. అందుచేత ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసే కంప్యూటర్ పి.సిలలో విధిగా తెలుగు సాఫ్ట్‌వేర్‌ను ఉంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అలాగే ఉద్యోగులు తెలుగు సాఫ్ట్‌వేర్‌ను వాడటంలో ప్రభుత్వం తరఫున శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. అలాంటి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందో లేదో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ తెలుగు సాఫ్ట్ వేర్ ప్రమాణీకరణ చేయడానికి గతంలో ప్రభుత్వం వేసిన సంఘం ఏదైనా ఉందా? ఉంటే అది నివేదిక ఇచ్చిందా? ఇచ్చినట్లయితే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ప్రయివేట్ సాఫ్ట్‌వేర్ సంస్థలు, మైక్రో సాఫ్ట్‌వేర్ వంటి తెలుగు సాఫ్ట్‌వేర్‌ను

రూపొందించాయంటున్నారు. వాటిని ప్రభుత్వం తమ కార్యాలయాలలో వినియోగించుకుంటున్నదా? ఆ వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య : అధ్యక్షా, గతంలో నాగ ఫణి శర్మ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిషన్ ఇచ్చిన సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని అవలంభించడం జరుగుతోంది. ఇది ఇంటర్నెట్‌లోనే కాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్స్‌కు సుమారు 1000 ఐ–లీప్ సిడిలు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో ఈ సాఫ్ట్ వేర్‌ను ఉపయోగించడం జరుగుతున్నది. ప్రతి జిల్లాకు 25 కంప్యూటర్స్ చొప్పున ఇవ్వడం జరిగింది. తర్వాత జిల్లా కలెక్టరేట్, హెడ్ డిపార్ట్‌మెంట్స్, సెక్రటేరియట్ డిపార్ట్‌మెంట్స్ వారందరూ దీనిని ఉపయోగించడంలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. కొత్తగా కొన్ని కంప్యూటర్స్‌లో ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉంచే విధంగా గౌరవ సభ్యులు అడుగుతున్నారు. దానిని పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటాము.

## వరంగల్ జిల్లాలో అటవీ భూమి అక్రమ కేటాయింపు

ప్రశ్న నెం . 19(1595)

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ (సోంపేట)– గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) వరంగల్ జిల్లాలో వేలాది ఎకరాల భూమిని నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను, హక్కు దస్తావేజులను సృష్టించి మధ్య దళారులకు కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి ( శ్రీ ఎస్. విజయ రామరాజు ):**

అ) అవునండీ.
ఆ) ఈ విషయాన్ని అటవీ అధికారులు, విచారణ, పట్టాల రద్దుకోసం వరంగల్, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఇప్పటి వరకు కేటాయించిన 10,460.59 ఎకరాల అటవీ భూమికి గాను ఇప్పటివరకు 4,900.28 ఎకరాల రిజర్వు అటవీ భూమికి జారీ అయిన పట్టాలను రద్దు చేయడం జరిగింది.
ఉ.10.10

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ: అధ్యక్షా, 10 వేల ఎకరాలపైన గుర్తించడం జరిగింది. దానికి బాధ్యులైన వారి పైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఇందులో అటవి శాఖ అధికారుల ఇన్‌వాల్వ్‌మెంటు ఎక్కువ ఉన్నదా?రెవెన్యూశాఖ అధికారుల ఇన్‌వాల్వ్‌మెంటు ఎక్కువ వున్నదా? మనకు ఒక అంగుళం రిజర్వు ఫారెస్టు మన ప్రాజెక్టులలో ఇన్‌క్లూడ్ అయివుంటే సెంట్రల్ గవర్నమెంటు దగ్గర డిలే అవుతుంది. అటువంటిది ఈ విధంగా వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అవుతుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ విధంగా జరిగినట్టు పత్రికల్లో వార్తాలు వచ్చాయి. కాబట్టి దీని మీద బాధ్యులైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజు: అధ్యక్షా, మేము ఇష్యూ చేయలేదు. రెవెన్యూ డిపార్టుమెంటు దాదాపు 10,460.59 ఎకరాలు వాళ్లు ఇచ్చి వేశారు. మేము చొరవ తీసుకొని చెప్పినాము కాబట్టి దాంట్లో దాదాపు 4,900.28 ఎకరాలు.. **almost fifty per cent of land pattas have also been cancelled.** కలెక్టరు పట్టాలు ఇష్యూచేసిన మహబూబునగర్ ఆర్‌డిఒ మీద ఎంక్వైరీ చేశారు. దురదృష్టవశాత్తు ఈ ఆర్‌డిఒ రిటైర్ అయినారు, అయినా సరే వారి మీద క్రమశిక్షణ చర్య తీసుకోడానికి సరైన ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది.

## ఎన్.టి.ఆర్.స్టేడియంలో నిరుపయోగంగా ఉన్న ట్రీ గార్డులు

ప్రశ్న నెం .20 (1314)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట)- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైద్రాబాదులోని యన్.టి.ఆర్.స్టేడియంలో కోట్లాది రూపాయల విలువగల ట్రీ గార్డులు నిరుపయోగంగా ఉన్న విషయం, వాటిని అసాంఘిక శక్తులు అపహరించుకు పోతున్న విషయం వాస్తవమేనా?

ఆ) కొత్త ట్రీ గార్డుల కోసం ఆర్డరు చేయాలని హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకు న్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ట్రీగార్డు విషయంలో ఏమి లేదు అంటున్నారు. అసలు ట్రీగార్డు అంటే కూడా మంత్రిగారికి నిజంగా తెలియదు. ఇది 6 నెలల క్రింద జరిగింది కాదు, ఎప్పుడో జరిగింది, మంత్రిగారు వచ్చిన తరువాత జరగలేదు. కాబట్టి అది తప్పించుకోడానికిప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తుంది. గతంలో గ్రీన్ సిటి పేరుతోటి ఇంకోపేరుతోటి ఒక మొక్కకు 300 రూపాయలు, రోజుకు లక్ష మొక్కలు నాటాలి అంటారు ఇంకో రోజు 3 లక్షల మొక్కలు నాటాలి అంటారు. హైద్రాబాదు నగ రం చుట్టు ప్రక్కల అర్బన్ డెవలప్‌మెంటు ఆథారిటి ప్రాంతం మొత్తం కూడా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయినాయి. నెదర్లాండ్ ఫండ్సుతో అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి పేరు మీద హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పేరు మీద ట్రీగార్డు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. ఒక్కొక ట్రీ గార్డుకు 400, 500 రూపాయలు ఖర్చు పెట్టారు. ఎన్.టి.ఆర్. స్టేడియం ఫొటో చూపిస్తున్నాను, పేపర్లో చాలా క్లియర్‌గా వచ్చింది. గడచిన 5 సంవత్సరాల కాలంలో

ఎన్ని కోట్ల రూపాయలు మొక్కలు మీద ఖర్చు పెట్టారు. ఎన్ని కోట్ల రూపాయలు ట్రీ గార్డ్సు మీద ఖర్చు పెట్టారు? ప్రభుత్వానికి ఎంత ఖర్చు అయినది? ఈరోజు ఎన్ని చెట్లు ఉన్నాయి క్లియర్‌గా చెప్పవలసిన బాధ్యత మంత్రిగారి మీద ఉన్నది. ఇది ఏదో ఆషామాషిగా జరిగింది కాదు, కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి అప్పువున్నది అంటే ప్రజల మీద పడే అప్పు, ఇది చాలా సీరియస్, సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గత 5 సంవత్సరాలలో ఎన్ని ట్రీ

గార్డ్సుకు మీరు ఆర్డర్ ఇచ్చారు. ఈ ట్రీ గార్డ్సు ఉపయోగం లేకుండా ఉన్నాయి. సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు: అధ్యక్షా, వారి అడిగిన ప్రశ్న వేరు. ఇప్పుడు అడిగిన సమాచారం వేరు. వేరే ప్రశ్న వేసినట్లయితే సమగ్రమైన సమాచారం తీసుకొచ్చి తప్పకుండా సభకు తెలియచేస్తాను. ఇప్పుడు మాత్రం 13 వేల ట్రీగార్డ్సు పర్చేజ్ చేయడం జరిగింది. ఒక్కొక ట్రీగార్డు 288 రూపాయలు మాత్రమే. అవి జులై నుంచి అక్టోబర్ వరకు ఆయా సర్కిల్‌కు సంబంధించిన అధికారులకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. అన్యాక్రాంతం జరగలేదు, అసాఘింక శక్తులు ఎవరు అపహరించలేదు. దీనికి కట్టుదిట్టమైన గార్డును ఏర్పాటు చేసి వీటిని కాపాడడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ఇది వారి కాలంలో జరిగిన విషయం కాదు . మంత్రిగారిని ఇందులో తప్పు పట్టడం లేదు. గత 5 సంవత్సరాల కాలంలో జరిగిన దాని మీద మంత్రిగారు దీని మీద బాధ్యత తీసుకొని అక్కడ జరిగిన విషయాలను బయట పెట్టమని కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు: అధ్యక్షా, వారు సపరేట్ క్వొశ్చన్ వేస్తే ఆ సమాచారం పూర్తిగా సేకరించి తప్పకుండా సభకు సమర్పిస్తాను. ఇప్పుడు ఆ సమాచారం నా దగ్గర లేదు.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

## వరంగల్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .20-ఎ(1867-క్యూ )

శ్రీ బి. సారయ్య (వరంగల్)– గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ) వరంగల్‌ను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలనే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?
ఆ) అయితే, వరంగల్‌ను పర్యాటక అభివృద్ధి కోసం తీసుకోదల్చిన చర్యలు ఏమిటి?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి ( శ్రీమతి జె.గీతారెడ్డి):**

అ) అవునండీ.
ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వరంగల్‌ను ఒక ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా ప్రకటించింది. హెరిటేజ్ సర్క్యూట్ క్రింద వరంగల్‌ను అభివృద్ధి చేయడం జరుగుతున్నది గత 3 సంవత్సరాలుగా వరంగల్‌లో పర్యాటక ఆకర్షణీయ ప్రాంతాల అభివృద్ధి కోసం రూ. 93.74 లక్షలను ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో వరంగల్ జిల్లాలోని వివిధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయడం కోసం రూ.25 లక్షలను విడుదల చేయడమవుతుంది.

శ్రీ బి.సారయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో హైద్రాబాదు తరువాత తెలంగాణాలో వరంగల్‌కు ప్రత్యేకమైన స్థానం వున్నది. వరంగల్ నగరాన్ని గతంలో కాకతీయులు పాలించిన దేశం . రాణిరుద్రమదేవి లాంటివారు పాలించిన సామ్రాజ్యం . వరంగల్ పట్టణంలో బధ్రకాళి టెంపుల్, వెయ్యి స్థంబాల మడపం, పద్మాసిని టెంపుల్, రామున్న, లక్కవరం, ఎన్నో రకలుగా యాత్రికులకు ఇష్టమైన స్థలం . ప్రపంచ తెలుగు మహాసభకు వరంగల్‌గేటును తోరణంగా ఉపయోగించడం జరిగింది. హైద్రాబాదులో నెక్లస్ రోడ్డును అభివృద్ది చేసినట్లుగా వరంగల్‌లో భద్రకాళీ ట్యాంకును అభివృద్దిచేస్తూ, మ్యూజికల్ గార్డెన్, తెలుగు విశ్వవిద్యాలయంలకు లింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తే వరంగల్ పట్టణ ప్రజలకు యాత్రికులకు అందరికి ఉపయోగపడే విధంగా వుంటుంది. దీనికి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ కె. సురేఖ(శ్యాంపేట): అధ్యక్షా, టూరిజంకు సంబంధించిన ఇస్యూ కాబట్టి నేను కూడా కొన్ని విషయాలు ప్రస్తావించదలచాను. మా కాన్‌స్టిట్యుయెన్సీలో గుట్టమీద గుళ్లు మూడు ఉన్నాయి. రేగొండ మండలంలోని గుగులోని వెంకటేశ్వర స్వామివారి జాతర ప్రతి కార్తీకమాసంలో 5, 6 లక్షలమందివరకు భక్తులు రావటం జరుగుతోంది. గుట్టపైకి ఎక్కలేక యాత్రికులు ఇబ్బందులుపడుతున్నారు. అక్కడ మెట్లు ఏర్పాటుచేయాలి. రోడ్డు సౌకర్యం కూడా కల్పించాలి. ఆత్మకూరు మండలంలో కోగిల్‌వాయి, చంద్రగిరిగుట్టవద్దకు ప్రతి కార్తీకమాసంలో పెద్దయెత్తున యాత్రికులురావటం జరుగుతోంది. ఆ గుట్టమీద 8 గుండాలు ఉన్నాయి. చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి. అక్కడ కూడా సరైన రవాణా సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందిపడుతున్నారు. అక్కడ కూడా మెట్లు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. గీసుకొండ మండలంలో లక్ష్మీనరసింహ దేవస్థానం గుట్టమీద నెలకొని ఉన్నది. అక్కడ కూడా గుట్టపైకి ఎక్కడానికి యాత్రికులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. మెట్లు ఏర్పాటుచేసి యాత్రికుల ఇబ్బందులు దూరంచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, సారయ్యగారు చెప్పినట్లు కాకతీయరాజులు పరిపాలించిన ఆ ప్రాంతలో నెలకొని ఉన్న వెయ్యిస్థంభాలగుడి అభివృద్ధికి సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్‌లు కోటి రూపాయలవరకు శాంక్షన్‌చేసి మరమ్మత్తులు చేయటం జరిగింది. మరమ్మత్తులు కొంతవరకు అయితే అయ్యాయిగాని పూర్తిస్థాయిలో కాలేకపోయాయి. కాకతీయరాజులు పరిపాలించిన తెలంగాణాలో శిల్పాలు, ఎన్నో గుహలు ఉన్నాయి. దేశంలోనే ఎక్కడా అటువంటి గుహలు లేవనే విషయం కాకతీయరాజులకు సంబంధించి వ్రాసిన పుస్తకాలను చదివితే తెలుస్తుంది. ఆ గుహలన్నింటికీ మరమ్మత్తులు చేయాలి. దయచేసి ఎక్కువ ఫండ్స్ కేటాయించి ఆ ఖిలా, వెయ్యిస్థంభాలగుడి, భద్రకాళి టెంపుల్‌లు డెవలప్‌చేయాలి. ఐలోనిలో ఒక దేవస్థానం ఉన్నది. వరంగల్ సమీపంలో ఉన్న దానిని టూరిజంక్రింద టేకప్‌చేసి గతంలో రూ.30 లక్షలు మంజూరుచేసినప్పటికీ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. దయచేసి ఎక్కువ నిధులు కేటాయించి ఆ దేవస్థానాన్ని డెవలప్‌చేయాలని కోరుతున్నాను.

శ్రీ మందడి సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా, వరంగల్ మరియు దాని ప్రాధాన్యతను నేను క్రొత్తగా చెప్పవలసిన అవసరంలేదు. మిత్రులు సారయ్యగారు, సురేఖగారు, దయాకరరావుగారు చాలా విషయాలు చెప్పారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు సంబంధించిన విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. భద్రకాళి మరియు వడ్డేపల్లి చెరువుల చుట్టూ నగరం విస్తరించి ఉన్నది. రోజురోజుకీ నగరం పెరుగుతోన్నది. తత్ఫలితంగా ఆ చెరువులు నగరం మధ్యలోకి వచ్చాయి. వాటికి బ్యూటిఫికేషన్‌చేసి పర్యాటక కేంద్రంగా మలచాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి: అధ్యక్షా, వరంగల్‌ను మన రాష్ట్రంలోనే ఒక పెద్ద పర్యాటక కేంద్రంగా ఈ ప్రభుత్వం గుర్తించినది. దానిని శోభాయమానంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉన్నది. చాలామంది గౌరవసభ్యులు చాలా విషయాలను ప్రస్తావించారు. వారు ఇచ్చిన సలహాలను మేము తప్పకుండా పాటిస్తాము. అక్కడి కలెక్టర్‌కు మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరిగింది.

జిల్లాలో ఉన్న టూరిజం ఇంపార్టెంట్ ప్లేసెస్‌పై ఒక మాస్టర్‌ప్లాన్ తయారుచేసి, ప్రయారిటైజ్‌చేసి ఆ లిస్ట్‌ను పంపించమని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. వరంగల్ కలెక్టర్ పంపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. భద్రకాళి టెంపుల్‌కు ఫెసిలిటీస్ కావాలని, పద్మాక్షమ్మ టెంపుల్‌కు ఫెసిలిటీస్ కావాలని, మ్యూజికల్ ఫౌంటెన్స్, గార్డెన్స్ మరియు లాన్స్, వడ్డేపల్లి చెరువు బ్యూటిఫికేషన్ చేయాలని, పాలకుర్తి టెంపుల్‌లో ఫెసిలిటీస్ కావాలని, ఘన్‌పూర్ టెంపుల్, అనంతారం టెంపుల్, ఖిలాషాపూర్ ఫోర్ట్‌లలో ఫెసిలిటీస్ కల్పించాలని కోరటం జరిగింది. ఈ సంవత్సరం రూ.25 లక్షలు కేటాయించాము. రామప్ప టెంపుల్ బ్యూటిఫికేషన్‌కు రూ.5 లక్షలు, వెయ్యి స్థంభాలగుడి బ్యూటిఫికేషన్‌కు రూ.10 లక్షలు, పాండవుల గుహల కొరకు రూ.10 లక్షలు కేటాయించటం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి ఫండ్స్‌తో వరంగల్‌లో సర్క్యూట్ డెవలప్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నాము. సర్క్యూట్ డెవలప్‌మెంట్ కోసం ప్రపోజల్స్‌రాగానే వాటిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపిస్తాము. సెంట్రల్‌లో కూడా మన గవర్నమెంటే ఉంది కాబట్టి ఫండ్స్ తీసుకోవటానికి అవకాశం ఉన్నది. సర్క్యూట్ టూరిజంక్రింద రూ.5 కోట్ల వరకు గవర్నమెంట్ కేటాయించే అవకాశం ఉన్నది. ఆ ఫండ్స్‌తో పెద్దయెత్తున వరంగల్‌ను అభివృద్ధిచేయటానికి, ఆకర్షణీయంగా చేయటానికి వీలున్నది. సారయ్యగారు మాట్లాడుతూ భద్రకాళి ట్యాంక్ పరిసరాలను నెక్లెస్ రోడ్డు మాదిరిగా అభివృద్ధిచేయాలని, మ్యూజికల్ గార్డెన్ కావాలని అన్నారు. ఆ ప్రపోజల్స్ మాకు పంపిస్తే దానిపై వివరాలు తెచ్చుకుంటాము. సురేఖగారు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న కొన్ని టెంపుల్స్‌కు సంబంధించిన విషయాలు చెప్పారు. వాటికి మెట్లు, రోడ్డు కావాలన్నారు. అవి టూరిజంక్రిందకు రావు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ అనేది ఇతర డిపార్ట్‌మెంట్స బాధ్యత. మావరకు మేము ఏమి చేయగలుగుతామో అది చేయటానికి తయారుగా ఉన్నాము. ట్రాన్స్‌పోర్ట్ విషయంవారు చెప్పారు. అక్కడ మా ట్రాన్స్‌పోర్ట్ లేకపోయినట్లయితే ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. వారికి మేము చెబుతాము. దయాకరరావుగారు గుహలు, ఫండ్స్‌గురించి చెప్పారు. తప్పకుండా ఎన్ని ఫండ్స్ అవసరమో అన్ని కేటాయిస్తాము. సత్యనారాయణరెడ్డిగారు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గురించి చెప్పారు. అదేవిధంగా బ్యూటిఫికేషన్ చేయమన్నారు. సభ్యులనుండి మంచి సజెషన్స్ వచ్చాయి. మరొక్కసారి కలెక్టర్‌గారితో మాట్లాడి ఫండ్స్ కేటాయించి వరంగల్‌ను రాష్ట్రంలో ఉన్న టూరిజం ఇంపార్టెంట్ ప్లేసెస్‌లో ఒకటిగా తయారుచేసేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సారయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఖిలా వరంగల్ రాణి రుద్రమదేవి పరిపాలించిన సామ్రాజ్యం. ఇది యాత్రికులు అందరికీ ఆకర్షణీయమైన స్థలం. ఇప్పటివరకు దీనిని కోటి రూపాయలతో అభివృద్ధిచేయటం జరిగింది. ఇంకా చాలా అభివృద్ధి చేయాలి. వచ్చే యాత్రికుల సౌకర్యంకోసం కాటేజెస్ కూడా నిర్మించాలి. ఎక్కువ జనం వస్తుంటారు కాబట్టి అటువంటి కార్యక్రమాలు చేపట్టాలి.

డా. జె. గీతారెడ్డి: అధ్యక్షా, తప్పకుండా ఖిలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాము. సభ్యులవద్ద ఏవైనా సజెషన్స్ ఉన్నట్లయితే నాకు వ్రాసి పంపినట్లయితే we will take action.

## జిల్లా గ్రంథాలయాలకు గ్రంథాలయ సెస్సు విడుదల

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య.20-బి (1868-ఎ)

శ్రీ ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు)- గౌరవనీయులైన పాఠశాలవిద్యాశాఖామంత్రిగారూ, ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) స్థానికసంస్థలు వసూలుచేస్తున్న గ్రంథాలయ శిస్తును జిల్లా గ్రంథాలయసంస్థ పొందలేకపోతున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఇందువల్ల గ్రంథాలయాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటి?

**పాఠశాలవిద్యాశాఖామంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి);**

అ) కాదండీ.

ఆ) అవునండీ. స్థానికసంస్థలు గ్రంథాలయ శిస్తును 100% జమచేయకపోవటంవల్ల జిల్లా గ్రంథాలయసంస్థలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

ఇ) స్థానికసంస్థలు జిల్లా గ్రంథాలయసంస్థలకు గ్రంథాలయ శిస్తును వెంటనే జమచేయవలసినదిగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. గ్రంథాలయ శిస్తు వసూళ్లను పెంచడానికి సత్వర చర్యలు చేపట్టవలసినదిగా రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపల్ కమీషనర్లను, జిల్లా పంచాయితీ అధికారులను, జిల్లాలోని జాయింట్ కలెక్టర్లను కోరడమైనది.

శ్రీ ఎ.ఎస్. మనోహర్: అధ్యక్షా, ఈనాడు దేశంలో గ్రంథాలయాలు చాలా దీనావస్థలో ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 70 గ్రంథాలయలవరకు ఉంటే అందులో సుమారు 49 గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. చదువుకునే పాఠకులు కూర్చోవటానికి కుర్చీలు లేవు. సుమారు రూ.75 లక్షల పైచిలుకు సెస్ రూపంలో రావలసి ఉన్నది. అసెంబ్లీ కమిటి కూడా దీనిపై ఉన్నది. ఎలక్ట్రిసిటీవారికి మునిసిపాలిటీలు కట్టవలసిన బకాయిలు పెరిగిపోతోన్న నేపథ్యంలో ప్రభుత్వం మునిసిపాలిటీలకు ఇచ్చే గ్రాంట్‌లో ఆ మొత్తాన్ని మినహాయించి దానిని ఎలక్ట్రిసిటీవారికి ఇస్తున్నారు. అదేవిధంగా పంచాయితీలకు, మునిసిపాలిటీలకు ఇచ్చే గ్రాంట్‌లో ఈ గ్రంథాలయాల సెస్సును కూడా మినహాయించి ఆ మొత్తాన్ని గ్రంథాలయసంస్థకు ఇచ్చినప్పుడే ఈ గ్రంథాలయాల మనుగడ సాధ్యమౌతుంది. కేవలం పేపర్లే కాకుండా ముఖ్య పుస్తకాలు కూడా గ్రంథాలయాలకు తెప్పించవలసిన అవసరం ఉన్నది. అటువంటి పుస్తకాలు కూడా కొనలేని స్థితిలో నేడు గ్రంథాలయాలు ఉన్నందున గ్రంథాలయలకు ఇచ్చే గ్రాంట్‌ను పెంచవలసిన అవసరం ఉన్నది.

ఉ.10.30

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, సభ్యులు చెప్పింది వాస్తవమే. గ్రంథాలయ సెస్‌ను సకాలంలో తిరిగి చెల్లించనందువల్ల మనము కొంతవరకు నిధుల కొరతను అనుభవిస్తున్నాము. కావలసిన వసరులు కానివ్వండి, ఫర్నిచర్ కానివ్వండి, పుస్తకాలు కానివ్వండి గ్రంథాలయాలకు ఇవ్వలేని పరిస్థితిలో మనం కొంతవరకు వున్నామన్న మాట వాస్తవం. అందుకే నేను మీ సమీపంలో వుండే గ్రంథాలయానికి ఒక మంచి పుస్తకాన్ని దానంగా ఇవ్వమని అందరికీ ఒక అపీల్ ఇవ్వడం జరిగింది. నా అపీల్‌ను స్వీకరించి సభ్యులు ముందుకు వస్తారని ఆశిస్తున్నాను. ఈ మధ్య గుంటూరు జిల్లాకు ఫర్నిచర్ నిమిత్తం రు.50 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది. సభ్యులు చిత్తూరు జిల్లా పరిస్థితి గురించి చెప్పారు. ఒక్క చిత్తూరు జిల్లాలోనే కాదు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఈ సమస్యలున్నాయి. వాటన్నింటినీ కూలంకషంగా పరిశీలించి ఈ సెస్‌ను ఎంతవరకు తిరిగి రాబట్టగలమో చూసిన తరువాత అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తానని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ స్పీకర్ శ్రీ నిశ్శంకర రావు వెంకట రత్నం గారి మృతి పట్ల ఈ సభతీవ్ర సంతాపాన్నివ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ నిశ్శంకర రావు వెంకటరత్నం గారు గుంటూరు జిల్లా, గుంటూరు-2 నియోజకవర్గానికి 1972-78 మరియు 1983-84 సంవత్సరాలలో శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు సెప్టెంబర్,1984 నుండి 1985 జనవరి వరకు శాసన సభ స్పీకరుగా పని చేశారు.అదే ఏడాది తెనాలి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు వీరు గుంటూరు పంచాయతీ

కోర్టు అధ్యక్షునిగా మరియు బార్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా పని చేశారు. వీరు పేరు పొందిన న్యాయవాది. వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

వీరు అస్వస్థులుగా ఉంటూ 2004 సంవత్సరం ఆగస్టు 6వ తేదీన మరణించారు. వీరి వయసు 77 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాం.

**(సభ రెండు నిమిషముల పాటు మౌనం పాటించింది.)**

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

**సభా సమక్షములో ఉంచిన పత్రములు**

1. A copy in each of the Audit Report and Annual Accounts of Hyderabad Urban Development Authority for the years 1998-99, 1999-2000 and 2000-2001, as required under Section 24(4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with reasons for delay.

2. A copy of the 20th Annual Report of Andhra Pradesh Meat Development Corporation Limited for the year 1996-97, as required under Section 19(4) of Companies Act, 1956, along with reasons for delay.

MR.SPEAKER: Now Tea Break for fifteen minutes.

(The House adjourned for Tea Break at 10.35 a.m. for fifteen minutes.)

( టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం **11.00** గంటలకు ప్రారంభమైనది.)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## సభా కార్యక్రమము

SPEAKER: Now, Short Discussion on completion of Irrigation Projects in the state and Hon'ble Minister for Major Irrigation will make a statement.

SRI T. DEVENDER GOUD: There is no need for a statement by the Hon'ble Minister. Anyhow, he has tabled the information in the House.

MR. SPEAKER: Who is initiating the discussion?

DR. Y.S. RAJASEKHARA REDDY: Is the Minister disallowed to make the statement?

MR. SPEAKER: We need to make out little bit of clarification.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః రూల్ ప్రకారం అవకాశం లేదు. షార్ట్ డిస్కషన్ ముందు మినిష్టర్ స్టేట్‌మెంటు ఇవ్వనవసరం లేదు.

DR. Y.S. RAJASEKHARA REDDY: The Government wanted to make a statement. Is the Government not allowed to make a statement?

MR. SPEAKER: When the question of short discussion came up, the Government from its side proposed it. Normally, a Member proposes short discussion.

{Interruptions from Dr. N. Janardhan Reddy}

The rules are common for all. Let me clarify to the House. The Hon'ble Chief Minister raised a point, for which I need to clarify. Who has proposed the short discussion? The Hon'ble Minister proposed for short discussion. Hence, he says that he would like to make a statement that would facilitate discussion on the subject. (Addressing T.D.P. Members) Do you have objection on that?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః సార్, రూల్స్ బుక్‌లో చాలా క్లియర్‌గా వుంది. "The Minister concerned will table whatever information he wants to give." He has already given that information to the House, based on which the debate will take place. Rule 60 clearly says it. ఆవిధంగా షార్ట్ డిస్కషన్‌ను ఎలా చేశారు. దాని మీద మాట్లాడడానికి మీరు అపోజిషన్‌కు అవకాశం ఇచ్చారు. దాని మీద మాట్లాడడానికి మీరు ఆల్‌రెడీ పర్మిట్ చేశారు కూడా . If it is a statement by the Minister, that is totally different issue. If it is a statement, no body can talk on the

statement. ఇంత పెద్ద ఇష్యూ మీద స్టేట్‌మెంటు వద్దని చెబుతున్నాం . ఈ షార్ట్ డిస్‌కషన్ మీద మాట్లాడానికి మీరు ఆల్‌రెడీ మమ్ములను పర్మిట్ చేశారు. మేము మాట్లాడిన తర్వాత - the Minister can give whatever reply he wants.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నిన్న గాని ఈవేళ గాని మనం కొన్ని విషయాల మీద మాట్లాడుకుని ఒక అంగీకారానికి వచ్చాం . వాటి గురించి నేను పదేపదే చెప్పాను కూడా . గవర్నమెంటు తరఫున మినిష్టర్‌గారు స్టేట్‌మెంటు ఇస్తారని మీకు చెప్పాం . ఆ మేరకు లెటర్ కూడా వ్రాశాం .

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : మాకు చెప్పలేదు. లెటర్ మాకు వ్రాయలేదు.

శ్రీ కె. రోశయ్య : లెటర్ మీకు కాదు, స్పీకర్‌గారికి వ్రాశాం . అధ్యక్షా, వారు మొదటి నుంచీ చేస్తున్న వాదన ఏమంటే, మీరు స్ట్రిక్ట్‌గా రూల్స్ ప్రకారం పోవద్దు, కన్‌వెన్షన్స్ ప్రకారమే వెళ్లండని చెబుతున్నారు. గవర్నమెంట్ ఇనీషియేట్ చేసిన తర్వాత డిబేట్ మొదలు పెట్టవచ్చని మొదటి నుంచీ చెబుతున్నాం . మేము ఇనీషియేట్ చేయడమంటే అది full-fledged గా వుంటుందని అనను. ప్రభుత్వ ఆలోచన ఏమిటో మంత్రిగారు బ్రీఫ్‌గా స్టేటుమెంటు రూపంలో ఈ సభ ముందు ఉంచుతారు. ఆ తర్వాత స్పీకర్‌గారు అనుమతించినంత వరకు మీరు ఫ్రీగా మాట్లాడవచ్చు . ఏవైనా సలహాలుంటే ఇవ్వండి, చివర్లో మంత్రిగారు వాటికి సమాధానం చెబుతారు. ఆవిధంగా చేస్తే ప్రయోజనం ఉంటుంది గాని, ముందు చర్చ పెట్టండి, ఆ చర్చలో మేమే మాట్లాడుతాం, వేరే వాళ్లు మాట్లాడకూడదంటే అది పద్ధతి కాదు.

MR. SPEAKER: I will clarify to the House. Under Rule 60 I have received a request from the Hon'ble Minister to initiate short discussion. If you see the Rule 60 and 62, the Member who gives notice may make a short statement. The request was made in B.A.C. meeting also. The question is that short discussion is before the House and the Minister made a request under specific rule. He may initiate discussion on the subject, for which he would like to make a statement. He would like to make a statement so that it will facilitate the discussion.

SRI N. KIRAN KUMAR REDDY: We have requested the Speaker in writing.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, one small clarification కావాలి. వాళ్లు స్టేట్‌మెంటు ఏవిధంగా ఇస్తారు? కన్‌ఫ్యూజన్‌లో ఏమి చేయాలో తెలియక ఆవిధంగా చేస్తున్నారేమో గాని notice is already given under Rule 60 - only Short Discussion అని స్పెసిఫిక్‌గా వాళ్లు నోటీసు ఇచ్చారు. Based on the information, discussion will take place, which is the normal practice of any short discussion. ఆమేరకే మేము అడుగుతున్నాం, దానికి మీరు కూడా అంగీకరించారు. అపోజిషన్ లీడర్ మాట్లాడవచ్చన్నారు. రోశయ్యగారికి రూల్స్ తెలియనివి కావు . రూల్-60 క్రింద అయితే మాకు కొంత టైము దొరుకుతుంది, చాలా మంది మాట్లాడడానికి అవకాశం వుంటుందనే ఉద్దేశ్యంతోటే ఆ రూల్‌ను కోట్ చేశాం . If you convert it into a statement, there will be again limitation. లిమిటేషన్ వస్తుంది, ఒకరిద్దరు మాత్రమే మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. I don't think that the Minister has given notice under Rule 60. Rule 62 clearly says "Member who has given notice may initiate debate on short discussion and the Minister concerned will reply". It is very clear.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): స్పీకర్‌గార్కి లెటర్ ఇచ్చాం, ఇవ్వలేదని మీరంటే ఎలా?

SRI T. DEVENDER GOUD: The Member will ask for discussion on a specific subject. షార్ట్ డిస్కషన్ మేము ఇనీషియేట్ చేస్తామంటే ఎలా?

MR. SPEAKER: You have made your point, please take your seat. Let me clarify. Before the House began, we had B.A.C. meeting in my chambers and it was decided to have short discussion, for which I have received a request from the Hon'ble Minister. What we will do is that the Minister will make a brief statement that will facilitate the discussion also.

ఉ.11.10

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మనం మామూలుగా కొంత వేడి వచ్చిన తరువాత చల్లపరచుకొని ఒక మంచి వాతావరణంలో చర్చించాలని అనుకున్నాము. సభ ప్రారంభం కాగానే వారు ఏ రూలు క్రింద వారు డిస్కషన్ మొదలు పెట్టారు?

/అంతరాయం/

ఏ రూలు లేకుండానే నిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలౌ చేసి సభ వాయిదా పడిన తరువాత కూడా ఈరోజు రెయిజ్ చేశారు. ఏ రూలు క్రింద ఈ రోజు చర్చ మొదలు పెట్టారని దేవేందర్ గౌడ్‌గారిని అడుగుతున్నాను. రూల్సు కోడ్ చేసి మాట్లాడకుండా చేయడానికి ప్రయత్నం చేయలేదు. నిన్న మనం బిఎసిలో కూర్చున్నప్పుడు చంద్రబాబుగారు ఒక మాట అన్నారు. ఆ స్టేట్‌మెంట్ కంప్లీట్‌గా వివరాలు లేకుండా ఉందని, చాలా వేగ్‌గా ఉందని అన్నారు. మాట్లాడేటప్పుడు అన్ని వివరాలు ఇస్తారు. దానిలో మీరు మాట్లాడవచ్చునని అన్నాము. అప్పుడు సిపిఐ, సిపిఎమ్ నాయకులు కూడా ఉన్నారు. దానిలో పేరాగ్రాఫ్-19 కోడ్ చేసి చదివి వినిపించాము. నిన్న ఒప్పుకున్నది మరల వెనకకు పోవడం ఏమిటి? మనకు కావలసింది చర్చ. చర్చకు ఆధారంగా మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేస్తారు. మీకు సందేహాలు లేకుండా ఉండే విధంగా ప్రభుత్వం వైపు నుండి సమాధానం వస్తుంది. ప్రభుత్వం వైపు నుండి ఏ మంత్రి అయినా ఒక ప్రకటన చేయవలసి వస్తే , తమకు చెప్పి తమ అనుమతితో స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీలుంటుంది. ఇవన్నీ కాదని చర్చా సమయాన్ని వృధా చేయవద్దు. చర్చించుకుందాము. లక్ష్మయ్యగారు మంత్రిగా నాలుగు మాటలు మాట్లాడినంత మాత్రాన మీరు చేయబోయే వాదనకు అడ్డుకట్ట కాదు. మీకు ఫ్రీడమ్ ఉంది. మీరు ఏమి మాట్లాడాలన్నా మాట్లాడవచ్చు. ఆయన కొన్ని వాస్తవాలు చెబుతాడేమోనని, మీకు ఇబ్బంది వస్తుందేమో తప్ప అంత కంటే ఏమి ఉంది? చర్చ అంగీకరించేవరకు చర్చ కావాలంటారు. చర్చకు అంగీకరించిన తరువాత మీరు కోరినట్టుగా మాట సవరించి మరల చర్చ వద్దు, ఆయన మాట్లాడకూడదంటే ఎలా? ఏమి వాదన?

/అంతరాయం/

MR. SPEAKER: I have received a notice from the Hon'ble Minister quoting rule 60. He wanted permission to initiate Short Discussion under rule 60.

DR. N. JANARDHAN REDDY: Is it meant for Short Discussion?

SPEAKER: Exactly on that. Rule 60 is very clear.

DR. N. JANARDHAN REDDY: Statement made by a Minister would fall under Rule 298.

MR. SPEAKER: I am talking of Rule 60.

DR. N. JANARDHAN REDDY: Rule 60 relates to short discussion on matters of urgent public importance and notice for raising discussion. It is from the Member.

MR. SPEAKER: Before BAC the Minister put forward to make a Statement. Now, the Minister wants to make a statement before commencement of discussion to facilitate discussion.

DR. N. JANARDHAN REDDY: Rule 298 deals with Statement made by a Minister.

MR. SPEAKER: Under Rule 60 it is very clear. He has requested to make a statement. After his statement, we can start discussion.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌: స్పీకర్ సర్, రోశయ్యగారు మాట్లాడుతూ స్టేట్‌మెంట్ గురించి వారికి రూల్సు తెలియదని నేను అనుకోవడం లేదు. స్టేట్‌మెంట్స్ అదేవిధంగా షార్ట్ డిస్కషన్‌కు తేడా తెలియదన్నట్టు చెబితే నేను ఏమి చేయలేను. you are totally convinced. That's why you allowed our Leader. ఆ విధంగా నేను చేంజ్ చేస్తాను. ఛీఫ్ మినిస్టర్ అబ్జక్షన్ చేస్తున్నారు కనుక నేను రూల్‌ను చేంజ్ చేస్తాను. వారిని అలౌ చేస్తానంటే it is for the Speaker as he has got extra-ordinary powers. స్పీకర్‌గా మీకు ఎక్స్‌టార్డినరీ పవర్స్ ఉన్నాయి. But you are deviating totally. మేము మీ దృష్టికి తెస్తున్నాము. వారు ఇచ్చిన దాని మీద డీవియేట్ అవుతున్నారు. ఫ్యూచర్‌లో కూడా మరల ఇదే రోశయ్యగారు లెజిస్లేటివ్ మినిస్టర్‌గా మీరు అండ్ వాట్ రూల్ అని చెప్పి మాట్లాడవద్దని తెలియ చేస్తున్నాను.

MR. SPEAKER: If the Minister wanted to make a statement, I would have a problem. To save the time at the request of the Leader of the Opposition, the Government wanted to make a statement to facilitate discussion.

/అంతరాయం/

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: తెలుగుదేశం సభ్యులు లేచి మినిస్టరుగారి స్టేట్‌మెంట్ మీద షార్ట్ నోటీస్ మీద రూలింగ్ అడిగారు. You have to clarify in your ruling. రూలింగ్ ఇచ్చిన తరువాత సీనియర్ సభ్యులు అయిన దేవేందర్‌గౌడ్‌గారు లేచి ఛెయిర్ మీద మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం మంచిది కాదు. నిన్నటి నుండి చూస్తున్నాము. అసలు చర్చ కావాలా, వద్దా? అనేది కూడా తేల్చండి. ఏదో ఒక రకంగా చర్చను అడ్డుకోవాలని తప్ప, చర్చ జరగనివ్వాలనే ప్రయత్నం కనిపించడం లేదు.

MR. SPEAKER: You are going too much into technicalities. We have to get into discussion Minister garu.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Statement is given in English and Telugu. It is not in Urdu.

MR. SPEAKER: The copy of the statement which the Minister would be making should be circulated in Urdu also.

DR. N. JANARDHAN REDDY: Point of Order.

MR. SPEAKER: I have received notice from the Minister. What is your Point of Order?

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి: కన్నా లక్ష్మీనారాయణగారు చెబుతున్నారు. Rule 60 I will just read out: "Any member desirous of raising discussion on a matter of urgent public importance may give notice in writing to the Secretary specifying clearly and precisely the matter to be raised." It is for the Member and not for the Government and not for the Minister.

MR. SPEAKER: That's why I have clarified. Let us not waste our time. I call the Minister.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మీరు ఇచ్చిన సమయానికి ధన్యవాదాలు. ఈ సమయంలో కూడా ఒకటి మీ దృష్టికి తెస్తున్నాను. ప్రాజెక్టుల నిర్మాణం, ప్రాజెక్టులు సత్వరంగా పూర్తి చేయడానికి బయట ఎన్ని అఆడ్డంకులు కల్పించబడుతున్నాయో, ఈ హౌస్‌లో , ఈ చట్ట సభలో నాలాంటి వాడు చర్చించడానికి ముందుగా ఒక స్టేట్‌మెంట్ ఇస్తానంటే ఇలా అడ్డంకులు సృష్టించడం మంచిది కాదు.

## భారీ నీటి పారుదల శాఖామంత్రిగారి వివరణ

నీరు అనేది ఒక సహజ వనరు. అభివృద్ధికి మౌలిక సాధనం వంటిది. నీటి వనరులను ఏ మేరకు సద్వినియోగం చేసుకున్నామనే దాని పైనే దేశ అభివృద్ధి, పురోగతి ఆధారపడి ఉంది.

2. నీటిని పవిత్రమైనదిగా పరిగణించారు. ప్రతి హిందువు నీటిలో మునిగి స్నామాచరించే సమయంలో ఈ క్రింది విధనంగా ప్రార్థిస్తాడు.

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు
కావేరి తుంగ భద్రాచ కృష్ణ వేణ్యాచ గౌతమి భాగీరథీ విఖ్యాతా తతః పంచ గంగా ప్రకీర్తితాః

3. సాగునీరు, వ్యవసాయ దిగుబడులను అధికం చేయడమే కాకుండా వ్యవసాయాన్ని ముమ్మరం చేస్తుందనేది అందరికీ తెలిసిన వాస్తవమే. రైతులు అత్యధిక పెట్టుబడులతో అధిక విలువైన పంటలను వేస్తారు. పట్టణాలకు, గ్రామాలకు సరఫరా అయ్యే త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరఫరా చేసే నీరు, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరిచి, ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.

4. గతంలో , ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా సాగునీటి సదుపాయాలను కల్పించిన ప్రాంతాలలోని అభివృద్ధి ఎంతో గణనీయంగా ఉంది.
ఉ.11.20

5. 1852లో ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణానికి పూర్వం గోదావరి జిల్లాలు తీవ్ర కరువుకు గురి అయ్యాయి. తత్ఫలితంగా, వాటి జనాభా గణనీయంగా తగ్గిపోయి, రాబడులు క్షీణించాయి. ఆ ఆనకట్టను నిర్మించిన మీదట, జిల్లా పురోభివృద్ధి అంచనాలకు అతీతంగా పెరిగింది. కృష్ణా, పెన్నారు డెల్టాల విషయంలో అదే మాదిరిగా జరిగింది.

6. పరిశోధన అధ్యయనం ఈ క్రింది వాస్తవాలను వెల్లడించింది:-

సాగునీటి రంగంలో రూ.100ల పెరుగుదల ఈ క్రింది విధంగా వ్యవసాయ ఉత్పత్తులను అధికం చేస్తుంది.
మాన్యుఫ్యాక్చరింగులోని అదనపు ఉత్పత్తిలో రూ.105.
అదనపు టెరిటరీ అవుట్‌పుట్‌లో రూ.114.
నాన్-ఫార్మ్ అవుట్‌పుట్ మల్టీప్లయర్ – 2.19 క్రింద వుంటుంది.

7. అదే విధంగా 1950 దశకం మొదట్లో, రాయలసీమ ప్రాంతం తీవ్ర కరువుకు గురయింది. తుంగభద్ర ప్రాజెక్టు పథకం, ఇతర పథకాలు, అనావృష్టి పరిస్థితుల నుండి ఆ ప్రాంతాన్ని రక్షించగలిగాయి.

8. తెలంగాణా ప్రాంతంలోని నిజాంసాగరు ప్రాజెక్టు, ఇతర పథకాలు ఆ ప్రాంత పురోభివృద్ధికి దోహదపడ్డాయి.

9. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మీదట, తుంగభద్ర ప్రాజెక్టు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, శ్రీరాంసాగరు, కడం ప్రాజెక్టుల వల్ల ఆయా ప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధి చెందాయి. 1960 దశకంలో ప్రకటించిన "హరిత ఉద్యమం " (గ్రీన్ రివల్యూషన్) ఆహార ధాన్యాల దిగుమతిని నివారించి, స్వయం సమృద్ధిని సాధించగలిగింది.

10. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, నీలం సంజీవరెడ్డి, రాజీవ్‌గాంధీ, కాసు బ్రహ్మానందరెడ్డి గారలు వివేకవంతంగా వ్యవహరించి, సాగునీటి రంగానికి ప్రాధాన్యత నిచ్చారు. సర్ అర్థర్ కాటన్, ఆలీ నవాబ్‌జంగ్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కె.ఎల్.రావు గారలు సాగునీటి రంగానికి చేసిన వారి విశిష్ట సేవలను ఈనాటికి కూడా జ్ఞాపకం చేసుకుంటున్నాం.

11. దేశంలో సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేయడమనేది క్షమించరాని నేరం. సాగునీటి రంగాభివృద్ధిని అడ్డుకునే వారికి నరకంలో హీనమైన స్థానమే దక్కుతుంది.

తమ కార్యంబు బరిత్యజరిచియు బరార్థ ప్రావకుల్ సజ్జనుల్,
దమ కార్యంబు ఘటించుచు బరహితార్థ వ్యాప్రుతుల్ మధముల్
దమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్, వృధాన్యార్థభం
గము గావించెడువార లెవ్వరో యెఱుంగ శక్యమే యేరికిన్?

12. ఆంధ్రప్రదేశ్‌కు 392.70 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన విస్తీర్ణం వుంది. 2764 టి.ఎం.సి.ల నీటి సామర్థ్యం వుంది. నికరంగా సుమారు 1700 టి.ఎం.సి.ల నీటిని వినియోగించుకోవటం ద్వారా కేవలం 133 లక్షల ఎకరాలను మాత్రమే సాగు చేయడం జరుగుతున్నది. అంతేకాకుండా గోదావరి నది నుండి సగటున 3000 టి.ఎం.సి.ల వరద నీరు వృధాగా సముద్రంలో కలిసి పోతున్నది.

13. నీరు సమృద్ధిగా లభ్యమవుతున్నప్పటికీ గణనీయమైన వ్యవసాయ యోగ్యమైన విస్తీర్ణం వున్నప్పటికీ కరువు పరిస్థితులు వల్ల రాష్ట్రం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. కొన్ని ప్రాంతాలలో నీరు సమృద్ధిగా వుండి సముద్రాలలో కలిసి పోతున్నది. మరికొన్ని ప్రాంతాలలో కనీసం త్రాగడానికి కూడా నీరు లభ్యంగా వుండటం లేదు.

14. నీటి ప్రవాహాలు తరిగిపోవడం, ఎగువ ప్రాంతాలలో నీటిని విచక్షణా రహితంగా వినియోగించుట వల్ల సాగు విస్తీర్ణం తగ్గిపోతున్నది. కరువు తాండవిస్తున్న మండలాల్లోని అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇట్టి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనడానికి హరిత ఉద్యమాన్ని వ్యాప్తి చేయడానికి సాగునీటిని విస్తారంగా వ్యాపింపచేసి, అతి తక్కువ కాలంలో ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నదీ ప్రస్తుత కర్తవ్యమని, ఈ ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్నాను.

15. పై అంశాలన్నింటిని దృష్టిలో వుంచుకొని, కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, లభ్యంగా వున్న నీటితో క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం, గోదావరి నుండి వరద నీటిని మళ్లింపు ద్వారా ప్రాజెక్టులను చేపట్టడం వంటి కీలకమైన వ్యూహాలను అవలంబించిది. రూ. 46,000 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 30 ప్రాజెక్టులను దశాబ్దాలుగా పెండింగులో

వున్నవి కొన్ని గుర్తించింది. ఈ వ్యయంలో భూసేకరణ, పునరావాసం, పర్యావరణ యాజమాన్యం చేరి వున్నాయి. వీటినన్నింటిని సుమారు 2 నుండి 5 సంవత్సరాల లోపు పూర్తి చేయాలని ఉద్దేశించడమయింది. వాటి ద్వారాః

1) 65 లక్షల ఎకరాల క్రొత్త ఆయకట్టుకు నీరందించడం, 36 లక్షల ఎకరాలను స్థిరీకరించడం.
2) 1.20 కోట్ల జనాభాకు త్రాగునీటిని సమకూర్చడం.
3) రాష్ట్రంలో చేపడుతున్న ఎత్తిపోతల పథకాల కొరకు 2,700 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం.

16. కర్ణాటకలో ఆల్మట్టి డ్యాం నిర్మాణం తర్వాత, మరోవైపు ప్రతి సంవత్సరం గోదావరి వరద నీరు 3,000 టి.ఎం.సి.ల కంటే ఎక్కువ సముద్రంలో కలిసి పోయి వృధా అవుతున్నందున రాష్ట్రంలోని సగం కంటే ఎక్కువ ప్రాంతం తీవ్ర అనావృష్టిని ఎదుర్కొంటున్న ఈ విపరీతమైన పరిస్థితులను ప్రభుత్వం గుర్తించింది. గోదావరి వరద నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించడమే వ్యూహాత్మకంగా వుంటుందని ప్రభుత్వం ఒక ధృడ నిశ్చయానికి వచ్చింది. దానిని ఎంత తొందరగా పూర్తి చేస్తే అంత తొందరగా మంచి చేకూరుతుంది.

17. గత కొన్ని దశాబ్దాలుగా పెండింగులో వున్న గోదావరి నదిపై ఈ క్రింద తెలియజేసిన 4 భారీ ప్రాజెక్టులను చేపట్టాలని ఉద్దేశించింది.

1) పోలవరం ప్రాజెక్టు
2) ఎత్తిపోతల సాగునీటి పథకాలతో సహా దుమ్ముగూడెం లింక్ ప్రాజెక్టు
3) గోదావరి ఎత్తిపోతల సాగునీటి పథకం
4) ఎల్లంపల్లి ప్రాజెక్టు

18. దీనికి వనరుల సమీకరణ ః

ఈ ప్రాజెక్టులకు నిధులను సమీకరించడం కోసం ప్రభుత్వం ఈ క్రింది ప్రత్యమ్నాయాలను అవలంభించాలని నిర్ణయించింది.

1) సాగునీటి ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రణాళిక బడ్జెటును మూడు రెట్లు పెంచడం. తదనుగుణంగా 2004-05 సంవత్సరంలో రూ.3,916 కోట్లను కేటాయించడం గమనించదగ్గ విషయం.

2) ఏ.ఐ.బి.పి. ( శీఘ్ర సాగునీటి ప్రయోజన కార్యక్రమం ) క్రింద ప్రస్తుతం ప్రతి సంవత్సరం ఇస్తున్న రూ.250 కోట్లను సంవత్సరానికి రూ.600 కోట్లకు పెంచుతూ, కేంద్ర రుణ సహాయాన్ని పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

అధ్యక్షా, ఇక్కడ ఒక మాట చెప్పాలి. గతంలో ఏ.ఐ.బి.పి. క్రింద పది ప్రాజెక్టులను పోస్ట్ చేయడానికి అనుమతిస్తే ఈ పది ప్రాజెక్టులు కూడా కేవలం మైనర్, మీడియం ఇరిగేషన్ క్రింద 10 కోట్లు, 18 కోట్లు, 40 కోట్లు లాంటి ప్రాజెక్టులు మాత్రమే చేర్చబడింది. కాని ఈ ప్రభుత్వం వీటన్నింటినీ అవసరమైన మేరకు స్టేట్ బడ్జెట్‌లో ఉపయోగించి తీసుకొని మిగతా పెద్ద, పెద్ద ప్రాజెక్టులను ఏ.ఐ.బి.పి. క్రింద పోస్ట్ చేసి తద్వారా కేంద్ర రుణ సహాయం అధికంగా వున్న ఏ.ఐ.బి.పి. స్కీము క్రింద తీసుకొనడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది.

3) నీటి వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా సాగునీటి బాండ్లను విడుదల చేయడం కూడా పరిశీలన చేస్తున్నాము, గతంలో చేశాము.

4) వీటిలో కొన్ని ప్రాజెక్టులకు నిధులను సమీకరించడం కోసం షెడ్యూలు బ్యాంకులను, అంతర్జాతీయ సంస్థలను కోరడం ద్వారా వాణిజ్య రుణాలు లేదా వార్షిక ఆధారిత ఏర్పాట్లను చేసుకోవడం.

ఈ సందర్భంగా ఇక్కడ కొన్ని అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజున ఈ మంచి కార్యక్రమాన్ని చూసి బ్యాంకులు ముందుకు రావడం, అదే విధంగా గతంలో పుష్కరం, తాడిపూడి ప్రాజెక్టులకు బ్యాంకులు రుణాలు అందజేయడం, అలహాబాదు బ్యాంకు ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ముందుకు రావడం, యుటిఐ సంస్థ సుమారు పది వేల కోట్ల పైచిలుకు రుణ సహాయం అందజేస్తామనే ఉద్దేశ్యంతో ప్రతిపాదనలు పంపడం, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ కంపెనీ వారు కూడా తమ వంతు కర్తవ్యంగా ఈ జల యజ్ఞానికి ఎన్ని కోట్లు అయినా సేకరిస్తామనే మాట ప్రభుత్వానికి అందజేయడం. అదే విధంగా కెన్నెడియం కన్సార్టియమ్ కూడా ఈ రోజున ముందుకు వచ్చి అనేక వేల కోట్ల రూపాయలు అందజేయడానికి సుముఖంగా వున్నామని ప్రభుత్వానికి తెలియజేసింది. అదే విధంగా ప్రపంచ బ్యాంకు ఇస్తుందో,లేదో అనే సంశయాన్ని వెలిబుచ్చి ప్రచారాన్ని చేసిన పెద్ద మనుషులకు ఈ రోజున అటువంటి అనుమానం అవసరం లేదనే విధంగా ప్రపంచ బ్యాంకు ముందుకు వచ్చింది. ఎగ్జిమ్ బ్యాంకు కూడా మొన్ననే ఈ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వారు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించారు. ఈ విధమైన కార్యక్రమాలు ఇంకా పెద్దయెత్తున తీసుకుంటాము. ఇన్సూరెన్స్ సంస్థలు, ఇతర సంస్థలు, మలేషియా సంస్థలు కూడా ఈ రంగములో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. వీటిని యాన్యుటీ బేస్డ్‌గా తీసుకొనే విధంగా కార్యక్రమాలను మేము రూపొందిస్తున్నాము.

ఈ రోజు అంచనాలు రూపొందించే విషయంగా ఒక మాట చెప్పవలసిన అవసరం వుంది. సవరణలకు అవకాశం వుండే విధంగా కేటాయింపులతో ఇప్పటి వరకు అంచనాలను రూపొందించడం జరిగింది. దీని ఫలితంగా 30 నుండి 200 శాతం వరకు సవరించిన అంచనాలు పెరిగిపోయాయి. సాధ్యమైనంత వరకు వాస్తవానికి దగ్గరగా అంచనాలు రూపొందించడానికి మార్గదర్శకాలను రూపొందించడమయింది. గతంలో మన అనుభవంలో మిట్ట కండల్ డీప్ కట్స్‌లో 17 కోట్ల రూపాయల అగ్రిమెంట్ అయితే చివరకు పే చేసింది 26 కోట్ల 48 లక్షల రూపాయలు. అదే విధంగా కె.సి. వర్క్స్‌లో అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎస్టిమేటెడ్ కాస్ట్ 52 కోట్ల 30 లక్షల రూపాయలు అయితే రివైజ్డ్ ఎస్టిమేషన్ 75 కోట్ల 86 లక్షల రూపాయలు. అదే విధంగా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 85 కోట్ల 16 లక్షల రూపాయలకు అంచనాలు వేసి అగ్రిమెంట్ ఇస్తే చివరకు 109 కోట్ల రూపాయలను ఖర్చు చేసి సుమారు 24 కోట్ల రూపాయలు అదనంగా పేమెంట్ చేయడం జరిగింది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 8 కోట్ల 32 లక్షల రూపాయలకు వర్క్ పూర్తి చేస్తే రెక్టిఫికేషన్ ద్వారా 7 కోట్ల 50 లక్షల రూపాయలకు అంచనాలకు అధికంగా ఇవ్వడం జరిగింది. ఏయంఆర్., ప్రాజెక్టు సిస్టం విషయంలో కూడా అదే జరిగింది. అదే విధంగా తెలుగు గంగ ప్రాజెక్టులో కూడా అనేక విధాలుగా ఎస్టిమేషన్‌లకు ఎక్కువగా ఇచ్చిన దాఖలాలు వున్నాయి. ఫ్లడ్ ఫ్లోర్ కెనాల్‌లో చూసినట్లయితే ఆ ప్రాజెక్టు కెనాల్‌కు గాని, హెడ్ రెగ్యులేటర్ గాని దాదాపు 40 శాతం నుండి 100 శాతం వరకు కూడా ఎక్కువ మొత్తాలు కేటాయించడం జరిగింది. ఈ విషయంగా చూసినట్లయితే ఈ కార్యక్రమాలలో గతంలో అవలంబించిన పద్ధతుల వల్ల శ్రీశైలం ప్రాజెక్టు కనుక ఒకసారి తీసుకున్నట్లయితే దీనిలో జల విద్యుత్ కేంద్రం ఏదైతే వుందో, లెఫ్ట్ బ్యాంకు కెనాల్ మీద వున్న పవర్ స్టేషన్‌కు, దీని నిర్మాణానికి 184 కోట్ల రూపాయలు సివిల్ వర్క్స్ క్రింద మొదటగా నిర్ణయిస్తే చివరకు పేమెంట్ చేసింది 672 కోట్ల రూపాయలు. అంటే 488 కోట్ల రూపాయలు అధికంగా పేమెంట్ చేశారు. నేను ఈ అంచనాల సంగతి, ఎస్టిమేషన్‌ల సంగతి ఎందుకు చెబుతున్నానంటే ఈ ప్రభుత్వం ఏవైతే విధానాలు అవలంబిస్తున్నదో దాని గురించి పూర్తి వివరణ ఇవ్వడానికి నేను

ఆరోపణలు చేయడం లేదు. ప్రభుత్వం దగ్గర వున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకువచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అంకిత భావంతో, పట్టుదలతో చేస్తుందని నేను చెబుతున్నాను కాని నేను ఆరోపణలు చేయడం లేదు.

ఉ. 11.30

**సమీకరణ ఎంపిక:**

నిర్ణీత కాలవ్యవధిలో ఆ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తున్నది. నేషనల్ హైవేస్ అథారిటీ, నెషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్, మొదలగునవి మెగా ప్రాజెక్టులు ప్రారంభించడం గురించి మెరుగైన విధానాలను పొందడానికి సాగునీటి ప్రాజెక్టులతో సహా భారీ ప్రాజెక్టుల కోసం సమీకరణలోని ప్రస్తుత విధానాలు గురించి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలన జరిపి, పనులను అనుకూలమైన ప్యాకేజీలుగా విభజించి, ఇ.పి.సి టర్ను కీ సిస్టమ్ పై భారీ నిర్మాణ కంపెనీలకు వాటిని అప్పగించాలని అభిప్రాయపడింది. ఈ టర్న్ కీ సిస్టమ్ యోగ్యమైనట్టి, బాగా లభ్యమయ్యే పద్ధతి. ఈ విధంగా చెప్పుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ఎస్టిమేట్స్‌లో, రీ ఎస్టిమేట్స్ అని ప్రాజెక్టుల కాస్ట్ ఏ విధంగా పెరిగిపోయిందో, ఏ విధంగా సొమ్ము దుర్వినియోగం అయ్యిందో తెలుసుకొని, ఒక పద్ధతిని తెచ్చాము. We have taken that into consideration. We have evolved a system under EPC. అతి త్వరితగతిన ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో ఆ కార్యక్రమాన్ని మొదలు పెట్టాము. ఆ కార్యక్రమంలో భాగంగా అనుభవ జ్ఞులైన కాంట్రాక్టర్లను, సంస్థలను ఎంపిక చేసుకున్నామని స్పష్టంగా తెలియజేస్తున్నాను. కంప్యూటర్ వెబ్‌సైట్‌లో పెట్టి ఈ కార్యక్రమాలను చేస్తామని ఈ సంధర్భంగా తెలియజేస్తున్నాను. ఇంతే కాకుండా, గత అనుభవజ్ఞులను దృష్టిలో పెట్టుకొని నీటిపారుదల శాఖను వచ్చే ఛాలెంజెస్‌ను ఎదుర్కోడానికి, లక్ష్యాలను సాధించాలనే ప్రక్రియ వల్ల అనేక కార్యక్రమాలను చేశాము.

**సిబ్బంది నియామకం:**

ప్రమోషన్ల ద్వారా ఖాళీలను భర్తీ చేయడం ద్వారా నిర్ణీత కాలవ్యవధిలో 30 ప్రాజెక్టులను పూర్తి చేసే తాజా సవాలును ఎదుర్కోడానికి సాగు నీటి శాఖ సంసిద్ధమైనది. 700 ఎ.ఇ.ఇ.లను రిక్రూట్ చేయడానికి ఉత్తర్వులను కూడా జారీ చేయడమైనది. నీటి పారుదల శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుందని, ఎందుకంటే, a happy employee is a better employee, his productivity will be better. An un-happy employee is always counter productive. అదే విధంగా గత రెండు దశాబ్ధాల కాలంగా అధికారులలో ఉన్న అసమానతలను, ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని దాదాపు 24 మంది సి.ఇ లకు ప్రమోషన్లు ఇవ్వడమే కాకుండా ఎస్.ఇ లకు కూడా ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందని, కొత్తగా రిక్రూట్‌మెంట్ చెసుకుని, అందరినీ ఉత్సాహపరిచే విధంగా ఈ ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ, అటవీ భూముల సేకరణ, కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల నుండి ఆమోదాలు, ప్రాజెక్టుల వివిధ అంశాలకు సంబంధించిన డిజైన్ల ఆమోదాలు, అవరోధాలు ఉన్నాయి. ల్యాండ్ అక్విజిషన్‌లో అనేక నిర్ణయాలను తీసుకున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. క్లియరెన్సుల విషయానికి వస్తే, క్లియరెన్సుల అనుమతిలో

ఆలస్యం అవుతున్నాయి. నా దగ్గరకు నిన్న ఒక ఫైల్ వచ్చింది. Assurance on the Floor of the House, మార్చి 30, 1995 నాడు .....

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఆనాటి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుకు 1995లో క్లియరెన్స్ తీసుకొస్తామని ఈ సభకు హామి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ఆలస్యం అయ్యింది. త్వరితగతిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, పథకాలు తదితర విషయాలను తెలియజెస్తున్నాను. ఇందులో వారు చేసింది మాత్రం ఏమి లేదు. అదే విధంగా ల్యాండ్ అక్విజిషన్‌లో పెద్ద మార్పు తీసుకొచ్చాము.

భూసేకరణను వేగవంతం చేయడానికి 5 స్పెషల్ కలెక్టర్ల కొత్త పోస్టులను, 44 భూసేకరణ యూనిట్లను మంజూరు చేయడమయింది. ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కలెక్టర్లను కోరడం జరిగింది. ప్రభుత్వం పేదలకు ఇచ్చే భూముల విషయంలో చర్యలు తీసుకొని ఈ ఆరు నెలల కాలంలో ఒక జి.ఒ ఇచ్చింది. ఏ విధంగా ప్రైవేట్ పట్టా భూములు తీసుకుంటున్నారో అదే విధంగా ఎక్స్‌గ్రేషియా ఇచ్చి త్వరితగతిన ల్యాండ్ అసెస్‌మెంట్ కంప్లీట్ చేయడానికి చర్య తీసుకున్నాము.

అటవీ భూముల సేకరణకు ఒక హద్దును నిర్ణయించుకొని, ప్రగతిని వేగవంతం చెయటానికి సంబంధిత సాగునీటి ప్రాజెక్టు అధికారులతో పర్యావరణ, అటవీ, సైన్సు, టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శితో పక్షం రోజులకు ఒక సారి సమీక్షలు నిర్వహించడం జరుగుతున్నది. వివిధ కేంద్ర ప్రభుత్వం శాఖల నుండి త్వరితంగా ఆమోదాలు పొందడానికి కొత్త ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిని నియమించడం జరిగింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలతో ధృడంగా సంభాషణలు జరిపి ఆమోదాలు పొందడానికి సాగునీటి శాఖలో కార్యదర్శి, ప్రాజెక్టు క్లియరెన్సుల నిమిత్తం ప్రత్యేకంగా ఐ.ఎ.ఎస్ అధికారిని నియమించడం జరిగింది. వివిధ ఏజెన్సీలు సమర్పించిన డిజైన్ల మంజూరుకు, ఆమోదాలను వెంటనే తెలియజేయడానికి నిపుణులైన డిజైను ఇంజనీర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేయడమయినది.

<u>నాణ్యత హామీ:</u>

లోగడ చేపట్టిన ప్రాజెక్టులన అనుభవాన్ని అనగా వెలిగోడు, మద్దిలేరు, కండలేరు ప్రాజెక్టుల నాణ్యత నాసిరకంగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని సాగునీటి ప్రాజెక్టుల పనులలో మంచి నాణ్యత ఉండే విధంగా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మూడవ పార్టీ నుండి నాణ్యత నియంత్రణ పొందాలని నిర్ణయించడం జరిగింది. ఆ ప్రకారంగా, ప్రఖ్యాత నాణ్యత నియంత్రణ, అస్సూరెన్స్ " కన్సెల్టెంట్ల నుండి టెండర్లను కోరడం జరిగింది. వాటి జాబితా రూపొందించడమవుతున్నది.

<u>విద్యుత్ రంగం</u>

గత ప్రభుత్వం హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ను పూర్తిగా అశ్రద్ధ చేసింది. కొత్తగా ఏ ప్రాజెక్టును చేపట్టలేదు. దుమ్ముగూడెం, సింగిరెడ్డిపల్లి, పోలవరం, ఇచ్చంపల్లి, పులిచింతల ప్రాజెక్టుల వద్ద జల విద్యుత్ ప్రాజెక్టులను మేము ఉద్దేశిస్తున్నాము. ఇవి అన్ని మొత్తం 2700 ఎం.డబ్ల్యు.విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. వివిధ ఎత్తిపోతల సాగునీటి పథకాలను నిర్వహించడానికి ఈ విద్యుత్

ఉపయోగపడుతుంది. ఈ సంవత్సరంలో సంబంధిత మంత్రులందరము కలసి హెచ్.ఎల్.సి కాలువలను పర్యవేక్షించడమే కాకుండా, తుంగభద్ర బోర్డు మీటింగ్‌లో పాల్గొనడం, కర్నాటక ముఖ్యమంత్రి గారితో, ఇరిగేషన్ శాఖా మంత్రులతో కలవడం, తదనుగుణంగా ఇరవై సంవత్సరాల నుండి పెండెంగ్‌లో ఉన్న జూరాల సెంటర్ విషయంలో టైం బౌండ్ విషయంగా మార్చుకొని, వాటిని పరిష్కారం చేస్తున్నాము.

<u>సాధించినవి:</u>

దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ప్రాజెక్టులకు పరిపాలకు మంజూరు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. ఎల్లంపల్లి, భీమా ఎత్తిపోతల పథకం, నెట్టంపాడు, కల్వకుర్తి, ఎ.ఎం.ఆర్.పి.డిస్ట్రిబ్యూటరీలు, గాలేరు నగరి సుజల స్రవంతి , హంద్రి నీవా, శ్రుజల స్రవంతి, తెలుగు గంగ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీలు, తోటపల్లి తారకరామ తీర్థసాగరం, పోలవరం ప్రాజెక్టు, వెలిగొండ ప్రాజెక్టు.

2. ఆరు నెలల కొద్దిపాటి సమయంలో వివిధ దీర్ఘకాలిక పెండింగు కేసులకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టుల పునరావాస, రీసెటెల్‌మెంట్ ప్యాకేజీలను పరిష్కరించడమయింది. అట్టి ప్రాజెక్టులు అన్నింటిలో దాదాపుగా పూర్తి రిజర్వాయరు స్థాయిలో ఇప్పుడు నీటిని నిల్వ చేసే స్థితిలో మనం ఉన్నాము.

3. నాబార్డు క్రింద నిజాంసాగరు కాలువలు, మైలవరం ఆధునీకరణ, కృష్ణా, గోదావరి, పెన్నార్ డెల్టా డ్రైనేజీ పథకాలలోని కొన్ని డ్రైన్‌లకు మరమ్మతులను మేం చేపడుతున్నాం.

4. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు చుట్టుప్రక్కల రాష్ట్రాలన్నింటితో మా ప్రభుత్వం సంప్రదింపులను కూడా ప్రారంభించింది.

ఎ. టిబిసి హెచ్‌ఎల్‌సికి నీటిని విడుదల చేయడాని ఆ కాలువలను ఆధుసనీకరించడానికి సంబంధించి నీటిని తీసుకోవడానికి మరియు ప్రియదర్శిని, జూరాల ప్రాజెక్టు, రొజోలిబండ మళ్లింపు పథకం పెండింగు అంశాలను పరిష్కరించేందుకు మేం నిరంతరం కర్నాటక రాష్ట్రంతో చర్చలు జరుపుతున్నాం.

బి. లెండి ప్రాజెక్టు పనులను త్వరగా చేపట్టడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో మేం సంప్రదిస్తున్నాం.

సి. పూణెలోని సి.డబ్ల్యు.పి.ఆర్.ఎస్.కు అప్పగించిన నమూనా అధ్యయనాలు ఇటీవలే పూర్తయినందున నేరడి బ్యారేజీ వంశధార స్టేజ్.2 నిర్మాణానికి ఒరిస్సా రాష్ట్రంతో మేం సంప్రదిస్తున్నాం.

5. ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు భూమి సేకరణ స్కాం పై విచారణ జరపడానికి జస్టిస్ సోమశేఖర కమీషన్‌ను మేము పునరుద్ధరించాం. దీనివల్ల అట్టి స్కాంలు తిరిగి పునరావృతం కావు.

6. టెండర్ ప్రీమియంను 5 శాతానికి తగ్గించడమయింది.

పై వ్యూహాలు, పరిపాలక చర్యలతో దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నింటితో పాటు క్రొత్త సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభింగచగలమనే విశ్వాసం ప్రభుత్వానికి ఉంది. అంతే కాకుండా స్థిరంగా నిరంతర పర్యవేక్షణ ద్వారా వాటిని రెండు నుండి అయిదు సంవత్సరాల లోపున పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నాము.

ఉ 11.40

అధ్యక్షా, ఈ ప్రాజెక్టులు పూర్తి చేసే సందర్భంలో రెండు, మూడు అంశాలు గుర్తుకు వస్తున్నాయి. ఇది చాలా వివాదాస్పదం చేయబడుతోంది. చాలా అడ్డంకులు కల్పించబడుతున్నాయి. నేను ఒక్కటే చెబుతున్నాను. మీరు చేసిన అభివృద్ధికి, అవినీతి ప్రభుత్వం మీద మేము అడ్డం రాలేదు. మీరు ఆలోచించిన, అవకాశం ఏర్పడిన అభివృద్ధికి మేము కొద్ది మార్పు చేశాము. మీరు చేసిన అభివృద్ధి ప్రోగ్రామ్ ఏదైతే ఉన్నదో రెండు అంశాలు మార్చాము. ఇది గమనించాలని కోరుతున్నాను. హైటెక్ ప్రపంచంచం, హైటెక్ రాష్ట్రం, హైటెక్ పరిపాలన దానిలో రెండు చేశాము. గత ప్రభుత్వం అభివృద్ధికి యూజర్ ఐ.డి పబ్లిసిటీ అనే మాట ఉండేది. అదే విధంగా పాస్‌వర్డ్ ఫార్ములా–1 అని ఉండేది. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం డా. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో యూజర్ ఐ.డి ఫార్మర్ అని పాస్‌వర్డ్ ఇరిగేషన్ అని చెప్పి మార్చాము. తద్వారా ఈ కార్యక్రమాలు చేపట్టాము అని తెలియజేస్తున్నాను.

ధన్యవాదాలు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సర్.

MR. SPEAKER: What is the clalrification you are seeking?

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, నిన్నటి నుంచి గొడవ జరుగుతోంది. ఇప్పుడు కూడా నాకు క్లారిఫికేషన్ కావాలి. ఇప్పుడు ఈ చర్చ ప్రాజెక్టుల మీద జరుగుతోందా? టెండర్స్ మీద జరుగుతోందా? టెండర్స్ మీద జరిగితే టెండర్స్‌కు సంబంధించి ఒక్క ముక్క మంత్రిగారు చెప్పలేదు. హైకోర్టు మూడు సార్లు జోక్యం చేసుకున్న విషయం చెప్పలేదు. ఎన్ని వేల కోట్ల రూపాయలకు టెండర్లు వేశారు? ఏ ఏ కంపెనీలకు ఇచ్చారు?

MR. SPEAKER: He has been very clear. He has clarified.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– టెండర్స్ మీద చర్చ ఉన్నదా, లేదా?

MR. SPEAKER: I will clalrify. పూర్తిగా క్లారిఫికేషన్ అయింది. సమగ్ర చర్చ చేయడానికి ఒప్పుకున్నారు. చర్చ స్టార్ట్ అవుతోంది. మినిస్టర్ గారి స్టేట్‌మెంట్ అయింది. దీనిపైన చర్చ ఉంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ఇండస్ట్రీస్ మీద ఒక్క ముక్క చెప్పలేదు.

డా. పొన్నాల లక్ష్మయ్య:– అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ ఇవ్వదలచుకున్నాను. ఈ ప్రభుత్వం చేపట్టిన విధివిధానాలు స్పష్టంగా ఈ సభలో చెప్పాము. ఈ విధానాలకు అనుగుణంగా టెండర్స్ ప్రక్రియ , ఇ.పి.సి సిస్టమ్ అదే విధంగా ప్రీ క్వాలిఫికేషన్ గురించి

మెన్షన్ చేశాము. దీని లోతుపాతులు, ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే తప్పనిసరిగా ప్రతి అంశం మీద ఈ ప్రభుత్వం స్పష్టీకరణ చేస్తుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా,

SRI K. RAMULU: Point of order Sir.

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏముంటుంది? I have told you. Every party will get opportunity. Under what rule? ప్రతి పార్టీకి అవకాశం ఇస్తాను.

SRI K. RAMULU: Under Rule 302. A point of order shall relate to the interpretation or enforcement of these rules of such articles of the Constitution as to regulate the business of the House and shall raise a question which is within the cognizance of the Speaker. Now, this relates to the Constitution. Today's Newspapers say.'' టికెట్ కావాలిగా - అందుకే పక్షపాతం '' స్పీకర్ మీద అభియోగాం సార్. Everybody took objection. It is a big heading. I feel ashamed of this.

MR. SPEAKER: Your point is taken. Please resume your seat. We are discussing an issue in the House. అన్నిరాజకీయ పార్టీలకు అవకాశం వస్తుంది. I request all the Hon'ble Members to send their names. Time has, also, to be maintained accordingly. I request the Members to keep time in view and discuss. I request Sri N. Chandrababu Naidu to begin discussion.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా,

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు ఇందులో భయపడవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీకి నెంబర్ ఉంది అని ఇక్కడ ఎంత అరచినా ఏమీ బాధ లేదు. బయటకు పోయి సమాధానం చెప్పుకునే పరిస్థితి రావాలి after this అని గుర్తు పెట్టుకోండి. అంత ఈజీనే అరవడం. ----

MR. SPEAKER: For a better understanding he has got a submission.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు ఎన్ని ఇంటర్‌ప్రెటేషన్స్ పెట్టారో, ఎంతమంది ఇంటర్‌ఫియర్ అవుతారో మీ ఇష్టం.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మిమ్ములను ఒక్కటే కోరుతున్నాను. మీరు మమ్ములను గమ్మున కూర్చోమంటే కూర్చుంటాము.

MR. SPEAKER: I am advising you. Please resume your seats. I have called Chandrababu Naidu garu. Please resume your seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇప్పుడే చూశారు మీరు. ఏమి సమాధానం చెప్పారో?

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు కొంతమంది తమ తమ స్థానాలను వదిలి ముందుకు వచ్చి'' స్పీచ్ స్టార్ట్ కాకుండానే సబ్మిషన్ ఏమిటి, నో నో, వెరీ అన్‌ఫేర్ అంటూ మాట్లాడసాగారు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు రాములు గారు ఏదైతే ప్రస్తావించారో –––

(అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats. I have called Chandrababu Naidu garu. అందరూ పోయి కూర్చోండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:– స్పీకర్ గారి పైన వచ్చిన దాని మీద వివరణ ఇవ్వాలి కదా?

ఉ11.50

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– వన్ సబ్మిషన్ సర్.

MR. SPEAKER : I have called a him, but he is not yielding. So, I will come back to you later. I have already taken with regard the same. So, I request all of you to kindly resume your seats.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:– పార్లమెంటరీ సంప్రదాయాలకు సంబంధించిన విషయం సర్. చాలా సీరియస్ విషయం.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ మీరంతా కూర్చోండి.

## లఘుచర్చ

## రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయుట గురించి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఏదైతే నిన్నటి నుంచి ఈ టెండర్స్ విషయంలో, ప్రభుత్వం ప్రాజెక్టులను మరుగున పెట్టి, టెండర్స్‌ని ఏవిధంగా అధిగమించాలి, స్కామ్‌ని ఏ విధంగా అధిగమించాలి అన్న ప్రయత్నం చేశారు. మూడు నెలల నుంచి రాష్ట్రం అంతా కూడా భారీ ఎత్తున న్యూస్ పేపర్స్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ కానీ పొలిటికల్ పార్టీస్ రానీ కడకు కాంగ్రెస్ పార్టీలో కూడా చాలామంది వారి నిరశన తెలియజేశారు. అలాంటి పరిస్థితులలో ఈ రోజు ఈ హౌస్‌లో మనం అంతా ––––

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి నో, నో అన్న కేకలు )

అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి. అన్ని ఎవిడెన్సెస్ ఉన్నాయి. అన్నీ మాట్లాడదాము. నిన్న బిజినెస్‌లో చూస్తే ఇంత విషయం జరిగితే ఈ విషయం పైన ప్రతిపక్షంగా మేము రెయిజ్ చేస్తాము అన్న భయంతో దానిని స్టాల్ చేయడానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు తెచ్చారు. నిన్న బి.ఏ.సి లో కూడా చాలా స్పష్టంగా చెప్పాము. టెండర్స్ వేరుగా, ఇరిగేష్ ప్రాజెక్టులు వేరుగా పెట్టమని అడిగాము. మిత్రులు ఇక్కడ ఉన్నారు. మిత్ర పక్షాలు ఉన్నారు. సిపిఐ, సిపిఎమ్ ఉన్నారు. వారు ఇప్పుడు అర్థం చేసుకుని ఉంటారు. వారి ఉద్దేశంలో

టెండర్స్ గురించి మాట్లాడడానికి ఇష్టం లేదు. ఇరిగేషన్‌లో ఏదో చేశాము అని ప్రాజెక్టుల విషయం మాట్లాడి ఈ టెండర్స్ విషయం ఎవాయిడ్ చేయాలని, అవినీతిని పూర్తిగా కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఉదయం కూడా రోశయ్య గారు మాట్లాడారు. మాకు ఫేస్ సేవింగ్ ఇస్తామని మాట్లాడారు. మాకు ఫేస్ సేవింగ్ కాదు మీరు ఇవ్వవలసింది, మీరు ప్రజానీకానికి ఇవ్వాలని ఈ అసెంబ్లీలో మిమ్ములను కోరుతున్నాను. ప్రజా సమస్యల కోసం మేము మార్నింగ్ ప్రస్తావించాము తప్ప మరొకటి కాదు. ఇప్పుడు మంత్రి గారు ఇచ్చిన సమాధానం తరువాత మీరు అందరూ ఏ విధంగా ఆలోచిస్తారో నాకు తెలియదు. కనీసం ఒక్క ముక్క కూడా ఇరిగేషన్ లో జరిగిన భారీ కుంభకోణం గురించి మాట్లాడలేదు. అంటే ఏ విధంగా మాట్లాడారో మనకు అర్థం కావడం లేదు. It is very clear indication. ఈ అసెంబ్లీలో దాచి పెట్టగలిగారు కానీ ఇక్కడ కావాలని ఎవాయిడ్ చేయగలిగారు కానీ రాష్ట్ర ప్రజానీకాన్ని దాచలేరు.

(అంతరాయం)

ఎవరైతే ఎక్కువగా అరుస్తున్నారో వారి జాతకాలు ఉన్నాయి. ఎన్ని కోట్లు తిన్నారో ఉన్నాయి. కొంచెం ఓపిక కావాలి. నేను సబ్జెక్ట్‌కు పోయే ముందు ఇరిగేషన్ విషయం ఒకసారి ఆలోచించాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఏదో ఇరిగేషన్‌కు పెద్దగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. మీరు చేసింది ఫౌండేషన్స్ వేయడం తప్ప ఏమీ లేదు. భూమి పూజలు తప్ప ఇంతవరకు మీరు చేసింది ఏమీ లేదు.

అధ్యక్షా, ఈరోజు ఒక పాలసీ ఎనౌన్స్ చేశారు. ఈ పాలసీలో చూస్తే 8 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో కంప్లీట్ చేస్తాము అన్నారు. అదే విధంగా 18 ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తాము అన్నారు. వంశధార స్టేజ్-2 కానీ తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కానీ, పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్ కానీ, సోమశిల ప్రాజెక్టు, తెలుగు గంగ ప్రాజెక్టు, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కానీ గుత్పా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కానీ రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాము అన్నారు. తోటపల్లి బ్యారేజ్, జంఝావతి, పులిచింతల, గుండ్లకమ్మ, రామతీర్థం లిఫ్ట ఇరిగేషన్, కెసి కెనాల్ మోడరనైజేషన్, గాలేరు-నగరి సుజల స్రవంతి, పెన్నా, అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, హంద్రీ నీవా, చిత్రావతి, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్-2, ఎస్ఆర్ఎస్‌పి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ అదే మాదిరిగా బీమా కల్వకుర్తి వెలిగొండ ప్రాజెక్టు నెట్టంపాడు - అధ్యక్షా, ఇవి కొత్తగా మీరు ఇన్నోవేట్ చేశారా? ఆరోజు మేము చేసిన ప్రాజెక్టులకు ఫౌండేషన్స్ వేశారు. అవి on going Projects. ఆ ప్రాజెక్టుల గురించి కూడా మీరు మాట్లాడారు. You go through records. ఏడు నెలల్లో సాధించలేనిది మీరు 6 గంటలలో ఏమి సాధించగలుగుతారు? ఆ రోజు మేము పోలవరం కాని, ఇచ్చంపల్లి కాని, దుమ్ముగూడెం , ఎల్లంపల్లి కాని మొత్తం కొన్నిట్లో డబ్బు ఖర్చు పెట్టాము. మీరు ఈ రోజు ఎక్కడా పనులు జరగలేదు అని మాట్లాడారు.

(అంతరాయం)

మీకు వినే ఓపికలేకపోతే ప్రజలే చూస్తారు. నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. నేను ఇంకొకటి మాట్లాడడం లేదు. It is on record. You go through on the records. కరీంనగర్ జిల్లా ఎమ్.ఎల్.ఏలు ఇక్కడ ఉన్నారు. మంత్రి సత్యనారాయణ రావు గారు ఉన్నారు. ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్-1 మొత్తం 1994 వరకు రు.950 కోట్లు ఖర్చు పెట్టి 3.50 లక్షల ఎకరాలకు నీరు తెచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం రు.1764 కోట్లు ఖర్చు పెట్టి 3 లక్షల ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చాము. 3 లక్షల ఎకరాలను స్టెబిలైజ్ చేశాము. కరీంనగర్ ఎమ్ఎల్ఏలు ఆత్మసాక్షిగా మాట్లాడవలసిన అవసరం ఉంది. Facts are facts. మనం ఈనాడు కావాలంటే పోయి చూసుకోవచ్చు. అదే విధంగా జూరాల ప్రాజెక్టు 1980 లో ప్రారంభం అయితే ----

(అంతరాయం)

మీరు తరువాత మాట్లాడుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- జూరాల ప్రాజెక్టు 1980 లో ప్రారంభం అయింది. ఇవ్వాళ వారు ఎవరికి చెప్పుకున్నా అబ్జెక్షన్ లేదు. వారు అందరూ మాట్లాడుకోవచ్చు.

(అంతరాయం)

ఎస్.ఆర్.ఎస్.పి మేము తీసుకువచ్చింది తప్ప మీకు మాట్లాడడానికి ఇక్కడ అర్హత లేదు.
మ.12.00

జూరాల ప్రాజెక్టును మీరు 1980లో ప్రారంభించి 1994వరకు రు. 180 కోట్లు ఖర్చు చేస్తే, రు. 395 కోట్లు ఖర్చు చేసి మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు యిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందని, ఆ విధంగా ముందుకు పోయామని తెలియజేసుకుంటున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

యస్ఆర్‌బిసి , కర్నూల్, దీనికోసం అంతకుమునుపు రు. 300 కోట్లు ఖర్చు చేస్తే , మేము రు. 900 కోట్లు ఖర్చు చేసి 60 వేల ఎకరాలకు నీరు యిచ్చాము. కెసి కెనాల్ మోడ్రైజేషన్ ప్రాజెక్ట్ కొరకు రు. 608 కోట్లు ఖర్చు చేశాము. తద్వారా 2 లక్షల 75 వేల ఎకరాలకు స్టెబిలైజేషన్ తీసుకువచ్చాము. ఎయంఆర్ ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ హయాంలో జీతాలు కూడా యివ్వలేని పరిస్థితిలో 1984 నుండి రు. 29 కోట్లు ఖర్చు చేస్తే , రు. 561 కోట్లు ఖర్చు చేసి నల్గొండలో నీరు తెచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా చాగలనాడును రు. 79 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశాము. సమయం లేదు కనుక నేను జిల్లాలవారీగా పోవడం లేదు. ఒక్క అదిలాబాదు విషయంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1995 వరకు రు. 46 కోట్లు ఖర్చు చేస్తే , రు. 190 కోట్లు తెలుగుదేశం హయాంలో ఖర్చు చేసి ప్రాజెక్టు పూర్తి చేశాము. రు. 282 కోట్ల పనులు జరుగుతున్నాయి. ఈవిధంగా చూసినట్లయితే రాష్ట్రంలో ఏవయితే యిరిగేషన్ ప్రాజెక్టులు వున్నాయో, ఆ యిరిగేషన్ ప్రాజెక్టులలో మేక్సిమం డబ్బు ఖర్చు చేశాము.

(ఇంటరప్షన్స్ )

మీరంతా చాలా హుషారుగా వున్నారు, కూర్చోండి. అధ్యక్షా, ఇంకా చాలా చరిత్ర వుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1999-2000 వరకు మొత్తం భారతదేశంలో అన్ని రాష్ట్రాలు కలిసి యిరిగేషన్ మీద ఖర్చు చేసింది రు. 77,953 కోట్లు.

(ఇంటరప్షన్స్)

1989-94 మధ్యకాలంలో , కాంగ్రెస్ హయాంలో రు. 2,379 కోట్లు ఖర్చు చేసి 1 లక్షా 57 వేల ఎకరాలకు మీరు నీరు యిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1995 నుండి 2004 వరకు మొత్తం రు. 10,392 కోట్ల 89 లక్షలు ఖర్చు చేశాము. తద్వారా 10 లక్షల 60 వేల ఎకరాల ఆయకట్టును అదనంగా తీసుకురాగలిగాము. మొత్తం మీద చూస్తే 29 లక్షల ఎకరాల ఆయకట్టును అదనంగా తెచ్చి రాష్ట్రంలో ముందుకు పోయాము తప్ప మరొకటి కాదని తెలియజేసుకుంటున్నాను. డబ్బు విషయంగా చూసినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో మొత్తం రు. 2325 కోట్లు ఖర్చు చేస్తే , తెలంగాణాలో రు. 4,556 కోట్లు ఖర్చు చేశాము.

రాయలసీమలో రు. 3510 కోట్లు ఖర్చు చేశాము అధ్యక్షా. ఆయకట్టు విషయంలో చూసినప్పుడు ఆంధ్రలో 3 లక్షల 54 వేల 899 ఎకరాల ఆయకట్టును తీసుకువచ్చాము. తెలంగాణాలో 12 లక్షల 81 వేల 751 ఎకరాల ఆయకట్టును తీసుకువచ్చాము. రాయలసీమలో 2 లక్షల 32 వేల 861 ఎకరాల అదనపు ఆయకట్టును తీసుకువచ్చాము . గ్యాప్ ఆయకట్ కాకుండా అదనంగా 10 లక్షల ఎకరాల ఆయకట్ తెచ్చాము. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఫౌండేషన్ వేసి వదిలిపెట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మొదటిదశ, శ్రీశైలం కుడి కాల్వ, వంశధార మొదటి దశ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, యివి కాకుండా వట్టివాగు మొదటిదశ, సాత్నాల, కౌలాసనాల, తాల్పేరు, వెంగళరాయసాగర్, ఆంధ్ర, బుగ్గవంక, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు, మడ్డువలస, పాల్వాయి పురుషోత్తమరెడ్డి ప్రాజెక్టు, ఎర్రకాలువ మొదలైనవాటికి వెంగళరావు గారు ఫౌండేషన్ వేస్తే , తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ ప్రాజెక్టులను పూర్తి చేసి ముందుకు పోయినాము. ఈరోజు మీరు ఏదో ఒకటి మాట్లాడవచ్చు. కానీ వాస్తవాలు వాస్తవాలే. These all are facts. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి భీమా ప్రాజెక్ట్, శ్రీరాంసాగర్ రెండవదశ, వరద కాలువలకు పర్మిషన్స్ తెచ్చాము. ఈ ప్రాజెక్టులన్నింటిని గ్రౌండ్ చేశాము. చాలావరకు డబ్బు పెట్టాము. కొన్ని పూర్తి చేశాము. కొన్ని జరుగుతున్నాయి. అధ్యక్షా, నాగార్జునసాగర్‌ను ఎప్పుడో మొదలుపెడితే ఇప్పుడు కూడా పనులు అవుతున్నాయి. ఇంకా పూర్తిగా టెయిల్ ఎండ్ ఏరియాలకు నీరు పోయే పరిస్థితి లేదు. వాస్తవాలు ఆ రకంగా వుంటే ఈరోజు ఏవో 26 ప్రాజెక్టులను మీరే యిన్నొవేట్ చేసినట్లు, మీరే తెచ్చినట్లు, మీరే పూర్తి చేస్తామన్నట్లు ఉపన్యాసాలు చేస్తున్నారు.

( ఇంటరప్షన్స్)

మీరు వచ్చి ఏడు నెలలైనా ఏమీ కాలేదు. మేము ఫౌండేషన్స్ వేస్తే మీరు భూమి పూజలు చేశారు. మేము ఫౌండేషన్స్ వేస్తే మరలా ఫౌండేషన్స్ వేశారు. అంతకంటే ఏమీలేదు మీరు సాధించింది. ఇది మీరు గుర్తుంచుకోవాలి. అధ్యక్షా, కొన్ని వాస్తవాలను ఈ హౌస్‌లో ఆలోచించాలి. ఈరోజు డబ్బు కేటాయించే విషయంలో కూడా 2 సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 5 సంవత్సరాల్లో 18 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు. బడ్జెట్‌లో కొంత డబ్బు ఖర్చుపెడతామని అన్నారు. ప్రాజెక్టుల ప్రయారిటైజేషన్ కూడా ఒక పద్ధతి ప్రకారం చేయలేదు. కెసి కెనాల్ ఆధునికీకరణ, ఎ. మాధవరెడ్డి ప్రాజెక్టు, జంఝావతి, చిత్రావతి, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రెండవ దశ, ఇవన్నీ ఐదేళ్లలో పూర్తి చేస్తామని అన్నారు. కానీ డబ్బు వుంటే రెండేళ్లలో పూర్తవుతాయి. ప్రయారిటీ సరిగా లేదు. గోదావరి లిఫ్ట్ యిరిగేషన్ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అన్నారు. లిఫ్ట్ యిరిగేషన్ ఎప్పటికి పూర్తి చేస్తారు? ఇప్పుడు మొదలుపెట్టి పూర్తి చేస్తారా? అది ఫేజ్ వన్. తెలంగాణాకు ఎక్కువగా గోదావరి నుండి లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా నీరు తీసుకురాగలము. ఇక్కడ ఎక్కువ నీరు లేదు. గోదావరి లిఫ్ట్ యిరిగేషన్, దేవాదుల లిఫ్ట్ యిరిగేషన్‌లకు ఎంత పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెడితే అంతగా ఫలితాలు వస్తాయి. ఆ విషయంలో క్లారిటీ వుందా అని అడుగుతున్నాను. అది కంప్లీట్ చేస్తారా అని అడుగుతున్నాను. పూర్తి స్థాయిలో ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తారా లేక టెండర్స్ పిలిచిన మేరకు పరిమితం అవుతారా అనేది చెప్పాలి. తెలుగుగంగకు రు.1200 కోట్లు కావలసి వుండగా రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పి రు. 200 కోట్లు మాత్రమే పెట్టారు. మీరంతా యిక్కడ అందరూ యాక్టివ్‌గా వున్నందువల్ల మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. వాస్తవాలను ఫీల్డ్‌లో చూడాలి. తాడిపూడి లిఫ్ట్ యిరిగేషన్‌కు రు. 355 కోట్లు అవసరం కాగా రు. 30 కోట్లు పెట్టారు. పుష్కర లిఫ్ట్ యిరిగేషన్‌కు రు. 344 కోట్లు అవసరమైతే రు. 44 కోట్లు ఖర్చుపెట్టారు. మరొక విషయం, ప్రాజెక్టులకు మీరు చెప్పే మాటలకు పొంతన లేదు. అదేవిధంగా మీరు చేసే పనులకు పూర్తిగా పొంతన లేని పరిస్థితి వస్తోంది. ఈ విషయం నేను మాట్లాడడం కాదు. కృష్ణా,గోదావరి నదులు వున్నాయి. ఈ రెండింటి నుండి మనం నీరు ఉపయోగించుకోవాలి. ఇవి మేజర్ రివర్స్. రాష్ట్ర ప్రజానీకాన్ని, వీరిని కూడా కోరుతున్నాను. ఇందులోని వాస్తవాలను సభ చర్చించాలి. కృష్ణా జలాలకు సంబంధించి బచావత్ అవార్డ్ 2000 సంవత్సరం నాటికి అయిపోయింది. రెన్యూ చేయడం కోసం ట్రిబ్యునల్‌ను కాన్స్టిట్యూట్ చేశారు. 811 టియంసి వాటర్ ఎలకేషన్ వుంది. సర్‌ప్లస్ వాటర్ ఎంతో తెలియదు. మనకు ఎలాట్ చేసిన వాటర్ కూడా రాని పరిస్థితి వుంది. వాస్తవాలు మరచిపోయి యిష్టప్రకారం మాట్లాడితే ప్రయోజనం లేదు. రాబోయే రోజుల్లో ప్రజలు అమాయకంగా

వుండరు. ఈ విషయం మనం గుర్తుంచుకోవాలి. అప్పర్ రైపేరియన్ ఏరియాస్ గురించి మనం ఆలోచిస్తే మహారాష్ట్ర, కర్నాటక వాళ్లు ప్రాజెక్టులు కట్టిన తరువాత మనకు వచ్చే నీరు దక్కుతుంది. ఈసంవత్సరం కృష్ణా డెల్టాకు రెండవ పంటకు నీరు యివ్వలేక పోయినాము. నాగార్జునసాగర్‌లో నీరు పెట్టుకొని కూడా ప్రభుత్వం నీరు యివ్వలేని పరిస్థితిలో వుందంటే దీన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. మీరు వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా చేయలేకపోతున్నారు. మరొక పక్క గోదావరి రివర్ వుంది. గోదావరి నదిలో 700 టియంసి నీరు మనకు ఎలకేట్ చేసినది వుంది. ఫ్లడ్ వాటర్ కూడా వుంది. రాష్ట్రం మొత్తం మీద 2764 టియంసి నీరు మనకు ఎవైలబుల్‌గా వుండే అవకాశం వుంది. అది మైనర్ యిరిగేషన్, మేజర్ యిరిగేషన్, మీడియం యిరిగేషన్, పంచాయతీరాజ్ యిరిగేషన్‌లో వస్తుంది. ఇప్పటికి 2000 టియంసి నీరు వాడుకుంటున్నాము. ఇంకా 700 టియంసి నీరు ఉపయోగించుకోవలసి వుంది. గోదావరిలో మనకు 1480 టియంసి నీరు యిచ్చారు. ఈ 1480 టియంసి నీటిలో 21 టియంసి వాటర్‌కు తప్ప, మిగతా వాటర్‌కు సంబంధించి ప్రాజెక్టుల వారీగా ఎలకేషన్ చేసుకున్నాము. కొన్ని ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు వున్నాయి. కొన్ని ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు వున్నాయి. కొన్ని కాంటెంప్లేటెడ్‌గా , కొన్ని వర్క్స్ స్టార్ట్ చేయండని తీసుకున్న ప్రాజెక్టులు వున్నాయి. ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులలో 708 టియంసి వాటర్, ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో 110 టియంసి వాటర్, కాంటెంప్లేటెడ్ ప్రాజెక్టులలో 599 టియంసి వాటర్ వుంది. ఇది కాకుండా ఫ్లడ్ వాటర్ వుంది. ఫ్లడ్ వాటర్ వచ్చినప్పుడు ఏవిధంగా ఉపయోగించాలనేది యింటర్ స్టేట్ ఎఫయిర్. ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందో లేదో తెలియదు గాని బచావత్ అవార్డ్ గాని, గోదావరి వాటర్ ట్రిబ్యునల్ గాని, ఈ రెండింటిని గురించి ఆలోచించవలసి వుంది.

**ము.12.10**

Sir, according to the Bachawat Award and Godavari Water Tribunal " Subject to the clearance of Polavaram by the Central Water Commission for an FRL MWL+150 ft., the State of Andhra Pradesh with the quantum of 80 tmc. and 75% dependability on Godavari Waters from Polavaram Project can be diverted into Krishna River above Vijayawada, discharged from Nagarjuna Sagar Project for Krishna Delta, thus enabling the use of the said 80 tmc. for projects upstream Nagarjuna Sagar. The State of Andhra Pradesh and Karnataka agrees that the said quantum of 80 tmc. shall be shared in the proportion of Andhra Pradesh 45 and Karnataka and Maharastra together 35." Sir, it is also agreed that if the diversion of 75% dependability as stated in Clause-A above exceeds, the State's quantity of 80 tmc due to diversion of Godavari Waters from the proposed Polavarm Project into Krishna River further diminishing the releases from Nagarjuna Sagar Project. In such a case, the quantity shall be shared between the three States in the same proportion as in Clause-B." అంటే అధ్యక్షా, ఇందులో స్పష్టంగా ఆలోచించవలసింది, ఈ యొక్క గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డు ఏదయితే ఉందో, మనం కనుక గోదావరి నుండి నీటిని కృష్ణా బేసిన్‌కు తీసుకుని వస్తామో, అందులో నుండి ఆటోమేటిక్‌గా, 45, 35 రేషియోలో కర్ణాటక, మహారాష్ట్రలకు నీరు పోతుంది. మీరు ఎంత ఎక్కువగా వాటర్ తెస్తే, అంత వాటర్ ఆ విధంగా వారికి పోయే పరిస్థితి ఉంది. అది కూడా అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్‌లో సిడబ్ల్యూసి మనకు క్లియరెన్స్ ఇచ్చిన మరుసటి రోజు నుండే వాళ్లు నీళ్లు వాడుకునే అవకాశం ఉంది. దానిని గురించి మీరు ఆలోచించారా అని అడుగుతున్నాను. ఎందుకంటే ప్రాజెక్టు కట్టకుండా దీనికి పోతున్నారు. మనం కట్టుకోవాలి కాని, ప్రాజెక్టు ముందు కట్టి దానికి పోతే బాగుంటుంది. దానిని ఆలోచించవలసిన అవసరం ఉంది......

(పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ నుండి అంతరాయం )

ఆయనకు రాష్ట్రం అవసరం లేదు. నేను ఎక్కువగా పోవడం లేదు, బ్రీఫ్‌గా చెపుతున్నాను.....

(అంతరాయం )

" In the event of the augmentation of waters to the river Krishna by the diversion of any other river, no State shall be debarred from claiming before any authority or Tribunal, even before the year 2000 that it is entitled to a greater share for the waters of the river Krishna on account of such augmentation or shall any State be debarred from disputing such claim. అంటే, ఈ రెండవ దాని ఉద్దేశ్యం, ఒకసారి గోదావరి నుండి నీళ్లు తెస్తే, 45,35 రేషియోలో పైన వాళ్లు నీటిని వాడుకునే అవకాశాం ఉంది. అదే మాదిరిగా 80 టిఎంసిలే కాకుండా, ఇంకా ఎక్కువ నీళ్లు తీసుకుని వస్తే, అందులో కూడా వాళ్లకు షేర్ వచ్చే అవకాశం ఉంది. దాని గురించి కృష్ణా బచావత్ అవార్డులో చాలా స్పష్టంగా ఉంది.

అధ్యక్షా, ఇక్కడ మనం ఆలోచించుకోవలసింది, ఈ రోజు మనం ఇక్కడ మాట్లాడుకుంటున్నాము, మేము ఎంత ఖర్చు పెట్టామో చెప్పాను. ఈ రోజు మంత్రిగారు కూడా చెపుతున్నారు. నిన్న, మొన్న జైరామ్ రమేష్ కూడా ఎఐబిపి నుండి 200 నుండి 300 కోట్ల రూ.లు కంటే ఎక్కువ రాదని చాలా స్పష్టంగా చెప్పారు. అంతే కాకుండా, ఇంకొక విషయం --నేను ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లు ఉన్నాను.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఈ రాష్ట్రంలో ఎన్.టి.రామారావుగారు ఏడేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ 15 సంవత్సరాల్లో అయిదేళ్లు మీరు, పన్నెండేళ్లు మేము అధికారంలో ఉన్నాము. ఇవ్వాళ రూల్ మార్చేశారేమో నాకు అయితే తెలియదు కాని, .......

(అంతరాయం )

వాళ్లు ఎంత ఇంపల్సివ్‌గా ఉన్నారో చెప్పలేకపోతున్నాను, అంత కోచింగ్ ఇచ్చినట్లుగా ఉన్నది.

నేను ఒకటే చెపుతున్నాను, డబ్బుల్ని మొబిలైజ్ చేయడంలో మీరు ఆలోచించుకోవాలి. ప్రాజెక్టులకు క్లియరెన్సు లేకపోతే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాని, ఎఐబిపి కాని, నాబార్డు కాని, బ్యాంకులు కాని, external agencies గాని ఇంతవరకు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వలేదు. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. వేటికయితే క్లియరెన్సులు ఉన్నాయో ఆ ప్రాజెక్టులకే మనకు ఫైనాన్స్ వచ్చింది. ఈ రోజున మనం తెలుగు గంగ కట్టినా, ఎస్.ఎల్.బి.సి. కట్టినా, అదే విధంగా ఇతర పెండింగ్ ప్రాజెక్టులు ఏవయితే ఉన్నాయో, వాటికి క్లియరెన్సు లేకుండా పోతే, మన డబ్బులతో వాటిని కట్టడం జరిగింది. కాబట్టి ఈ రోజున assured water ఉంటే తప్ప ఫైనాన్స్ చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. సిడబ్ల్యూసి క్లియరెన్స్ కావాలి, enviornmental clearance కావాలి, ప్లానింగ్ కమీషన్ అప్రూవల్ కావాలి. అప్పుడే ఇవన్నీ సాధ్యమయ్యే పరిస్థితి వస్తుంది. మీరు ఏడు నెలల నుండి చెపుతున్నారు, డబ్బులు వచ్చాయని. నేను అడుగుతున్నాను, మీరు ఎంత డబ్బు తీసుకుని వచ్చారు? నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు Life Insurance Corporation 1500 కోట్ల రూ.లను తక్కువ వడ్డీకి ఇస్తామంటే, అప్పుడు ఒప్పుకున్నాను. మీరు వచ్చిన తరువాత ఆ డబ్బులు తీసుకుని, మీరు ఇరిగేషన్‌కు డైవర్ట్ చేసుకున్నారు. అది తప్పు, ఎక్కడయినా సరే మీకు డబ్బు వచ్చిందా? మీరు తీసుకుని వచ్చారా అని అడుగుతున్నాను. వాళ్లు ఇస్తారు, నీళ్లు ఇస్తారు అని ఇంతవరకు చెపుతున్నారే తప్ప, ఒక్క పైసా కూడా తెచ్చిన పరిస్థితి లేదు. ఇంకొక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజున రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మేము పూర్తిగా సహకరిస్తామని మాట్లాడుతున్నాము. తెలుగుగంగ ప్రాజెక్టును కాని, హంద్రీ నీవా ప్రాజెక్టును కాని, గాలేరు-నగరి ప్రాజెక్టును కాని స్టార్ట్ చేసినపుడు, ఇదే రాజశేఖర్‌రెడ్డిగారు ఏ విధంగా మాట్లాడారు అంటే, ఎవరికి కావాలి సార్ సర్‌ప్లస్ వాటర్, మాకు assured water కావాలి, ఈ ప్రాజెక్టులు అవసరం లేదంటూ అనునిత్యం అడ్డుపడ్డారు. ..

(అంతరాయం )

Yes, it is on record. ఆ రోజున మీరు ఆ విధంగా మాట్లాడారు. మీరు అప్పుడు కనీసం ఆ మాట చెప్పకుండా ఉంటే, మహారాష్ట్ర, కర్ణాటక వాళ్లు అప్రమత్తంగా ఉండే వారు కాదు. ఎప్పుడయితే మీరు ఈ మాట చెప్పారో, మనం ఎక్కువ నీళ్లు వాడుకుంటున్నామని చెప్పి, వాళ్లు అప్పటి నుండి ప్రాజెక్టులు కట్టడం మొదలు పెట్టారు.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అది ఆలోచించుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇంకొక విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఎక్కడకు పోయినా, ఆల్మట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని మేము ప్రొటెస్టు చేయలేదంటున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టును కట్టినపుడు కర్ణాటకలో మీ గవర్నమెంటే ఉంది. నేను ఎప్పటికప్పుడు ఫైట్ చేస్తూ వచ్చాను. దేవేగౌడ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నేను డిఫర్ అయి, అవుట్‌సైడ్‌కు చెందిన ఇంజనీర్లతో అయిదు మంది సి.ఎం.లతో ఒక కమిటీని వేసి, ఆ రోజు మన ఆంధ్రప్రదేశ్‌కు ఫేవర్‌గా ఒక రిపోర్టు ఇప్పించాను. అధ్యక్షా, ఈ రోజున ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, కర్ణాటకలో కూడా మీ కాంగ్రెస్ గవర్నమెంటే వచ్చింది. తాగే దానికి నీళ్లు అయినా ఇవ్వమని అడిగితే, నీళ్లు ఇవ్వకపోతే, ఆ సి.ఎం.ను హైదరాబాద్ తీసుకుని వచ్చి సన్మానం చేసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే దక్కిందని నేను తెలియచేసుకుంటున్నాను....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అని నినాదాలిచ్చారు)

ఈ రోజున ఇక్కడ, కర్ణాటకలోనూ, మహారాష్ట్రలోనూ మీ ప్రభుత్వాలే ఉన్నాయి. కేంద్రంలోనూ మీ ప్రభుత్వమే ఉంది. కాబట్టి కృష్ణా బేసిన్‌లోకి మీరు ఎన్ని నీళ్లు తీసుకుని వస్తారు? ట్రిబ్యునల్ అవార్డు కంటే ఎక్కువగా నీళ్లు తెచ్చే ధైర్యం ఉంటే తెప్పించండి, ఆ తరువాత మాట్లాడండి అని నేను మనవి చేసుకుంటున్నాను. అంతే తప్ప ఈ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు.

అధ్యక్షా, నిన్న కూడా ఈ హౌజ్‌లో చూశారు. ఇప్పుడు కూడా మంత్రిగారు సమాధానం చెప్పారు. ఎవరయితే ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డు వస్తారో, వారు నరకానికి పోతారని. ఆయన చెప్పంది ఇంకొకటి ఉంది. ఎవరయితే ప్రాజెక్టుల పేర్లతో భోంచేస్తారో, వారు సీదా స్వర్గానికి వెళ్లిపోతారనుకుంటున్నారు. అది మీ ఉద్దేశ్యం అనుకొంటున్నాను. అందుకని మీరు చెప్పలేదు. ఆ పరిస్థితికి వచ్చారు. నేను తెలుగుదేశం పార్టీ తరఫున అడుగుతున్నాను మీరు కట్టే ప్రాజెక్టులను మేము ఎక్కడ అడ్డుకున్నాము? ఎక్కడ నిరశన తెలియచేశాము? నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫౌండేషన్లు వేసిన దగ్గరే తిరిగి మీరు ఫౌండేషన్లు వేసినా, టెండర్లు తిరిగి పిలిచినా, తిరిగి భూమి పూజలు చేసినా, మేమేమి మాట్లాడలేదు. మేము అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తే, మీరు వాటిని ఇనాగరేటు చేసుకుని, మళ్లీ మమ్మల్నే తిడితే, మేమేమి మాట్లాడలేదు. మీరే ఆ ప్రాజెక్టులు కట్టినట్లుగా మాట్లాడుతున్నారు. మేము మీతో సహకరిస్తామన్నాం. గాంధీ మార్గంలో సహకరిస్తామన్నాము....

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రమదానం చేస్తామన్నాం. ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు . మీ శ్రమదానం అవసరం లేదు, అవసరం అయితే నేను దొంగతనం చేసైనా డబ్బులు తెస్తాను అన్నారు. అంటే మీ ముఖ్యమంత్రి అట్లా మాట్లాడితే, మీరందరూ దొంగలుగా మారుతారా అని అడుగుతున్నాను. మీరందరూ దొంగలుగా మారి ఎవరిని లూటీ చేస్తారు, ఎక్కడ నుండి డబ్బులు తెస్తారు, ఎక్కడ ఖర్చు పెడతారు అని అడుగుతున్నాను. ...

(అంతరాయం )

అంటే దీనిని బట్టే అర్థం చేసుకోవాలి. ....

(అంతరాయం )

స్పీకర్ : ప్లీజ్ కన్‌క్లూడ్ ......... చాలా మంది సభ్యులు ఉన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఒక విషయం అధ్యక్షా. మీరు కూర్చోమంటే నేనేమి మాట్లాడకుండా కూర్చొంటాను. మేము అందుకే అడిగాము--టెండర్సు వేరుగా, ప్రాజెక్టులు వేరుగా పెట్టమని, కాని మీరు రెండూ కలుపుతామన్నారు, దానికి కూడా ఒప్పుకుని వచ్చాము. అయినా మీరు మమ్మల్ని మాట్లాడకుండా గమ్మున కూర్చోమనడం కరెక్టు కాదు. నాకు sufficient time కావాలి.

మ.12.20

నాకింకా గంటన్నర టైము పడుతుంది.

MR. SPEAKER : Kindly co-operate with the Chair. There are many other Members to speak on this issue.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఇది అందరికీ చాలా ఉపయోగపడేది. ఇదే హౌసులో షార్టు డిస్‌కషన్సు రెండు, మూడు గంటల సేపు మాట్లాడిన సందర్భాలున్నాయి. మీరు కూడా రికార్డులు చూడండి. మూడు గంటలు మాట్లాడేరు. నేను వీలైనంత త్వరగా పూర్తి చేస్తాను. మినిమం గంటన్నర టైము అవసరం. వాళ్లు డిస్టర్బు చేయకపోతే త్వరగా అవుతుంది. చేస్తే ఆ టైముని కూడా కలపండి.

అధ్యక్షా, ఇక్కడ కమ్యూనిస్టు పార్టీలు వారున్నారు. కాంగ్రెసేతర పార్టీల వారున్నారు. మిగిలిన వాళ్లున్నారు. కాంగ్రెసు పార్టీలో కూడా విజ్ఞులైన వారున్నారు. అందరినీ ఒకే గాటలో కట్టడం లేదు. ఆరవడం కాకుండా ఆలోచించండి. ఆలోచనా విధానానికి పదును పెట్టండి. నేను చెప్పే దానిలో వాస్తవాలు ఉంటే తీసుకోండి. వాస్తవాలు లేకపోతే మరిచిపొండి. బయట ప్రజలు నిర్ణయిస్తారు. నేను చెప్పేది, ఓపిగ్గా వినమని, కాంగ్రెసు పార్టీని, అందరిని, అదే మాదిరిగా మిత్ర పక్షాల వారినీ కూడా ఆలోచించమని కోరుతున్నాను. చాలా ఎవిడెన్సులు ఇస్తున్నాను.

(అంతరాయం)

కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి 6 నెల లయింది. సాగునీటి ప్రాజెక్టుల విషయం చూస్తున్నాము. ఇంత త్వరగా ఏ ప్రభుత్వమూ కూడా అప్రదిష్ట పాలయిందని అనుకోవడం లేదు. టోటల్‌గా అప్రదిష్ట పాలయ్యారు. దీనికి కారణం ఏమిటి? వాస్తవాలు ఏమిటి?

( 'హైకోర్టు తీర్పు ఇచ్చింది.' అని ట్రెజరీ బెంచీల నుంచి గౌరవ సభ్యు లొకరు అన్నారు.)

హైకోర్టు తీర్పిచ్చింది గవర్నమెంటుకి కాదు. కాంట్రాక్టర్లకి. ఆ తీర్పు మీకనుకుంటున్నారా? మీకు ఇవ్వలేదు. కాంట్రాక్టర్ల కిచ్చింది. మీరు కాంట్రాక్టర్లని సపోర్టు చేస్తారో, ప్రజలని సపోర్టు చేస్తారో ఆలోచించుకోండి. వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఈ ఇరిగేషను ప్రాజెక్టుల మీద మనం ఖర్చు చేసేటప్పుడు పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది. కాని ఆ పారదర్శకత ఎక్కడా లేదు. అందులో ప్రత్యక్షంగా ప్రభుత్వ అధినేతకి సంబంధాలున్నాయని సర్వత్రా అందరూ చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇది చాలా బాధాకరం.

( ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

MR. SPEAKER : If an allegation is to be made against a Member who is inside or outside the House, it should only be made after giving proper notice to the Chair. I also request the Members to show restraint while making allegations. If any allegation is made without giving proper notice, such an allegation would be expunged from records. Allegations made without proper notice will not go on record.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నేను అదే చెబుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకుల ఉపన్యాసానికి అడ్డు తగలడం కోసం కాదు. వారు అనుభవం కలిగిన వారు. ఒక అవినీతి ఆరోపణ నేరుగా ముఖ్యమంత్రి గారి మీద చేసేటప్పుడు ముందుగా నోటీసు ఇవ్వడం అనేది సంప్రదాయంగా ఉంది. లేకపోతే మీరు అవకాశం ఇచ్చారు కాబట్టి ముఖ్యమంత్రి గారు అవినీతిపరుడని చెప్పడం సబబా? ఇది సంప్రదాయమా? మీకు నోటీసు ఇచ్చారా? నోటీసు ఇవ్వకుండా ఇటువంటి ఆరోపణ చేయడం, దయచేసి మంచి పద్ధతి కాదు. మీకున్న అనుభవంతో మీరు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. ప్రతిపక్ష నాయకులు వినాలి. మీరు చేసిన ఆరోపణ నోటీసు ఇవ్వకుండా చేశారు. ఆరోపణ ఉపసంహరించుకుంటే గౌరవప్రదంగా ఉంటుంది. ఆరోపణ చేస్తే సంప్రదాయబద్ధంగా చేయండి. మాకు అభ్యంతరం లేదు. మీరు చేసే ఆరోపణలకు సమాధానం చెప్పడానికి మేము తయారుగా ఉన్నాం.

మీరేదైనా ఫిగర్సు ఇచ్చేటప్పుడు వాటికి ఆధారం ఉండాలి. దయచేసి గుర్తుంచుకోండి. 10 లక్షల ఎకరాల భూమిని అదనంగా నేను సాగులోకి తీసుకువచ్చానని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఎకనామిక్ సర్వే రిపోర్టు 2002-03, మీరు ప్రజెంట్ చేసిన రిపోర్టే. దీనిలో మీరిచ్చిన డాటా ఇది.

( అంతరాయం)

ఏం మాట్లాడుతున్నారు? ఎందుకు ఉలిక్కి పడుతున్నారు? నా స్వంత కవిత్వం కాదు. చంద్రబాబు నాయుడు గారిలాగా స్వంత మాటలు కాదు, సత్యదూరమైన మాటలు కాదు. మీ పబ్లికేషనే చదివి వినిపిస్తున్నాను. 1994-95లో కెనాల్ ఇరిగేషన్ క్రింద 21 లక్షల 84 వేల హెక్టార్ల భూమి సాగులో ఉంటే, 2001-02 వచ్చేసరికి 20 లక్షల 89 వేలకు పడిపోయి, మైనస్ 95 అని మీరిచ్చారు.

**( ఈ దశలో శ్రీ కె. రోశయ్య తమ సీటు నుంచి ప్రతిపక్షనాయకుడి సీటు వరకూ వెళ్లి, గౌ. ప్రతిపక్షనాయకుడికి పుస్తకంలో తాను చదివి వినిపించిన భాగాన్ని చూపించి, ఆ పుస్తకాన్ని వారికి ఇచ్చి, తిరిగి తన సీటు వద్దకు వచ్చికూర్చున్నారు. )**

**( సభ అంతా నవ్వులతో నిండిపోయింది.)**

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఏదైనా పేపరు ఇవ్వాలంటే సభాధ్యక్షుని ద్వారా ఇవ్వాలి కదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అది రూలింగు కదా? నేను మిమ్మల్ని అడుగుతున్నాను. చాలా ప్రాంప్ట్‌గా రూలింగ్ ఇచ్చారు. చాలా సంతోషం. We will abide by your ruling. But, మీ సమక్షంలో ఒక మంత్రి గారు నేరుగా వచ్చి పుస్తకం ఇచ్చారు. ఇలా నేరుగా రావడానికి లేదు. ఇది సభా సంప్రదాయమా? ఎందుకు దీనికి రూలింగ్ ఇవ్వలేకపోయారు మీరు?

MR. SPEAKER : Yes, I will give a ruling on this. If any Member or Minister wants to pass on information to another Member, such information should only be rou ted through the Chair to the concerned Member.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను వారికి సమాచారం అందించాలనే ఉద్దేశంతోనే వెళ్లాను. అది తప్పు అయితే మీ ద్వారా పంపించనందుకు విచారం వ్యక్తం చేస్తున్నాను. ఇకపైన అలా పంపను. కాగితాలు తీసుకువెళ్లి, ఆ అంకెలు మీరు పబ్లిష్ చేసినవే అంటే వారికి అర్థమై రిప్లయి చేస్తారని ఇచ్చాను. అది తప్పని, మీ ద్వారానే రావాలంటే మీరు పంపించండి. మళ్లీ మీ ద్వారా పంపిస్తాను.

MR. SPEAKER : :Let us confine to the business.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఈ విధంగా చాలా విషయాలు జరిగేయి కాబట్టి, నేను కూడా రిఫరెన్సులు చెప్పాను. మీరు చెప్పారు కాబట్టి, ఇప్పుడు నోటీసు పంపించి, మళ్లీ ఎవరు అవినీతిపరులో చెబుతాను.
మ . 12 . 30

అధ్యక్షా, రోశయ్యగారు ఎంత హుషారుగా వచ్చారంటే, ఏదో ఐపోయింది, ఏదో చెప్పారు పెద్దగా స్కోర్ చేశారని పరిగెత్తుకుని వచ్చారు . మామూలుగా అయితే ఎప్పటికప్పుడు season wise productivity of selected crops, source wise acres irrigated of that area - అంటే ఒకసారి కరువు వుంటే తక్కువ ఇరిగేట్ చేస్తాము . కరువు లేకుండా నీళ్లు వస్తే ఎక్కువ ఇరిగేట్ చేస్తాము . 2002 –2003 లో తీవ్రమైన కరువు ఉంది . కాబట్టి net area ఇరిగేషన్ తగ్గింది . ఇది ఫ్యాక్ట్ . దీనిని పెట్టుకుని ఏదో మాట్లాడడం కరక్టు కాదు . ఇవన్నీ గత 5, 6 సంవత్సరాలుగా కరువు కొన్ని కొన్ని సంవత్సరాలు తగ్గుతుంది, కొన్ని సంవత్సరాలు పెరుగుతుంది . నేను ఒకటే అడుగుతున్నాను . ప్రాజెక్టు వారీగా, కెనాల్ వారీగా నేరుగా మీ ద్వారా వారికి పంపుతాను వాళ్లు ఎక్కడ వైరిఫై చేసుకోవాలో అక్కడ చేసుకోమనండి . ఏదైతే ఏరియా క్రాప్ స్టెబిలైజ్‌కు కొత్తగా ఆయకట్టుకు వచ్చిందో ఇప్పుడే మరో 5 నిముషాలలో స్పీచ్ ముగిసిన తరువాత స్పీకర్‌గారి ద్వారా పంపుతాను . ప్రాజెక్ట్ వైజ్ ఏ విధంగా వైరిఫై చేస్తారో చేయండి . ఇంకా ఇంటర్‌వీన్ కావడం మంచిది కాదు . మీడియాలో మొత్తం వచ్చింది . ఏ మీడియా అంటే మీ ఎంపి గిరీష్ సంఘి గారి మీడియాలో కూడా వచ్చింది . అందరూ స్టేట్‌మెంట్ ఇచ్చారు . కనీసం మిత్రపక్షాలు టిఆర్ఎస్, సిపి ఐ, సిపిఎం, స్వపక్షం వారు అంతా దీంట్లో అవకతవకలు జరిగాయని చెప్పారు . ఇది ఒకసారి మీరు వినాలి . ప్రభుత్వానికి గల పరిమితి, సాధన సంపత్తులను దృష్టిలో ఉంచుకుని ఇన్ని ప్రాజెక్టులను ప్రాజెక్టులను అవలీలగా పూర్తిచేయడం సాధ్యమా అనే ప్రశ్న తప్పక తలెత్తుతుంది . కన్నుమూసి తెరిచేలోగా ఒక్కొక్క ప్రాజెక్టుకు భూమిపూజ చేస్తూ, కొన్ని నదుల ప్యాకేజి పనులకు టెండర్లు పిలుస్తూ సాగిపోతున్న ఈ క్రతువు సవ్యంగా పూర్తి అవుతుందా అ నే అనుమానం సహజంగా అందరికీ కలుగుతుంది .

( అంతరాయం )

డెఫినిట్‌గా కోట్ చేయవచ్చు . అది రూల్, ట్రేడిషన్, ఇది ఎడిటోరియల్, డెఫినిట్‌గా రిఫరెన్స్ ఇవ్వవచ్చు . ఇవ్వకూడదు అంటే మీరేమీ నన్ను ............

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, పేపర్లో వచ్చిన స్టేట్‌మెంట్ చదివి వినిపించవచ్చా ? న్యూస్‌పేపర్లో రోజూ వస్తూ ఉంటాయి . I want a ruling from the chair about reading newspapers in the House.

MR. SPEAKER: As far as the issue of making reference that has come up in the newspapers…

{Interruptions}

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను మొత్తం చదవడం లేదు . రిఫర్ చేస్తున్నాను . టెండర్ల వడ్డనపై వెల్లువెత్తుతున్న విమర్శల గురించి చెప్పుకోవలసిన పనే లేదు . వాటిని పొందిన కొన్ని కంట్రాక్టు సంస్థల యోగ్యత వివాదాస్పదమైంది . పారదర్శకత మొదట బలికావడం బాధాకరం . ప్రీ క్వాలిఫైడ్ బిడ్డింగ్ పేరిట 9 సంస్థలను ఎంపికచేసి ముఖ్యమైన పనులు వాటికి కట్టబెట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది . కంట్రాక్టులు పొందిన కొన్ని బడా కంట్రాక్టు సంస్థలు తాము పొందిన పనులు సగం కిమ్మత్తుకే సబ్ కంట్రాక్టుకు ఇచ్చి ఆ తేడా సొమ్ము జేబులో వేసుకుని చేతులు దులుపుకున్నారని వినిపిస్తుంది . అస్మదీయ బడా కంట్రాక్టర్లకు మేలు చేయడానికి అనువుగా ప్రభుత్వం నియమ నిబంధనలు మారుస్తున్నారంటూ వచ్చిన నింద మంచిది కాదు . భవిష్యత్తులో రాజకీయ పరంగా అపరిమిత మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది . ఒక్కుమ్మడిగా, ఇన్ని ప్రాజెక్టులు చేపట్టి ఐదేండ్లలో పూర్తి చేయాలని అనడం వింతగా అనిపిస్తుంది . నేను కాదు మీ ఎంపికి అనిపిస్తున్నది . మీ పేరిటి వెలువడుతున్న నిర్ణయాలలో చిత్తశుద్ధి, నిజాయితీ లోపించిందనే అపఖ్యాతికి ఇప్పటికే అంకురార్పణ జరిగింది . ఈ ప్రాజక్టుల పరంపరలో అరచేతిలో వైకుంఠం చూపించి దళారుల ఇంట బంగారుపంట పండించడంతో సరిపెట్టుకుంటే సెల్ఫ్‌గోల్ కొట్టుకునే పరిస్థితి అవుతుంది . మీ రాజకీయ భవిష్యత్తు బలి కావడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి నూకలు చెల్లే ప్రమాదం దాపురిస్తుంది ముఖ్యమంత్రీజీ, ఆలోచించమని మీ ఎంపి మాట్లాడారు. ఇంకొకవైపు చూస్తే , ఇంకొక ఆర్టికల్‌లో , ఎదురుగా ఉన్నది గోడో, ద్వారమో గమనించకుండా మయసభలో దుర్యోధనుడి మాదిరిగా దూసుకుపోతే తల బొప్పి కడుతుందనే విషయం ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి ఇప్పటకే బోధపడి ఉంటుంది . ప్రాజెక్టుల నిర్మాణం వాయువేగ మనో వేగంతో పూర్తిచేయాలనే ఆలోచనతో ఆరాటపడుతున్నారు . చూసుకోకుండా పరుగెత్తడం వలన కాలువిరిగి చతికిల పడే పరిస్థితి వచ్చింది . పులిచింతలపై తీర్పు అనుమతి లేని ప్రాజెక్టు గాజు తలుపుగా గుర్తించాలి . కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కాబట్టి తగిన వత్తిడి తెచ్చి అనుమతి సంపాదించి చేపట్టాలి . సరైన ఎస్టిమేట్స్ లేకుండా టెండర్లు పిలిచారనే ఆరోపణ . ఆయా కంట్రాక్టు సంస్థలు, ఇరిగేషన్ శాఖ అధికారులు కుమ్మక్కై ఉజ్జాయింపు ఎస్టిమేట్స్‌తో కుదించారని మరొక ఆరోపణ . నేను మొత్తం చదవడంలేదు . రు 46 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి 30 ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పుడు అంతటి భారీ ప్రజాధనాన్ని ఎంత జాగ్రత్తగా నిర్వహించాలనేది చెప్పనవసరం లేదు . ప్రతి విషయం తగిన శ్రద్ధ తీసుకోవాలి . ఉన్నత ప్రమాణాలను మీరు పాటిస్తే రు 10 వేల కోట్ల విత్తం ఆదా కాగలదని నిపుణులు భావిస్తున్నారు . రు 46 వేల కోట్లలో రు 10 వేల కోట్లు ఆదా అవుతుందని మీ ఎంపి ఎడిటోరియల్‌లో రాస్తే మీరు ఆలోచించరా అని అడుగుతున్నాను . ఆలోచించే పరిస్థితిలో లేరని తెలియజేస్తున్నాను . ఇదే కాకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద కాలువ కు సంబంధించి ఒకటవ క్యాటగరీలో కిలోమీటరు అంచనావ్యయం రు 13 కోట్లు కాగా, రెండవ క్యాటగరీలో అదే పనికి రు 8 కోట్లు, గత ప్రభుత్వం రు 4 కోట్లు నిర్ధారణ చేయడం జరిగింది . ఇది చాలా క్లియర్‌గా చెప్పారు . క్యాటగరీ 1 కు రు 13 కోట్లు, 2 కు రు 8 కోట్లు, తెలుగుదేశం ప్రభుత్వం అదే పనికి రు 4 కోట్లు చేశారని ఎడిటోరియల్‌లో వచ్చింది . ఈ రోజు డిపిసి విధానం స్వచ్ఛత మీద దట్టంగా అనుమానాలు అల్లుకున్నాయి . దేవాదుల ప్రాజెక్టు ఇది ఒక టెక్నికల్‌గా స్పెషలైజ్డు ప్రాజెక్టు , దేవాదుల పనులు, ఎత్తిపోతల విషయంలో ఇటువంటి అవసరం ఏర్పడవచ్చు గానీ మామూలు నీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ఇది తలెత్తుతుంది . ఇపిల ఆసరాతో దోచి పెట్టడానికి అనే అభిప్రాయం సహజంగా అందరికీ కలుగుతుంది . ముఖ్యమంత్రిజీ,

ఇంతవరకు జరిగిన అవకతవకలు  పునరావృతం కాకుండా  చేసుకోవడం ద్వారా  మీ నిజాయితీ, నిబద్ధత  ఇప్పుడయినా ఆలోచించమనే అభిప్రాయం .  ఇంకొక వైపు చూస్తే ఈనాడు దినపత్రికలో .......

SRI GADE VENKAT REDDY(Bapatla): I am on a point of order.

MR. SPEAKER: What is your point of order?

SRI GADE VENKAT REDDY: Speaker sir, in view of the judgement given by the High Court very recently that tenders finalized by the Government are valid and they could be continued, the credibility of the newspaper quoting has no relevance. There is no credibility for the editorials made by the newspaper. That is my objection. You have to give a ruling because the matter has been completed and already over.

మ.12.40

( అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః  అధ్యక్షా, నేను ఇవన్నీ ఎందుకు రిఫర్ చేస్తున్నానంటే మీడియా ఎప్పుడూ వాస్తవాలు చెబుతూ వుంటారు.  ఆ విధంగా మీడియా చెప్పినపుడు వాటిని కరెక్ట్ చేసుకునే అవకాశం వుంటుంది.  కాని కనీసం కరెక్ట్ చేసుకునే పరిస్థితి లేదు.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

నేను జడ్జిమెంట్ కోట్ చేస్తున్నాను, ప్రొసీజర్ కోట్ చేస్తున్నాను, మీరు చేసిందీ చెబుతున్నాను, వాస్తవాలు చెబుతున్నాను, అన్నీ వస్తాయి.  మీరు కూడా ఆలోచించిండి.  తప్పులు, అవాస్తవాలు వుంటే ఒదిలిపెట్టండి.  వాస్తవాలను గురించి ఆలోచించండి.

( శ్రీ గాదె వెంకటరెడ్డిచే అంతరాయం )

వెంకటరెడ్డిగారూ, మీలాంటి విజ్ఞులు 'లా'ని గురించే కాకుండా మిగిలినవాటిని గురించి కూడా ఆలోచించండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః  సర్, ఆయన ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకు తెలియాలి కదా, ఒక్క అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః  ఐ యామ్ నాట్ ఈల్డింగ్.

మిస్టర్ స్పీకర్ ః  ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ వైపు చూస్తూ) ఆయన స్పీచ్‌ను కంప్లీట్ చేస్తున్నారు.  Let him complete now. He is concluding now. It is almost one hour.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః  నాకు వన్ అవర్ పైనే పడుతుంది.

MR. SPEAKER: You have to complete within the time allotted.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః  సర్, వాళ్లు మాటిమాటికీ డిస్టర్బ్ చేస్తున్నారు.

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః సర్, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒక్క విషయం క్లారిఫై చేయాలి. టెండర్ల మీద చర్చ జరగాలని 2 రోజులు గట్టిగా పట్టు పట్టారు. ప్రాజక్ట్ల అంశాన్ని అందులో కలపకూడదన్నారు. అందుకు ప్రజాధనం ఎంత దుర్వినియోగం చేసారో చూడండి. నిమిషానికి సుమారు రు.8000 ఖర్చవుతోంది. ఆ తరువాత గంటసేపు మాట్లాడారు. గంటసేపు మాట్లాడి గౌరవ ప్రతిపక్ష నాయకులు ఏమి చెప్పారంటే 'మీరు ఏమీ చేయలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేద'ని చెప్పారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టనపుడు రు.2,700 కోట్లు ఎట్లా దుర్వినియోగమైందని చెప్పారు ?

ఇంకొక విషయం నేను ఏమి ఎక్స్‌పెక్ట్ చేసానంటే, గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారికి సుమారు తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం వుంది. ఆ అనుభవంతో మా పరిపాలనలో మేము ఫలానా విధానాలను అవలంభించాము, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత అటువంటి విధానాలు అవలంభించకపోవడం వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు నష్టం వచ్చిందని చెబుతారేమో అనుకున్నాను. ఆ విధంగా చెబితే ఈ రాష్ట్ర ప్రజలకు అర్థమై వుండేది. కాని అట్లా చెప్పకుండా, చాలా చీప్‌గా, ఏదో కొత్తగా వచ్చిన శాసన సభ్యుడిలాగ పత్రికలలో వచ్చిన విషయాలను గురించి ప్రస్తావిస్తున్నారు. What is the credibility of the Leader of the Opposition in this House? టెండర్ల మీద చర్చ చేస్తామని చెప్పి పత్రికలలో వచ్చిన విషయాలను చదివి వినిపించడానికి సభా సమయాన్ని వృధా చేసారు.

మరి మీ శాసన సభ్యులు చేసిన ఆరోపణల గురించి కూడా ఇందులో వ్రాసారు. దానిని మీరు అంగీకరిస్తారా ? '' తమ బండారం బయట పడుతుందనే టెండర్లపై చర్చకు సర్కార్ వెనుకంజ – చంద్రబాబు '' '' మా వాళ్ల పద్ధతి బాగోలేదు, మా గవర్నమెంట్‌లో మేము ప్రాజక్ట్లను కట్టలేదు, వాళ్లు కడతామంటే అడ్డం పడేలా ప్రవర్తించడం కరెక్ట్ కాదు ''

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

'' ఆ మాటలు అన్నది ఎవరో కాదు, సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసన సభ్యుడు ఎస్.వి.సుబ్బారెడ్డి గారు. సాగునీటి ప్రాజక్ట్ల టెండర్ల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయి, దానిపైన చర్చించాలని మంగళవారం నాడు శాసన సభా సమావేశాలలో తెలుగుదేశం పార్టీ పట్టుపట్టిన సంగతి తెలిసిందే. టెండర్లలో జరిగిన అక్రమాలపై పార్టీ ఈ విధమైన వైఖరితో వుండడాన్ని ఎస్.వి.సుబ్బారెడ్డి తప్పు పట్టారు.'' Do you accept it?

MR. SPEAKER: Minister garu, you have made your point. Please take your seat.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి (పత్తికొండ)ః సర్, నా పేరు తీసారు. నాకు అవకాశం ఇవ్వండి

MR. SPEAKER: A mention has been made, which was quoted in the newspaper. We are very clear about the procedure.

( అంతరాయం )

నేను ముందే చెప్పాను, ఎవరైనా మాట్లాడేటపుడు రిస్ట్రెయిన్‌గా వుండండని. Now, come to the subject.

( తిరిగి అంతరాయం )

న్యూస్ పేపర్లో వచ్చిన వార్తల గురించి చర్చ చేస్తానంటే ఎట్లా ? మీరు అటు వైపూ నుంచీ, ఇటు వైపు నుంచీ ఎలిగేషన్స్ చేసుకుంటూ పోతే ఎట్లా ? మీరు సబ్జక్ట్‌లోకి రండి. సబ్జక్ట్ డీవియేట్ అయిపోతోంది. The entire subject is getting deviated. We have to come to the subject. When the subject is getting deviated, it is my duty to guide the House.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి : అధ్యక్షా, ప్రాజక్ట్‌లలో జరుగుతున్న అవినీతిని నేను ఎక్కడా ప్రోత్సహించలేదు. అవినీతిని మనం కంట్రోల్ చేయాలి, అవినీతి మీద మనం పోరాటం చేయాలని చెప్పాను. ప్రాజక్ట్‌లను అడ్డుకోవడం తప్పని చెప్పాను. ప్రాజక్ట్‌లు ప్రజలకు అవసరం కాబట్టి ప్రాజక్ట్‌ల జోలికి మనం పోకూడదని అన్నాను తప్ప, ప్రాజక్ట్‌లు వద్దని మేము చెప్పడం లేదు. అది మా తెలుగుదేశం పార్టీ పాలసీ కాదు, సిద్ధాంతమూ కాదు. అవినీతి మీద మనం పోరాటం చేయాలని చెప్పాను. అవినీతి మీద పోరాటం చేస్తున్నారు మా చంద్రబాబు నాయుడు గారు. ప్రాజక్ట్‌లు వద్దని నేను ఎక్కడా చెప్పలేదు.

MR. SPEAKER: Let us close the issue. The subject is getting deviated. It is already 12.50 p.m. Now, I will close the issue.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సర్, ఎస్.వి.సుబ్బారెడ్డి గారు ఏమన్నారో, ఇందులో క్లియర్‌గా వ్రాసి వుంది. ఆయనేమో అది పొరపాటని అన్నారు. అట్లా అయితే చంద్రబాబు నాయుడుగారు చదివింది మాత్రం కరెక్ట్ ఎట్లా అవుతుంది ? ఈ స్టేట్‌మెంట్‌ను ఎస్.వి.సుబ్బారెడ్డిగారు డెనై చేసినపుడు చంద్రబాబు నాయుడుగారు చెప్పింది ఎట్లా కరెక్టవుతుంది ? అది కూడా తప్పవవచ్చు. ఇవి చాలా వున్నాయి. A leading Tehelca report has come in the newspaper. ఇది తెహెల్కా రిపోర్ట్, పేపర్లో వచ్చింది. ఇది సత్యమా ? మీ ద్వారా నేను చంద్రబాబు నాయుడుగారిని అడుగుతున్నాను. టైమ్స్ ఆఫ్ ఇండియాలో రు.2000 కోట్ల ఆస్థుల గురించి వచ్చింది. అది వాస్తవమా అనేది చెప్పండి. Let him clarify.

MR. SPEAKER: I will clarify to the House. The procedures are very clear. You are seeking clarifications.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మ.12.50

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి: చంద్రబాబునాయుడుగారు చదివారు. ఒక న్యూస్ పేపర్ ఎడిటోరియల్ ఎవరు వ్రాస్తారు? సభ్యులు మాట్లాడినది, ఎడిటోరియల్ డిఫరెంట్. చీఫ్ విప్‌గారికి అది తెలియకపోతే ఎలా? అందులో రు.10,000 కోట్లు ఆదా చేయాలని చెప్పారు. ఇన్ని అబద్దాలు ఎలా?

SPEAKER: Let me set the records straight. The procedure is very clear if you go through Page No.918 of Kaul and Shakdher. For the convenience of the Members, I am reading it once again:

"A Member has to careful while making an allegation. He has to satisfy himself that the source is reliable and allegation is based on facts. In efect he is required to make prima facie investigation into the matter before he writes to the Speaker or the Minister and more so before he speaks in the House. A notice relating to an allegation based on news paper reports is not allowed unless the Member tabling it gives Speaker substantial proof that the allegation has some factual basis."

Therefore, let us be more restraint while making allegations. You should be convinced yourself before you make any allegation and raise it in the House. అందుకే మొదలు చెప్పాను. ఇప్పుడు చాలా సమయం

అయింది. నేను చంద్రబాబునాయుడుగారిని పిలుస్తాను. This is the procedure. సభ్యుల కన్వీనియన్స్ కోసం రూల్స్ అండ్ ప్రొసీడ్జర్స్ ఎలా ఉన్నాయో నేను చదివాను. అందరూ మీ మీ స్థానాలలో కూర్చోండి. It is not meant for any particular Member. This is the procedure that should be followed by all the Members of the House.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః చదివినప్పుడు రికార్డ్‌లోకి.......

( అంతరాయం )

SPEAKER: I have made it very clear. Any allegations made without proper notice will not go into record. The rules are very clear on that. Chandhrababu Naidu garu it is almost one hour.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మీరు రిమైండ్ చేస్తున్నారు. చాలా సంతోషం.

SPEAKER: As a Speaker I have to.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మేము కూడా మీకు అపీల్ చేసుకోవాలి. ఒకసారి రికార్డ్ చూసుకోమనండి. ఎంత మాట్లాడానో తెలుస్తుంది. రెండు గంటలు, మూడు గంటలు, నాలుగు గంటలు షార్ట్ డిస్‌కషన్‌లో మాట్లాడిన సాంప్రదాయాలు ఉన్నాయి. ఈ ఇష్యూలో చాలా గట్టిగా మాట్లాడి టైమ్ తీసుకున్నాము. ఇదంతా బయటకు రావాలి, ప్రభుత్వానికి ఉపయోగపడాలని అనుకున్నాము. వారేమో ఎలా మా మీద ఎటాక్ చేయాలో చూస్తున్నారు తప్ప ఉపయోగించుకునే పరిస్థితిలో లేరు. కనీసం ప్రజలకయినా చెప్పుకోవాలి. రు.46,000 కోట్లు ఖర్చు పెడతామని ప్రభుత్వం చెప్పింది. రెండు సంవత్సరాల్లో, 5 సంవత్సరాల్లో పనులు చేస్తామని చెప్పారు. ఈనాడు కాంట్రాక్టర్స్‌ని, కొన్ని సిస్టమ్స్‌ని మార్చారు. ప్రీ క్వాలిఫైడ్ తీసుకువచ్చారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కొంత మందినే షార్ట్ లిస్ట్ చేసి వారికే అన్ని పనులు అప్పజెప్పడం జరిగింది. ఇ.పి.సి. తెచ్చారు. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ ఈ మూడు వారికే ఇస్తామని వర్కౌట్ చేశారు. ఈ ప్రాజెక్ట్స్ అన్నీ చూస్తే మామూలుగా గ్లోబల్ టెండర్స్‌ని పిలవాలి. పిలవకుండా, అది కూడా వారం రోజులు టైమ్ ఇచ్చి రు.46,000 కోట్ల పనులు చేయడం కోసం వారం రోజుల టైమ్ ఇచ్చారంటే దానిని బట్టే అర్థం అవుతుంది. ఏ విధంగా ప్రభుత్వం కాంట్రాక్టర్స్‌తో కొల్యూడ్ అయ్యారో తెలుస్తుంది. ఒకప్పుడు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ ఉంది. అది ఎందుకు తీసివేశారు. కొంత మంది ఫ్యాక్షన్ లీడర్స్, రౌడీలు, రింగ్ అవ్వడం వల్ల లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారు. ఆ విధంగా ఉన్నప్పుడు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ ఉంటే, వారు ఇంటి దగ్గర నుండి తీసుకునే అవకాశం ఉంటుంది. దానిని పూర్తిగా డిస్‌కనెక్ట్ చేశారు. టెండర్ విషయంలో వస్తే రెడీమేడ్ కండీషన్స్ పెట్టారు. ఏ విధంగా చేశారో, ఆ కాంట్రాక్టర్స్ ఎవరు ఉన్నారో వారికి అనుకూలంగా టైలర్‌మేడ్ నిబంధనలు తయారు చేసి దాని ప్రకారంగా టెండర్స్ ఒక వారంలో పిలిచారు. రు.46,000 కోట్ల పనులు పూర్తి చేయాలంటే ఎక్కడయినా 30,40 రోజుల గడువు ఇచ్చి వైడర్ పబ్లిసిటి ఇస్తే ప్రపంచం మొత్తం నుండి కాంట్రాక్టర్స్ వస్తే తక్కువగా వస్తుందా? ఏ ప్రభుత్వానికి ఆదా వస్తుంది? అలా కాకుండా వారికి కావలసిన నిబంధనల ప్రకారంగా ఇచ్చి తరువాత ఈ.పి.సి., పెట్టారు. ఒక్కసారి ఆలోచిస్తే మనం ఎస్టిమేట్ ఇవ్వడం లేదు. వారే ఎస్టిమేట్ తయారు చేసుకుంటున్నారు. మంత్రిగారు 5 శాతం తగ్గిస్తామని అన్నారు. దేని మీద 5 శాతంఅని అడుగుతున్నాను. వీరు ఎస్టిమేట్ ఇచ్చిన తరువాత 5 శాతం తగ్గిందంటే పరవాలేదు. వారే ఎస్టిమేట్ తయారు చేసుకుంటున్నారు. దాని మీద 5 శాతం వారే డిక్లేర్ చేసుకుంటే అది ఏ విధంగా వస్తుందో మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనికి ప్రభుత్వం సరయిన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. టెండర్ ప్రాసెస్ కంట్రోల్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో ఐ.ఎస్.ఓ., రిజిస్ట్రేషన్ పెట్టారు. ఇంకో ప్రక్క స్టేట్ గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ పెట్టారు. ఇవి రెండూ పెట్టి చాలా మందిని రానివ్వకుండా చేయాలని అనుకున్నారు. కానీ వాస్తవంగా చూస్తే, వీరు పిలిచిన తరువాత ఇద్దరే మిగిలారు. ప్రీ క్వాలిఫైడ్ అయ్యారు. ఏడుగురికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు. అందులో

పటేల్ సోమాకి అయితే ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ లేదు. ఈ.ఎస్.ఓ రిజిస్ట్రేషన్ లేదు. హిందుస్తాన్ కన్స్ట్రక్షన్స్‌కి ఏ.పి అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ లేదు. జయ ప్రకాష్, గాయత్రి కన్స్ట్రక్షన్స్‌కి కూడా ఏ.పి అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ లేదు. ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్స్‌కి ఏ.పి అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. టర్నోవర్‌కి రు.400 కోట్లు పెట్టి అది కూడా మినహాయింపు ఇచ్చారు. ఎల్ అండ్ టికి ఏ.పి అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. షహన్‌షా కన్స్ట్రక్షన్స్‌కి ఏ.పి అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. గామన్ ఇండియాకి కూడా ఏ.పి అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. వీరందరికి మినహాయింపు ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? ఆరోజు రెండు కంపెనీలు వచ్చి ఉంటే మళ్లీ టెండర్స్ పిలిచి 30 రోజుల గడువు ఇచ్చి ఉంటే చాలా మంది వచ్చేవారు. టైలర్‌మేడ్ చేసి అందులో రాకపోతే మళ్లీ వీరి అధికారులు ఎక్స్టెంషన్ ఇస్తున్నారు. వారికి అలాంటి అధికారం ఎక్కడ ఉంది. క్లియర్‌కట్‌గా వాయిలేషన్ కాదాఅని అడుగుతున్నాను. చాలా స్పష్టంగా వాయిలేట్ చేశారు. గామన్ ఇండియావారు చిత్తూరు జిల్లాలో ఒక వాటర్ స్కీమ్‌కి సంబంధించి బ్లాక్ లిస్ట్‌లో పెట్టమని కమీషనరేట్ ఆఫ్ టెండర్స్, గవర్నమెంట్‌కి రెకమెండ్ చేస్తే ఆయనను క్వాలిఫై చేశారు. గాయత్రీ కన్స్ట్రక్షన్స్‌ని కూడా బ్లాక్ లిస్ట్‌లో ఎస్.ఆర్.ఎస్.పిలో పెడితే వారికి మళ్లీ వర్క్ ఇచ్చే పరిస్థితి వచ్చింది. మొత్తం పనులు ఐదారు మందికి ఇవ్వాలని అనుకున్నారు. ఇద్దరే వచ్చారు. ఏడుగురు వెళ్లిపోయారు. మొత్తం 9 మంది అయ్యారు. 9 మందికి మొత్తం 34 టెండర్స్ పిలిచారు. అవి చేస్తే అందులో 21 టెండర్స్‌లో 9 మందికి ఇచ్చారు. నోటిఫికేషన్ చూస్తే, ఏ తేదీ అనేది చదువుతాను. (1) ప్రీ క్వాలిఫికేషన్ క్యాటగిరి 1 లో 1.7.2004 ఇస్తే లాస్ట్ డేట్ అప్లైడ్ ఫర్ ఫస్ట్ క్యాటగిరి 12.7.2004కి ఇచ్చారు. 7 పని దినాలు ఇచ్చి వెంటనే పూర్తి చేశారు. క్యాటగిరి 2లో 16.8.2004 ఇస్తే 28.8.2004న చేశారు. ఏ పనుల్లో నైపుణ్యత ఉందో ఆ పనికి ప్రీ క్వాలిఫికేషన్ క్రింద కాంట్రాక్టర్‌ని ఎంపిక చేయాలి. ఇ.పి.సి. మీద చాలా రిజర్వేషన్స్ ఉన్నాయి. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఒక సమావేశానికి వెళ్లారు. కిసాన్ ఫోరమ్‌లో వారి అభిప్రాయాలు చెప్పారు. ముఖ్యమంత్రిగారు వెళ్లారు. వారు డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, రోల్ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ వర్క్ షాప్ పెడితే, అక్కడ చాలా స్పష్టంగా ఈ.పి.సి. తప్పు, అవలంభించవద్దు, ఎక్కువ డబ్బులు పోతాయి, ప్రభుత్వానికి నష్టం వస్తుంది, అది చేయవద్దని తీర్మానం పాస్ చేస్తే ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడలేదు.

మ.1.00

ఇ.పి.సి. విధానము, గైడ్‌లైన్స్ చెప్పమని ఒక లెటర్ ఇరిగేషన్ మంత్రి గార్కి మేము వ్రాశాము.

(అంతరాయం)

శ్రీ పి.లక్ష్మయ్య :- అధ్యక్షా, ఆయన సభకి చాలా తప్పుడు సమాచారం ఇస్తున్నారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. I would like to clarify.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ప్రభుత్వం, సమాచారం వెబ్‌సైట్‌లో ఉందని, మమ్మల్ని చూసుకోమని అన్నారు. మేము చూసుకొన్నాం, కానీ వారు చూసుకొన్నట్లు లేదు. యునైటెడ్ నేషన్స్ వెబ్ సైట్‌లో ఈ విధంగా ఉంది. సభ్యులందరూ వినండి. For the works the Government is intending to complete in a period of two to five years, the EPC turn-key method is not relevant since they involve substantial ground work. As such the prospective contractors will have to assess properly the cost of the work and there is every possibility for quoting highest rates and amounts అని చాలా స్పష్టంగా ఉంది. రెండు, ఐదు సంవత్సరాలు పనిచేసే పనులన్నింటికి EPC వర్తించదని, అందులో కూడా అండర్‌గ్రౌండ్ ఉంటే ఇది ఎస్టిమేట్ చేయడంలో చాలా కష్టమని, చేయవద్దని చెప్పారు. EPCకి మీరు ఎంత సమయం ఇచ్చారు. ప్రీ క్వాలిఫైడ్‌కి వారం రోజుల సమయం ఇచ్చారు. EPCకి చాలా తక్కువ సమయం ఇచ్చి, వారు ఏ ఎస్టిమేట్స్‌తయారు చేసుకొంటే ఆ ఎస్టిమేట్స్‌కి మీరు ఒప్పుకొన్నారు. మీ దగ్గర ఎస్టిమేట్స్ లేవు. ఎంత అవుతుందో ఎవరికీ తెలియదు. అటువంటి పరిస్థితుల్లో మీరు 5శాతం తగ్గించామని చెప్పుకొంటున్నారు. ప్రీ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్స్ చేసినప్పుడు ఒకసారి కాలువ త్రవ్వడం,

సొరంగ మార్గాలు త్రవ్వడం, ఇవన్నీ కట్టకట్టి, కాంట్రాక్టర్ ఎంపికని category I క్రింద చేశారు. వారికి ఏవిధమైన అనుభవం ఉంది, ఎటువంటి పనులు అప్పగిస్తున్నారో కూడా చూసుకోకుండా ఆ విధంగా మీరు పనులు అప్పగిస్తే ఎట్లా? ఇంతకు ముందు అన్ని కండిషన్స్ అనుసరించే పనులను ఇచ్చాము. ఆ రోజు ప్రాజెక్టులు సరిగా చేయలేకపోయిన కాంట్రాక్టర్లకు మీరు ఈనాడు ఇంత లిబరల్‌గా, కాంట్రాక్టర్లను సపోర్టు చేసే పరిస్థితికి వస్తే, వారు లూటి చేయకుండా, రాష్ట్రాన్ని దోచకుండా ఎందుకు ఉంటారని అడుగుతున్నాను. అదే ఇక్కడ జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రీ క్వాలిఫైడ్ బిడ్ లో అందరికి సమాన అవకాశాలు ఇవ్వాలి. టెండర్‌లో క్యాటగిరీ వన్ లో గానీ, క్యాటగిరి టు లో కానీ, ఒకసారి టెండర్ ప్రాసెస్ ప్రారంభించిన తరువాత, ఎందుకు మార్పులు చేశారు? దీని విషయంలో సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా అని అడుగతున్నాను. You do not have any right. I am very clear. కండిషన్స్ మార్చ్లాడే రైట్ మీకు లేదు. ఇది కూడా అధికార దుర్వినియోగమే ఔతుంది. వ్యక్తిగత లబ్ధి కోసం ఇది చేశారే తప్ప, ట్రాన్స్‌పరెన్సీ లేనే లేదని చెపుతున్నాను. నేషనల్ హైవే అథారిటి నిబంధనల ప్రకారం, ప్రపంచబ్యాంకుగానీ, మీరు నేషనల్ హై వేస్ కోట్ చేశారు. మామూలుగా టర్నోవర్ తీసుకొంటే, జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం టర్నోవర్ రూ.120కోట్లు, 250 కోట్లు, 500 కోట్లు ఉంటుంది. కానీ మీరు టర్నోవర్ రూ. 400 కోట్లు ఏవిధంగా పెట్టార౦. ఆ కాంట్రాక్టర్లు వ్రాసిచ్చినట్లుగా రూ.400 కోట్లని పెట్టారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ చూడలేదు. 90శాతం పనులు చేసి ఉండాలన్న నిబంధన అసంబద్ధంగా ఉంది. దీన్ని ఎందుకు పెట్టారో అర్థం కావాడం లేదు. ఎంత కాలంలో ఆ పని చేశారో అది కూడా పెట్టలేదు. ఇవన్నీ సీతాపతిరావు గారి ఛేంబర్‌లో 'మైట్స్ సంస్థ' జి.ఎమ్. నర్సింహారావు, కాంట్రాక్టర్ కేశవరావు, ధవళేశ్వరం ఎస్.సి. వెంకటేశ్వరరావు వంటి ఐదు, ఆరు మంది కూర్చొని, మొత్తం తయారు చేసి, ఆ గైడ్ లైన్స్‌ని మీకు ఇస్తే, మీరు ఆ గైడ్ లైన్స్‌ని పెట్టుకొని టెండర్లను పిలిచారు. ఇది సబబేనా అని అడుగుతున్నాను. లోకం కోడై కూస్తోంది. అందుకే 'మైట్స్' 'నాగార్జున' జాయింట్ వెంచర్‌లో కూడా క్వాలిఫై అయిపోయింది. ఇది రికార్డులో ఉంది. రికార్డులు తెప్పించుకొంటే వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. ఇంజనీర్ –ఇన్ – చీఫ్, టి.ఎస్. ప్రకాశరావు అయితే, ప్రి క్వాలిఫై ఇవాల్యుయేషన్ కోసం 'కెన్‌స్కో' సంస్థను ఎంపిక చేయలేదు. ఆయన 8 సంస్థలనే ఎంపిక చేశారు. ఇవన్నీ సీతాపతిరావు గారి దగ్గరకు తీసుకొని వెళితే, మొత్తం చించేసి, ఆయన ఓన్‌గా వ్రాసి 'కెన్‌స్కో' సంస్థను యాడ్ చేశారు. అప్పుడు 8 ఉండేవి, 9 అయ్యాయి. అంతకు ముందు ప్రకాశరావే సంతకం పెడితే, దానిపైన సీతాపతిరావుకూడా సంతకం చేశారు. ప్రకాశరావుగారి దగ్గర ఫైల్ ఉంది. ''ప్రకాశరావు గారు ఈ నెలలో రిటైర్ అవుతున్నారు. ఇటీవలే మీరు చూశారు. నేను ఇవన్నీ భరించలేను, రేపు ఏదైనా వస్తే అదంతా నాపై వస్తుంది, నేను లీవులో వెళతానని ఆయన అంటే, మీరు ఆయన పై వత్తిడి తీసుకు వచ్చి కంటిన్యూ చేశారంటే, ఎంత దారుణంగా ఉందో ఆలోచించుకోవాలి''. ఇ.పి.సి. ప్రీ క్వాలిఫైడ్ కరెక్టు కాదని ఇదే ప్రభుత్వానికి ఆయన రెండు పర్యాయాలు లేఖ వ్రాసినా, సమాధానం చెప్పకుండా దాటేసే పరిస్థితి వచ్చింది. మంత్రిని కలిశారు, ముఖ్య కార్యదర్శిని కలిశారని చెప్పారు. మనం చెప్పే విధానం, చేసే విధానం మంచిది కాదని అనేక సార్లు చెప్పిన మీరు పట్టించుకోకపోతే ఆయన ఏమీ చేయలేని నిస్సహాయం స్థితిలో ఉన్నారంటే ఎంత దారుణమో మీరే ఆలోచించాలి. ఈ 9 సంస్థలకు, వారి ఆర్థిక స్తోమతకు మించి పనులు ఇచ్చారు. అదేమాదిరిగా, ఎస్టిమేట్స్ రూపకల్పనలో కూడా ఓరల్‌గా చెప్పి 12.5శాతం ఎక్సెస్‌కి వేసుకొన్నారు. ఇటువంటి ఫెసిలిటీని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎక్కడా ఇవ్వలేదు. అర్హత లేని కంపెనీలకు ఈ టెండర్లలో అర్హత కల్పించారు. గ్లోబల్ టెండర్స్‌ని పిలవకుండా పోవడం వల్ల ఇంటర్నేషనల్, నేషనల్ కంపెనీలు గానీ పాల్గొనే అవకాశం రాలేదు. ఎ.పి. రిజిస్ట్రేషన్, ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మీకు ఏవైతే అవసరమో వారే వచ్చేట్లు చేసుకొన్నారు. అందువల్లనే ఎక్కువ కంపెనీలు ముందుకు రాలేదు. కేవలం రెండు కంపెనీలు వస్తే దానిపైన, మిగిలిన వాటిని పెట్టి మీరు ముందుకు వెళ్లే పరిస్థితికి వచ్చారు. రాజకీయ వత్తిళ్లతో నిబంధనలను సడలించారు. మీ అడ్వకేట్ జనరల్ హైకోర్టులో ఈ కంపెనీలు వచ్చాయి. ఈ కండిషన్స్ మొదట్లో లేవని తరువాత మేమే వప్పుకొన్నట్లుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అంటే ఎంత దారుణమో మీరే ఆలోచించుకొవాలి.

మోహన్‌కందా గార్కి ఒక డౌట్ వచ్చింది. అసలు ఇ.పి.సి. అంటే ఏమిటి ? అంతర్జాతీయ స్థాయిలొ దాని నిర్వచనం ఏమిటి? ప్యాకేజీలన్నింటికి ఎస్టిమేట్స్ ఉన్నాయా? ప్యాకేజీ ఎట్లా ఖరారు చేస్తున్నారు? 5శాతం ఎక్సెస్ దాటితే టెండర్లు

అంగీకరించడమేమని అంటున్నారు, ఈ 5శాతం ఎక్సెస్ అంచనాలకు ఎట్లా వచ్చారని 5వేల కోట్ల రూపాయల విలువగల టెండర్లను ఖరారు చేసిన తరువాత ఆయన కు ఈ డౌట్ వచ్చింది. అంటే ఇ.పి.సి. అంటే ఏమిటని అడిగి ఏ విధంగా ఎస్టిమేట్స్ వేశారు, ఏ విధంగా ముందుకు వెళ్లారని అడిగే పరిస్థితికి వస్తే ....... నేను అడిగేది ఏమంటే, ఇక్కడ ఉన్న మంత్రులకు, ఎమ్.ఎల్.ఏ. లకు కనీసం మీకైనా ఇ.పి.సి. అంటే తెలుసా? ఆ విధంగా చేశారు. దీంట్లో ఎన్ని లొసుగులు ఉన్నాయి. ఆ విషయాలు తెలుసా అని అడుగుతున్నాను. మరో ప్రక్కచూస్తే హై పవర్ కమిటి రికమండేషన్స్‌పై ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. హై పవర్ కమిటి రికమండేషన్స్ పై 13.10.2004లో ముఖ్యకార్యదర్శి అప్రూవల్ ఇచ్చారు. ఆ విధంగా ఇస్తే, సి.ఎస్.కి 23,24వ తేదీల్లో అనుమానం వచ్చింది. ఇన్ని వేల కోట్లాది రూపాయల పనుల విషయంలో, కనీస ఎక్సర్‌సైజ్ చేయకుండా మీ క్రింది వారికి అప్పగించి, మీరు ఏ విధంగా మీ పనులు కావాలా అనే చుసుకొంటున్నారే తప్ప ప్రజాధనాన్ని సేవ్ చేయాలనే ఆలోచన మీ ప్రభుత్వానికి రాలేదు. ఆ సమాచారం లీకైతే, ఇంటెలిజన్స్ వారితో యిన్క్వైరీ చేయించారు. 34 పనుల్లో 21 ప్యాకేజీల్లో 5 వేల కోట్ల రూపాయలకు మీరు ఇచ్చారు. ఇవన్నీ ఎక్కడ జరిగాయని అడుగుతున్నాను. ప్రీ క్వాలిఫైడ్ పైన కాంట్రాక్టర్లు బెంగుళూరు, బొంబాయి, ఢిల్లీల్లోని ఫైవ్ స్టార్ హోటళ్లలో కూర్చొని ఎప్పటికప్పుడు ఏ విధంగా పంచుకోవాలా అని ఆలోచించి పంచుకొంటున్నారు. మీరు ఏమి చేశారు. ఎవరూ పట్టించుకోవడం లేదు.

మ. 1.10

మీరు ఏమి చేశారు? మీరెవరూ పట్టించుకోలేదు. ఎంకరేజ్ చేశారు. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం చేయాలని పూర్తిగా ప్రోత్సహించడం జరిగింది తప్ప ఇంకొకటి ి కాదని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ఒకటి ఒప్పుకోవాలి మరొక విషయం గుర్తు పెట్టుకోవాలి. 26 సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయి. ఇదే హౌస్‌లో రామనారాయణ రెడ్డి గారు చెప్పారు. నేను చెప్పేది కాదు. ఇది హౌస్ రికార్డు. 26 సాగు నీటి ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి రూ. 5 లక్షల ఎకరాల భూమి సేకరించాలి. అందులో అటవీ భూమి ఉంటుంది. అది నష్టమవుతుంది అన్నారు. కాల్వలు, బ్రిడ్జిలు, అక్విడెట్స్, టెన్నల్స్ కట్టేందుకు సరైన డిజైనర్స్ కావాల్సి ఉంది. ఋఝ్ఝు ఛ్చిట్టజీజజీఛ్చిట <u>ప్రభుత్వం అనే స్పెషల్ లేన్ ఉంది.</u> ఇ అండ్ సి కార్యాలయంలో తప్ప ఎక్కడా లేదని వారు చెప్పారు. అదే విధంగా రూ. 400 కోట్లు విలువ గల పని చెసే కంట్రాక్టర్స్ ఎవరూ లేరు, ఆ విధంగా ఇస్తే ఇద్దరు ముగ్గురు బోగస్ కంట్రాక్టర్స్‌ను కలిసి మొత్తం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తారని వారు చెప్పడం జరిగింది. అదే ఇవిధంగా రూ. 400 కోట్ల పని చేసిన కంట్రాక్టర్స్ ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా లేరని స్పష్టంగా ఈ హౌస్‌లో వారు చెప్పారు. ఈ రోజు సీతాపతి రావు గారు , వారు చాలా స్పష్టంగా ఎందుకు పేశారని అడిగారు. నేను అడుగుతున్నాను, అందరు రిటైర్ అయిన ఆఫీసర్లను తీసి వేశారు. కానీ ఆయనను మాత్రం తీసి వేయలేదు పదవిలోనే పెట్టుకున్నారు. ఇందులో ఏమి ఉంది? మీకు అంత ఇన్‌టరెస్టు ఏమిటి? అమితమయిన ప్రేమ ఏమిటి అని నేను అడుగుతున్నాను. ఇంత కాంట్రవర్షియల్ ఆఫీసరును మీరు ఎందుకు పెట్టుకున్నారు? దీనిలో మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి ఏదో లాలూచీ ఉందో మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

అందువల్ల ఇక్కడ కేటగిరీ 1 లో మొత్తం రూ. 8 వేల కోట్లు విలువ గల పనులు దగ్గర దగ్గర ఇచ్చారు. 21 టెండర్స్‌కు 9 మంది కంట్రాక్టర్స్‌కు 21 పనులు రూ. 5 వేల కోట్లకు ఇచ్చారు. ఆ 5 వేల కోట రూపాయలకు సంబంధించి ఇప్పుడు ఆలోచిస్తే కేటగిరీ 2 ఒకటి ఉంది. దానిని చూస్తే మనం రెండింటినీ కంపేర్ చేయవచ్చు. కేటగిరీ 2 అంటే రూ. 100 కోట్లకు తక్కువ పైన అయితే కేటగిరీ 1 అవుతుంది. కేటగిరీ 2 లో 64 ప్యాకేజ్ లు 46 సంస్థలకు అర్హత కల్పించి ప్రీ క్వాలిఫై చేశారు.

ఈ రోజు మనం చూస్తే పఒకసారి టెండర్సును పిలిచిన తర్వాత చాలా మంది ఈ టెండర్ల యందు చాలా మంది నకిలీ పత్రాలు మీకు ఇచ్చారు. అలాంటి కాంట్రాక్టు సంస్థలు చాలా బోగస్ సర్టిఫికేట్స్ ఇచ్చి క్వాలిఫై అయ్యారు. ఒకసారి ప్రాసెస్ మొదలైన తర్వాత ఇ అండ్ సి ఆఫీసులో మీ ఆఫీసర్లు గానీ కంట్రాక్టర్సును అందరినీ పిలిపించి మీరు మీరూ అడ్జెస్ట్ చేసుకోండనీ, అప్పుడే పనులు వస్తాయని మీరు పంచుకున్నారు. దానిలో వారికి యునానిమిటీకి రాలేదు. అందువల్ల అప్పుడు ఒక కండిషన్

పెట్టారు. ముగ్గురికి వర్క్స్ ఇచ్చారు. అది కూడా రూ. 150 కోట్లలోపే మీరు పని చేయాలి. దాని కంటే ఎక్కువ పని చేస్తే మేము ఇవ్వమన్న కండిషన్ పెట్టారు. ఆ కండిషన్‌కు కంట్రాక్టర్స్ ఒప్పుకోలేదు. రిటన్ ఆర్డర్స్ పంపించారు. నేను అడుగుతున్నాను ప్రభుత్వం ఏ విధంగా ప్రవర్తించాలి? కంట్రాక్టర్ల వింగ్ మీ అధికార యంత్రాంగం , ఆ విధంగా పోటీకి వస్తారని మూడు వర్క్ రిస్ట్రిక్షన్స్ పెట్టారు. రూ. 150 కోట్లు అని లిమిట్ పెట్టారు. రూ. 100 కోట్లు పైన ఎన్ని వేల కోట్లకు అయినా చేయవచ్చు. రూ. 46 వేల కోట్లు రూ. 20 వేల కోట్లుగా చేసుకోవచ్చు. అదే విధంగా రూ. 100 కోట్లకు తక్కువ ఉంటే మూడు వర్క్స్ చేయాలని నిబంధన పెట్టారు. అది ఎందుకు పెట్టారని అడుగుతున్నాను. మీకు హైయ్యెస్ట్ ఉంటే అక్కరలేదు. లోయెస్ట్ అయితే ముగ్గురు కావాలి. హైయ్యెస్ట్ అంటే పంచి పెట్టవచ్చు. ఇది ఎందుకు చేశారు. అది కూడా రూ. 100 కోట్లు కాకుండా చిన్నచిన్న బిట్స్ చేసి ఉంటే మీకు ఎక్కువ ఆదాయం వచ్చి ఉండేది . మీకు పోటీ వచ్చి ఉండేది. ఎక్కువ కంట్రాక్టర్సు వచ్చే వారు. అదీగాక ఎంత డబ్బులు మన వద్ద ఉన్నాయో అంతకు టెండర్స్ పిలిస్తే ఫరవాలేదు. రాబోయే 3, 4 సంవత్సరాలకు అవసరం అయినట్లు 20, 30 వేల కోట్ల రూపాయలకు టెండర్సు పిలుస్తున్నారంటే ఎందుకు ఆ విధంగా చేస్తున్నారని అడుగుతున్నాను. ఒకసారి దీనిని మీరు ఆలోచించుకోవాలి. మీరు ఏదో మీరు అనుకున్న దానికై ఏదో చేస్తున్నారు తప్ప దానిపై మీకు కన్సిడిరేషన్ లేదని , మీ కన్సిడిరేషన్ మరోటని కూడా తెలియజేస్తున్నాను.

కేటగిరీ రెండు కై ఎంతో గొడ వ అయింది. రిసార్ట్స్‌లో కూర్చుని పంచుకోవాలన్న ప్రయత్నం చేశారు. అడ్జెస్టు చేసుకోవాలనుకున్నారు. కానీ అది కుదరలేదు. ఎలక్ట్రానిక్ మీడియా మీ వెంట పడ్డారు. అక్కడ నుంచి ఎక్కడికి పోయినా ప్రెస్ వెంట పడ్డారు. ప్లేస్ టు ప్లేస్ మార్చారు. బహిరంగంగా ప్రతి రోజూ దీని గురించి పేపర్స్‌లో వచ్చాయి. ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. ఒకప్పుడు టెండర్స్ కోసం ఎస్.పి. ఆఫీసులో టెండర్ బాక్స్‌లను పెట్టడం, తర్వాత ఇక్కడ పెట్టడం చేశాము. టెండర్ బాక్స్‌లు పెట్టి పోలీసు కస్టడీలో చేయమని చెప్పాము. అప్పుడు ఏమి జరిగింది? ఇదే హైదరాబాద్‌లో మీ ఎమ్.ఎల్.ఏలు పోయి స్వైర విహారం చేశారు. టి.వి-9 వారిని కొట్టారు. అదే విధంగా వారు మధుకర్‌ను వదలితే వారిని కొట్టారు. నేను అడుగుతున్నాను హైదరాబాదులో ఈ అసెంబ్లీలో సెక్రటరీ ప్రక్కనే రక్షణ లేని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం క్రియేట్ చేస్తే , టెండర్స్‌లో ఇంత దౌర్జన్యం చేస్తే ఎలా? దీనికి మీరు సమాధానం చెబుతారా? కేటగిరీ -1 లో 5 శాతం ఎక్సస్‌తో టెండర్స్ వేశారు. వారు ఓన్‌గా ఎస్టిమేషన్ వేసి చేసుకున్నారు. కేటగిరీ -21 వాళ్లు పోటీ వస్తే వాళ్ల బండారం బయటపడుతుందని, వాస్తవాలు బయటకు వస్తాయని, ఎట్టిపరిస్థితులలోను ఈ ఆల్ కంట్రాక్టర్స్ వింగ్ కావాలని అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసింది . మీరు విఫలం అయ్యారు. వారు టెండర్స్ వేశారు. ఆ టెండర్ 3 నుంచి 59 శాతం లెస్ వచ్చింది. ఏ విధంగా మీరు దీనిని సమర్థించుకుంటారని నేను అడుగుతున్నాను. చిన్న బిట్స్ పెట్టి, ఎవరైనా పోటీ వస్తే 3 నుంచి 59 శాతం లెస్ వస్తే అది మీరు చెప్పే కేటగిరీ -1 నవగ్రహాలు. ఆ నవగ్రహాలకు మీరు అప్పజెప్పారు. వాళ్లు ఏమి చేశారు? వాళ్ల ఓన్ ఎస్టిమేషన్ మీద 5 శాతం ఎక్కువ వేసుకున్నారు. ఇదివరలో ఎప్పుడయినా ఈ విధంగా జరిగిందా? ఎందుకు ఈ ప్రభుత్వం లాలూచీపడిందని అడుగుతున్నాను. మీకు సమాధానం చెప్పే అవకాశం, పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను.

ఒక విషయం నేను ఏదీ కాంట్రవర్షియల్‌గా చెప్పడం లేదు. ముఖ్యమైన విషయాలన్నీ చెబుతున్నాను. అందరు సభ్యులూ దీని గురించి ఆలోచించుకోవాలని చెబుతున్నాను. కనీసం ఇప్పటికైనా దీనిని కరెక్టు చేసుకుంటే మన అందరికీ గౌరవం ఉంటుంది. ఈ అసెంబ్లీకి గౌరవం ఉంటుంది. ఈ అసెంబ్లీలో సమాధానం దొరకకపోతే ప్రజలు గౌరవించరు. చాలా వరకు మనం అంతా అప్రతిష్టపాలు అవుతాము. కేటగిరీ 2 , రూ. 3,800 కోట్లు విలువగల పనులకు టెండర్స్ పిలిచారు. 21 శాతం లెస్ రూ. 3200 కోట్ల పని చేస్తామని ముందుకు వచ్చారు. అంటే సుమారు రూ. 700 కోట్లు దగ్గర దగ్గర దీనిలో పొదుపు అవుతుంది. ఒకసారి మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు మీరు దీని గురించి ఆలోచించుకోవాలి. కేటగిరి -1 , కేటగిరి -2 కొన్ని కండిషన్స్ పెట్టారు. ప్రీ క్వాలిపై కోసం క్రైటేరియా పెట్టారు. కేటగిరీ -1 రూ. 400 కోట్లు in two financial years during last five years. అదే విధంగా కేటగిరీ -2 రూ. 50 కోట్లు in two financial years during last five

years. అక్కడ రూ. 400 కోట్ల, ఇక్కడ రూ. 50 కోట్ల గా అంటే రూ. 99 కోట్ల పని చేయడానికి రూ.50 కోట్లు చాలు. రూ. 101 కోట్లు పని చేయాలంటే ఇరూ. 400 కోట్లు కావాలి. అలాంటి వారు తక్కువ ఉంటారు. కాబట్టి వాళ్లు రాసి ఇచ్చారు. మీరు పెట్టుకున్నారు. అదే విధంగా నెట్ వర్క్ రూ. 100 కోట్ల కేటగిరీ –1 లో కావాలన్నారు. కేటగిరీ –2 లో రూ. 5 కోట్ల చాలు అన్నారు. అంటే 20 సార్లు తగ్గించారు. అందువల్ల పోటీ వచ్చింది. అందరూ ముందుకు వచ్చారు. అదే టోటల్ నంబర్ పార్టనర్స్ ముగ్గురుని, ఇద్దరిని , ఇంకో విషయం one partner of the JV should meet the requirement of turnover of Rs.400 crores and all partners should meet 25% annual turnover individually. ఇక్కడ కేటగిరీ –2 లో the annual turnover of JV partners put together at least in two financial years in a block period of five years should be Rs.50 crores and the partners other than the lead partners should make 25% of the annual turnover of Rs.50 crores individually. అందరూ కలసి రూ. 50 కోట్లు. అక్కడ జాయింట్ వెంచర్ పార్టనర్ రూ. 400 కోట్లు. అంటే ఇవన్నీ కామిన్ మెన్ ఈ టెండర్ గొడవ తెలిసిన వారికి ఎవరికి ఇచ్చినా రెండు నిమిషాలలో చెబుతారు. ఇవన్నీ కొంత మంది కుమ్మక్కై చేసిన గైడ్ లైన్స్ అనే పరిస్థితి వస్తుందని, ఎందుకు ఇలా చేశారని నేను అడుగుతున్నాను. One partner of JV should meet similar work on the criteria of Rs.100 crores. సిమిలర్ వర్క్ రూ. 100 కోట్లు అని గుర్తు చేయాలి. In category II, JV partner should jointly complete the criteria of similar works of Rs.20 crores. ఇక్కడ రూ. 20 కోట్లు జాయింట్ పార్టనర్స్ అందరూ కలసి రూ . 20 కోట్లు చేయవచ్చు అన్నారు. అంటే అది వయలేషన్ ఉందని అర్థం చేసుకోవాలి. అదే విధంగా, one partner of JV should meet net worth criteria of Rs.5 crores and other partners should meet at least 25% individually.

అక్కడ రూ. 100 కోట్లు, ఇక్కడ రూ. 5 కోట్లు. ఐ.ఎస్.ఓ హైయ్యెస్ట్ అక్కడ కావాలి. స్టేట్ రిజింస్ట్రేషన్ అక్కడ కావాలి ఇక్కడ మేము ఐ.ఎస్.ఓ అవసరం లేదు. అందువల్ల ఎక్కువ పోటీకి వచ్చారని నేను అడుగుతున్నాను. మీకు అసలు ఈ ఐఎస్‌పఓ ఐడియా ఎందుకు వచ్చింది? ఎవిరు ఇచ్చారు. ఒకసారి కంట్రాక్ట్ ఇచ్చిన తర్వాత అతను రిజిస్ట్రేపషన్ తప్పని సరిగా చేసుకోవాలి. ఆ ప్రొసీజర్ అంతకు ముందు ఉండేది దానిని మార్చారు. ఎందుకు మార్చారు? సమాధానం చెప్పగలరా ఈఅని నేను అడుగుతున్నాను. ఇవన్నీ వేరే వాళ్లను రానీయకుండా చేయడం కోసం మీరు రిజిస్ట్రేషన్ అని , సమయం తక్కువ ఇచ్చారు. అందులో ఈ 8,9,7 ప్రీ క్వాలిఫై చేయడం కోసం దుర్బుద్ధి, దురుద్దేశ్యం అనిం, అందుకే మీరు చేశారని నేను తెలియజేస్తున్నాను.

మ.1.20

All the JV partners who meet the criteria individually must have been net profit. మనకు పనులు చేసేటప్పుడు నెట్ ప్రాఫిట్ కావాలని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఈరోజు ప్రభుత్వం ఆలోచించుకోవాలి, కావాలని చెప్పి క్యాటగిరి 1లో కొన్ని గైడ్ లైన్సు పెట్టుకున్నారు. అవి అన్ని కూడా 9మంది నవగ్రహాలు ప్రెపేర్‌చేశారు. దాని ప్రకారమే మీరు ఇచ్చారు. క్యాటగిరి 2లో కొన్ని లిబరలైజ్ చేశారు. మీరు కంట్రోల్ చేయాలనుకున్నా కంట్రోల్ చేయలేకపోయారు కాబట్టి పోటీ వచ్చింది ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. నేను ఒకటి అడుగుతున్నాను 46 వేల కోట్లరూపాయల పనులు చేయాలని మీరు అనుకుంటున్నారు. క్యాటగిరి 2లో ఇంతకు ముందు మంత్రిగారు ఎన్నెన్నో చెప్పారు, నేను ఆ డిటేల్సులోకి పోవడం లేదు. ప్రివీయస్ గవర్నమెంటులో తప్పులు జరిగితే మీరు యాక్షన్ తీసుకోండి, నేను సపోర్టు చేయడంలేదు, డిమాండ్ చేస్తున్నాను. నేను ఈ సభలో ఒకటే అడుగుతున్నాను క్యాటగిరి 2లో 21 శాతం లెస్ వచ్చి క్యాటగిరి 1లో ఎస్టిమేట్సులో వాళ్లే సొంతంగా 5 శాతం ఎక్కువ వేసుకొని ముందుకు పోయారు. కాని 5 శాతం ఎంతో మనం చెప్పలేము .బజారులో వీళ్లు మాట్లాడుతున్నారు, వాళ్లు సొంతంగా పనులు చేయడం లేదు, చిన్న కాంట్రాక్టర్లుకు పని ఇస్తున్నారు. వాళ్లు 20 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. వాళ్ల దగ్గర మిషన్సు ఇస్తున్నారు. డిప్రిషియేషన్ తీసుకున్నారు. వాళ్ల దగ్గర రెంటు తీసుకుంటున్నారు. ప్రభుత్వంలో ఉండే

పెద్దలకు 10 శాతం ఇస్తున్నామని వాళ్లు ఓపెన్‌గా చెబుతున్నారు. చాలా స్పష్టంగా 10 శాతం ఇస్తున్నామని వాళ్లు చెప్పే పరిస్థితి వచ్చింది. ఎవరికి ఇస్తున్నారని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి సిన్సియారిటి వుంటే క్యాటగిరి 2లో 21 శాతం లెస్ వచ్చిన తరువాత మీరు ఆలోచించారా అని నేను అడుగుతున్నాను.

SRI N.KIRANKUMAR REDDY: I am on a Point of Order?

SRI N.CHANDRABABU NAIDU: I am not yielding.

MR.SPEAKER: The question is that he is on a Point of Order?

SRI N.KIRANKUMAR REDDY: I would like to refer to Page No.921 of Kaul and Shakdher which is as follows.

"It is not enough for a Member merely to give notice to the Speaker in general terms about making allegations in the House. For this purpose, it is necessary that the Member gives adequate advance notice to the Speaker about the Minister concerned; the details of the charges sought to be levelled or spelt out in precise terms and are duly supported by the requisite documents which are to be authenticated by the Member. A Member before making the allegation in the House satisfies himself after making enquiries that there is basis for allegation. The Member is prepared to substantiate the allegation".

We have just received a notice now mentioning the names of three Members. If they want to mention these names, they have to give you in writing about these names or any substantial evidence రైటింగ్‌లో ఇచ్చి వాళ్లు శ్యాటిస్‌ఫైడ్ అని రాసి ఇస్తే then they can mention the Members' names. This I want to bring it to the notice of the Hon'ble Speaker.

MR.SPEAKER: He has made a mention of the notice which has come to me. On that, he is seeking clarification.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక ఎగ్జామ్‌పుల్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ తెలుగుదేశం పార్టీ హయాంలో 28.4 కిలోమీటర్లు చేశాము. ఎస్టిమేట్ కాస్టు వచ్చి 212 కోట్ల రూపాయలు, అగ్రిమెంటు కాస్టు వచ్చి 117 కోట్ల రూపాయలు, వర్క్‌డన్ కాస్టు వచ్చి 142 కోట్ల రూపాయలు, కిలోమీటరుకు 5 కోట్ల రూపాయులు అయినది. ఇపిసి క్యాటగిరి 1లో 530 కోట్ల రూపాయలు, 41.6 కిలోమీటర్లు, 530 కోట్ల రూపాయులు ఎస్టిమేటు కాస్టు వేసి దానిపైన 555 కోట్ల రూపాయలకు పెంచుకున్నారు. 13.34 కోట్ల రూపాయలు అయినది. క్యాటగిరి 2లో అది కూడా కాలిక్లేట్ చేయండి.

(అంతరాయం)

మీరు చెప్పండి, మేము ప్రూవ్ చేస్తాము. We will prove it. వాళ్లు చెప్పమనండి, మాటలు ఏమి చెప్పిన లేదు. ఇ.పి.సి. క్యాటగిరి 2లో 40.5 కిలోమీటర్లు ఎస్టిమేటు కాస్టు 533 కోట్ల రూపాయలు, అగ్రిమెంటు కాస్టు 373 కోట్ల రూపాయులు, కాంపిటేషన్ వచ్చింది కాబట్టి 373 కోట్ల రూపాయలకు తగ్గింది. ఇది 9.20 కోట్ల రూపాయలు. ఇక్కడ ఒకటి గుర్తు పెట్టుకోవాలి, క్యా టగిరి 1, క్యాటగిరి 2 గురించి నేను మాట్లాడాను. మళ్లీ ఒకసారి సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. క్యాటగిరి 1లో 530 కోట్ల రూపాయలు ఎస్టిమేటు కాస్టు, 555 కోట్ల రూపాయలు అగ్రిమెంటు కాస్టు, కిలో మీటరుకు 13.34 కోట్ల రూపాయలు, క్యాటగిరి 2లో 533 కోట్ల రూపాయలు, అయితే 373 కోట్ల రూపాయలు అగ్రిమెంటు కాస్టు బాగా తగ్గింది 9.20 కోట్ల రూపాయలు. ఈ రెండులో మీరు చూస్తే 4.14 కోట్ల రూపాయలు కిలోమీటరకు క్యాటగిరి 1లో క్యాటగిరి 2లో తేడా వుంది అంటే ఇంకా పనులలో ఎంత డిఫరెన్సు మీరే చూడాలి. ఏ విధంగా నవగ్రహాలు దోస్తున్నాయో మనం ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. క్యా టగిరి 1లో కండిషన్సు మార్చారు. వాళ్లు ఫ్రేమ్ చేసినవే పెట్టారు. మీరు ఇప్పటికే 5 వేల కోట్ల రూపాయలు వాళ్లకి అప్పచెప్పారు. 21

శాతం ప్లస్ 5 శాతం అయితే 26 శాతం అంటే 1300 కోట్ల రూపాయలు అదనంగా వాళ్లకి ఇస్తున్నారు. రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి ఒక డైరక్షన్ ఇచ్చారు, ఈ పనులు మీరు స్టార్టు చేయవద్దు ఒకవేళ ప్రారంభిస్తే మీయొక్క రిస్క్యూతో మీరు స్టార్టు చేయాలని ఆ రోజు హైకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. కాని ఆ మాదిరిగా కాకుండా ఆదరాబాదరా అన్ని అగ్రిమెంట్సు చేయించారు, కావాలని ప్రాసెస్ స్టార్టు చేశారు. వీళ్లకు అప్పచెప్పారు . క్యాటగిరి 2 వచ్చిన తరువాత అప్పటికి ఒక కంప్యారిజన్ వచ్చింది. కనీసం క్యాటగిరి 2 వచ్చిన తరువాత మీలో మార్పు రావాలి. ప్రజాధనాన్ని కాపాడాలనే బాధ్యత, ఒక భాద్యత కల్గిన ప్రభుత్వంగా మీరు ఆలోచించాలి, మీరు ఆలోచించలేదు. అప్పుడు కూడా ప్రీ క్వాలిఫైడ్ మళ్లీ అందరిని కూడా తీసుకోమన్నారు. అప్పుడు మీరు పిల్చారు. మీరు ఆలోచించాలి. ఎవరు రాకుండా మ్యానేజి చేస్తాము, మీరు మ్యానేజి చేయలేకపోయారు. 16 మంది వచ్చారు అందరిని అప్రోచ్ అయ్యారు, చేయలేకపోతే అప్పటికప్పుడు ఆలోచించి ఈ 16 మంది వచ్చారు కాబట్టి అన్ని వర్క్స్ పోతాయని మళ్లీ ఈ ప్రభుత్వం వాళ్లను కోర్టుకు పంపించారు. ఇద్దరు ఫ్రీ క్వాలిఫై ఉన్నారు, వాళ్లు మళ్లీ రెవ్యూ పిటిషన్ వేశారు. రెవ్యూ పిటిషన్ వేసిన తరువాత మీ అడ్వకేటు జనరల్ ఒక్క మాట మాట్లాడలేదు, ఎందుకు మాట్లాడలేదని నేను అడుగుతున్నాను. మీ దగ్గర సమాచారం లేదా? మిమ్ములను అడుగుతున్నాను. క్యాటగిరి 2లో ఏవిధంగా వచ్చాయి . పేపర్లో వార్తలు వచ్చాయి, లోకం కోడై కూస్తున్నాయి . కనీసం మీరు ఒకసారి ఆలోచించాలి. ప్రభుత్వం తరుపున ఆర్గ్యు చేసే అవసరం లేదా. ఫ్రీ క్వాలిఫైడ్ అందరు వచ్చారు, మేము పిలిస్తాము, పిల్చి దాని యూనిఫార్మటిగా తగ్గిస్తామని ఒక మాట చెప్పుకోండి. మీరు కాంట్రాక్టు తరుపున కోర్టులో పనిచేసే పరిస్థితికి వచ్చింది. ఏ విధంగా మీరు కాపాడతారు? మీరు సమాధానం చెప్పాలని నేను అడుగుతున్నాను. రోశయ్యగారు డబ్బులు లేవని మీరు అంటున్నారు. వెల్ఫేర్ ప్రోగ్రామ్సుకు డబ్బులు ఇవ్వడంలేదు. కరువు వస్తే డబ్బులు ఇవ్వడంలేదు. గీత, చేనేత కార్మికులకు చాలా సమస్యలు వచ్చే పరిస్థితి వస్తే వాళ్లకి మాత్రం డబ్బులు లేవు. మీరు కావాలని టెండర్ల పేరుతోటి నవగ్రహాలకు మొత్తం అప్పచెబితే మీ పని అవుతుందని ఆలోచించారే తప్ప ప్రజల గురించి మాట్లాడే పరిస్థితిలో లేరు, అది ముఖ్యమైన సత్యం . క్యాటగిరి 1లో ఏమి జరిగింది. క్యాటగిరి 2లో ఏమి జరిగింది, 9 కంపెనీలకు ఎంత వర్క్ ఇచ్చారు? దానివల్ల 1300 కోట్ల రూపాయలు పోతున్నాయా? లేదా? ఆ విషయాన్ని మీరు ఆలోచించుకొని దీనిని ఏ విధంగా కరెక్టు చేస్తారు? మీరు అందరు ఆలోచించుకోవాలని కాంగ్రేస్ పార్టీ వారిని కోరుతున్నాను.
మ.1.30

ఈనాడు ఇది మన ఒక్కరి బాధ్యత కాదు. మిత్రులు ఉన్నారు. వారందరూ ఆలోచించాలి. ప్రభుత్వం ఆలోచించాలి. ప్రెస్టేజ్‌కు పోవద్దు. ప్రజాధనం సద్వినియోగమయ్యేట్లు చూడాలి. ధనం ఊరికే రావటంలేదు. మనం డబ్బులు బారో చేస్తున్నాము. అప్పులు తీసుకువస్తున్నాము. రైతాంగాన్ని ఆదుకోవాలని అనుకుంటున్నాము. అయితే ఆ పేరుతో మనం స్వాహాచేస్తే చరిత్ర క్షమించదు. చాలా సమస్యలు వస్తాయి. కొంతమంది కావాలని ఏదైనా మాట్లాడే పరిస్థితికి రావచ్చు. ఇంకా కొన్ని ఉన్నాయి. 'సుసి హైటెక్' అనే సంస్థ టర్నోవర్ రూ.50 కోట్లుకాగా దానిని రూ.38.5 కోట్లకు తగ్గించారు. ఒక ఎమ్.ఎల్.ఎ. రికమండ్ చేస్తే , నేను పేరు కూడా ఇచ్చాను. నల్గొండ ఎమ్.ఎల్.ఎ. కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి సోదరుని కంపెని ఇది. ఆయన ప్రెజర్‌చేస్తే ఇది చేస్తున్నారు. నోటీస్ ఇచ్చాము.

శ్రీ కె. వెంకటరెడ్డి: గౌరవ ప్రతిపక్ష నాయకులు నా పేరు తీసుకుంటూ 'సుసి హైటెక్ కంపెని' అని అన్నారు. అది మా సోదరులకు సంబంధించినది. నా పేరేది అందులో లేదు. నేను ఇప్పటివరకు ఎలాంటి కాంట్రాక్ట్స్‌లో ఇన్‌వాల్వ్ అయినది లేదు. వారు చెప్పింది ఏమిటి? నాకు సంబంధంలేని దాంట్లో వారు 'నల్గొండ ఎమ్.ఎల్.ఎ.' అని నా పేరు చెప్పటం దురదృష్టకరం. నేను ఒకటి అంటున్నాను. చంద్రబాబునాయుడుగారు చరిత్రలో రాక్షసునిలాగా నిలిచిపోతారు. ప్రాజెక్ట్స్ కట్టకుండా మీరు ఆపుతున్నారు తప్ప నాకు ఎలాంటి సంబంధంలేని.............

MR. SPEAKER: You have to maintain restraint.

శ్రీ కె. వెంకటరెడ్డి: నేను 24 గంటలూ కాన్‌స్టిట్యుయెన్సీలోనే ఉంటాను. ఆయన, ఆయన భార్యగారు హెరిటేజ్ ఫుడ్స్ పేరు మీద ఎ.పి. డైరీని మొత్తం నాశనంచేసి తొమ్మిది సంవత్సరాల్లో వారు, నారా భువనేశ్వరిగారు ఎన్ని కోట్ల రూపాయలు సంపాదించారో చెప్పండి. ఆ సంస్థలో నా పేరు లేదు. నేను ఇప్పటివరకు ఎలాంటి కాంట్రాక్ట్స్ చేయలేదు. నామీద రాజకీయంగా ఎలాంటి కామెంట్స్ లేవు. రెండవసారి ఎమ్.ఎల్.ఎ.గా గెలిచాను. మా నియోజకవర్గంలో మా మిత్రపక్షాలైన కమ్యూనిస్ట్‌లు కూడా పోటీచేశారు. నేను 24 గంటలూ ప్రజల మధ్యలోనే ఉంటాను. నిన్ననే సుప్రీంకోర్టు రూ.550 కోట్లు సంపాదించారని చెప్పటం జరిగింది. అలాంటి చరిత్రహీనుడు, ప్రతిపక్ష నాయకులు నా పేరు చెప్పటం దురదృష్టకరం.

MR. SPEAKER: You have to maintain restraint. Any expression which is unparliamentary will be expunged from the records.

డా. ఎన్. జనార్దనరెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

MR. SPEAKER: Janardhana Reddygaru, he wanted a clarification and sorted the same. What is your Point of Order?

డా. ఎన్. జనార్దనరెడ్డి: అన్‌పార్లమెంటరీ పదాలను వాడారు.

మిస్టర్ స్పీకర్: మొదటే నేను చెప్పాను. Members have to maintain restraint. Any expression which is unparliamentary will be expunged from the records.

` డా. ఎన్. జనార్దనరెడ్డి: సభలో లేని వారి పేర్లు తీసుకుంటారా సర్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక్కొక్కసారి ప్రజల తరపున కొన్నికొన్ని విషయాలు చెప్పినప్పుడు అటువైపునుండి వచ్చే దాడులకు, బురదకు కూడా నేను సిద్ధం కావాలి. వారెన్ని తిట్టినా నాకెటువంటి బాధలేదు. నేనేమి బాధపడటంలేదు. అంతేకాకుండా మా ఇంట్లోవారిని కూడా ఇక్కడకు తీసుకువచ్చినా నేను బాధపడటంలేదు. ప్రజల తరపున జరిగిన అన్యాయంగురించి నేను చెప్పినప్పుడు నేచురల్‌గా అతనికి చాలా కోపం రావచ్చు, బాధపడవచ్చు. బయట కూడా నన్ను ఏదైనా చేయవచ్చు. అది వేరే కథ. నేనేమన్నానంటే ఫలానా విషయం వాస్తవం అవునా, కాదా అని అడిగాను. రూ.50 కోట్లు అని పెట్టారు. మీవద్ద రికార్డ్స్ పెట్టమనండి, మాట్లాడదాము. రికార్డ్స్ అన్నీ పెడితే మాట్లాడదాము. మీరు చెప్పినవన్నీ కాదని ప్రూవ్ చేయటానికి మేము సిద్ధంగా ఉన్నాము. రికార్డ్స్ పెట్టండి. అన్ని విషయాలు మాట్లాడదాము.

8-10-2004 నాడు కోర్టు ఒక ఇంటెరిమ్ ఆర్డర్ ఇచ్చింది. ఆ కాంట్రాక్ట్ అన్నీ ఏవైనా ఇచ్చినట్లయితే మీ రిస్క్‌తో మీరు చేసుకోవాలని, మేము మాత్రం చాలా క్లియర్‌గా చెబుతున్నామని, ఫైనల్ జడ్జ్‌మెంట్ వచ్చేవరకు ఏమీచేయవద్దని 8-10-2004 నాడు కోర్టు చెబితే 20-10-2004 నాడు 51లో 21 ప్యాకేజెస్ మీరు అప్పచెప్పారు. విషయం కోర్టులో ఉన్నప్పుడు నాలుగు రోజులు వెయిట్‌చేయటానికి మీకేమి నష్టం వచ్చింది? ఒకవేళ మీరు ఇచ్చినప్పటికీ మీరొక కండిషన్ పెట్టాలి. Subject to Court's decision అని మీరు పెట్టకుండా అప్పచెప్పారంటే అడుగడుగునా మీరు ఏవిధంగా వత్తాసు పలికారో, ఏవిధంగా సహకరించారో దీనినిబట్టి చాలా స్పష్టంగా అర్థమౌతోంది.

ఈనాడు నేను కొన్ని క్వశ్చన్స్ గవర్నమెంట్‌ను అడుగుతున్నాను. గవర్నమెంట్ వాటికి జవాబుచెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన ప్రత్యేకమైన పనులకు ఇ.పి.సి. కాంట్రాక్ట్ విధానం అవసరమై ఉండవచ్చు. కాని సాంకేతిక పరిజ్ఞానం అవసరంలేని పనులకు కూడా ఇ.పి.సి. కాంట్రాక్ట్ విధానం అవసరమా? ప్రపంచవ్యాప్తంగా ఏమి

జరుగుతోన్నది? ఈరోజు కూడా ఒక టెండర్ వచ్చినది. దాంట్లో కూడా చాలా స్పష్టంగా వారు ఇ.పి.సి. పిలుస్తున్నారు. అది కూడా టైమ్ ఇస్తున్నారు. టర్న్ కీ విధానానికి పోతున్నారు. ఇ.పి.సి.కి మరియు టర్న్ కీ విధానానికి డిఫరెన్స్ ఉన్నది. మీరు పెట్టిన ఇ.పి.సి.లో చూస్తే సిమెంట్, స్టీల్ ధరలు 5%కంటే ఎక్కువ పెరిగితే ఎస్కలేషన్ కాస్ట్ పెట్టారు. ఎంత పెరిగితే అన్ని డబ్బులు యాక్చ్యువల్‌గా పే చేస్తామని చెబుతున్నారు. అంటే ఎన్ని ఏళ్లయినా కట్టుకోవచ్చు, ఏదైనా చేసుకోవచ్చు. పెరిగితే మీరు డబ్బులు ఇస్తారు. కాంట్రాక్టర్‌లకు మీరు అన్నివిధాల సహకరించటం కోసం చేస్తున్నారు.

గతంలో టర్న్ కీ విధానం ఎప్పుడు ఉండేదంటే ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి టర్న్ కీ ఇచ్చి ఎక్కువ ఎస్కలేషన్ కాస్ట్ పెట్టకుండా ఇచ్చే పరిస్థితి ఉండగా మీరు ఆవిధంగా కాకుండా పూర్తిగా వారికి డబ్బులు దోచిపెట్టేవిధంగా ముందుకుపోయారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కంపెనీలు సిండికేట్ అవ్వటానికి అవకాశం కల్పించేవిధంగా ప్రీక్వాలిఫైడ్ టెండర్స్ వేసిన మాట వాస్తవమా? 9 కంపెనీలు సెలెక్ట్‌చేసి 36 ప్యాకేజ్‌లుగాచేసి అందులో 3 కేన్సిల్ అయితే 21 ప్యాకేజ్‌లు ఈ 9 మందికి కట్టబెట్టారు. దానివల్ల మనకు రూ.1300 కోట్లు ఎక్కువగా పే చేయవలసిన పరిస్థితి వచ్చింది. రెండవదశ ప్రీ క్వాలిఫికేషన్‌లో 46 కాంట్రాక్టర్‌లలో 20 మంది నకిలీపత్రాలు సమర్పించారు. అవి హౌస్‌ముందు పెట్టండి. ఫ్లోర్‌లీడర్స్ అందరినీ చూడనీయండి. They will decide. సి.ఎమ్. పేషీనుండి ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నారు. ఎక్కువమంది కాంట్రాక్టర్స్ టెండర్స్‌లో పాల్గొనేట్లుచూస్తే వారు సిండికేట్ అయ్యే అవకాశం ఉండదు. సి.ఎమ్.గారి పేషీ ఎందుకు టెండర్స్ విషయంలో ఇన్‌వాల్వ్ అవుతున్నది? రూల్స్ ఏమైనా మార్చారా? పేషీ ఇన్‌వాల్వ్ అవ్వాలని మీరే నిర్ణయించుకున్నారా? అది మీరు చెప్పాలి. రెండవదశలో 70 ప్యాకేజ్‌లకు షెడ్యూల్‌ను విడుదలచేసిన తరువాత, కొందరు కాంట్రాక్టర్స్ సిండికేట్ అవ్వటానికి ఒప్పుకోపటంవల్ల అస్మదీయులకు నచ్చచెప్పి దీంట్లో ఒక్కొక్కరికీ మూడు ప్యాకేజ్‌లు కావాలనే రూల్ విధించారు. ఇది వాస్తవమా, కాదా? చిన్నచిన్న ప్యాకేజ్‌లు పెట్టి ఉంటే సిండికేట్ అయి ఉండేవారు కాదు. ఆవిధంగా సిండికేట్ అవ్వటానికి మీరు దోహదపడిన మాట వాస్తవమా, కాదా? కాంట్రాక్ట్ సంస్థల ఎంపిక మీద హైకోర్ట్‌లో వాజ్యం పెండింగ్‌లో ఉన్నప్పటికీ యధాప్రకారం కాంట్రాక్ట్ అప్పచెప్పటంలోని పరమార్థం ఏమిటి? ఎందుకు చేయవలసి వచ్చింది? ఎందుకు వెయిట్ చేయకూడదు? ఎక్కువ ప్యాకేజ్‌లు, తక్కువ కాంట్రాక్టర్లు ఉంటే సిండికేట్ అవుతారా లేక తక్కువ ప్యాకేజ్‌లు, ఎక్కువ కాంట్రాక్టర్లు ఉంటే సిండికేట్ అవుతారా? ఈ రెండింటిలో ఏ విధానం ఎంచుకుంటే కాంపిటీషన్, క్వాలిటి వస్తుందో, ప్రజాధనం దుర్వినియోగం కాదో మీరే చెప్పాలి.

ఈనాడు టెండర్స్ ఆమోదించే సమయంలో ముఖ్యమంత్రిగారినుండి టెలిఫోన్ సమాచారాలు వెళ్లాయని, టెలిఫోన్ ఆర్డర్స్ వెళ్లాయని తెలుస్తోంది. ఎప్పుడైనా టెండర్స్ ఆమోదించవలసినది, రద్దుచేయవలసినది హైపవర్ కమిటి చేస్తుంది. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఏదైనా అధికారం తీసుకున్నారా? ముఖ్యమంత్రిగారే స్వయంగా మానిటర్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారే స్వయంగా మానిటర్ చేస్తున్నప్పుడు ఈ అవకతవకలను మీరేవిధంగా సమర్థించుకుంటారు? ఆమోదించిన 22 ప్యాకేజ్‌లకుగాను సమగ్రమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉన్నదా? డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ ఉన్నాయా? డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ లేనిచో 5% అదనంగా దేనిని ఆధారంగా చేసుకుని క్వోట్ చేశారు. దీనికి ఒక కొలబద్ద ఏమిటో చెప్పగలరా? అదేమాదిరిగా పనుల అంచనాల టెండర్లు వేసిన తరువాత మార్పుచేసి, పెంచి 5% లోపల ఉన్నట్లు మీరు చూపించిన మాట వాస్తవం అవునా, కాదా?

మ. 1.40

అదేమాదిరిగా నీటి పారుదల శాఖకు సంబంధించి చిత్తూరు జిల్లాలోని కల్వకుంట మంచినీటి పథకం పనులు చేపట్టడంలో నకిలీ పత్రాలు సమర్పించారని బ్లాక్ లిస్ట్‌లో పెట్టినప్పటికీ సి ఒ టి చే సిఫార్సు చేయించడం ద్వారా గామన్‌ఇండియా కంపెనీకి అర్హత ఏ విధంగా కల్పించారో చెప్పగలుగుతారా? అదేమాదిరిగా హైకోర్టు ధర్మాసనం ముందు ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో టెండర్స్‌లో ఎక్కువ కంపెనీలు పాల్గొనడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌ను అదే మాదిరిగా ISO నియమనిబంధనలను లేకుండా చేసిన మాట వాస్తవమా కాదా? దీనికి మీ ఎక్స్‌ప్లనేషన్ ఏమిటి? అదేమాదిరిగాప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఎందుకు లేకుండా

చేయవలసివచ్చింది? అదేకాకుండా ఈ రోజు రిటైర్డ్ సి ఇ ని పెట్టుకున్నారు.ఇతనిని ముఖ్యమంత్రి గారే డైరెక్ట్‌గా హేండిల్ చేస్తున్నారు.ఈ విధంగా ఎందుకు చేయవలసివచ్చింది? ఆయన గారిని ఎందుకు పెట్టుకోవలసివచ్చిందో ముఖ్యమంత్రి గారు చెప్పవలసిన అవసరముంది. ఇదేమాదిరిగా ఈరోజు ఇంకా నాలుగైదుఇష్యూస్ వున్నాయి. అధ్యక్షా, పెద్దగడ్డ రిజర్వాయర్ విషయంలో మంత్రి గారు స్వయానా ఇంటర్‌ఫియర్ కావడం గురించి, అందులో ఆయనకు ప్రత్యక్ష సంబంధం వున్నట్లు అన్ని పేపర్లలో వచ్చినప్పటికీ ప్రభుత్వం ఏమి చేస్తున్నదో తెలియదు. మంత్రి బొత్స సత్యనారాయణ గారి ప్రత్యక్ష సంబంధం వుందని, ఆ విధంగా దాదాపు ప్రభుత్వ ఖజానాపై మూడు కోట్ల రూపాయల అదనపు భారం పడింది. దీనిపైన ఎవరు ఇన్‌వాల్వ్ అయ్యారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.ఇది ప్రోబ్ చేయవలసిన అవసరముంది. ప్రోబ్ చేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయి. అధ్యక్షా, వాస్తవం చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను. ఎవరెవరికి ఇందులో భాగం వుంది?

**(అంతరాయం)**

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు Without notice you cannot make such allegations. How can you go like that?నేను రెండు సార్లు కేటగేరికల్‌గా చెప్పాను మీకు. If you want to make any allegation you give proper notice. Experienced Members are also indulging in such a practice. It is not proper. You have to give notice.

**(తెలుగు దేశం సభ్యులచే అంతరాయం)**

శ్రీ బొత్స సత్యనారాయణ: అయ్యా జనార్థన రెడ్డి గారూ దయచేసి కూర్చోండి......అధ్యక్షా, ఈ రోజు చాలా దురదృష్టకరం .ఈ శాసనసభలో తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి, ఎంతో అనుభవం వుండి, పరిపాలనాదక్షులనుకున్నాను కాని ఇంత దిగజారుడు మాటలు మాట్లాడతారని ఊహించలేదు. అయితే దురదృష్టకరమేమిటంటే ఈ రోజు నా పేరు పెట్టి అంటున్నారు. ఏ కాంట్రాక్ట్ గురించో, ఎక్కడో చెప్పమనండి..... ఆయనేఅవినీతి పరుడు. ఆయన అవినీతి గురించి ఎంక్వయిరీ చేయమని చెప్పండి. అలాంటి వ్యక్తి వచ్చి ఈ రోజు నా మీద పేరుతో చెప్పడమనేది దురదృష్టకరం .ఈసభలో అడుగుతున్నాను. ఆయన ముఖ్యమంత్రి కాకముందు, ఆయన రాజకీయాల్లోకి రాకముందు ఆయనకున్న ఆస్తులేమిటో ఈ రోజున్న ఆస్తులేమిటో చెప్పమనండి. అవినీతిపరుడైన ఆయన ఈ రోజు మా గురించి మాట్లాడడం దురదృష్టకరం . మా జిల్లాకు రమ్మనండి. మా జిల్లాలో మాట్లాడదాం రమ్మనండి. ఎవరి తాలూకు పస ఏమిటో తెలుస్తుంది. ఎంక్వయిరీ చేయమనండి ఏ పనుల్లో మేము వచ్చి ఈ ప్రభుత్వాన్ని అవినీతి చేశామో చెప్పమనండి. మేము తయారుగా వున్నాము. దయచేసి మీరు మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి. ఆయనంత అవినీతిపరుడుఎవరూ లేరని అందరికీ తెలుసు. అవినీతి చక్రవర్తిగా ఆయన పేరుగాంచారు. వారు చేసిన కార్యక్రమాలు ఏమిటో మాకు తెలుసు. ఒక్కొక్క అగ్రిమెంటులో మీ ప్రభుత్వం చేసిన తప్పులేమిటో మాకు తెలుసు.ఈ రోజు బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి బ్లాక్‌మెయిలింగ్ చేస్తే ఏదో ఒరుగుతుందనుకుంటున్నారు. మేమేమీ భయపడటం లేదు.రమ్మనండి చూద్దాం కాని మీ లాంటి దిగజారుడు......(మైకు కట్ అయింది)

MR. SPEAKER: Please resume your seats. I have made it very clear. ఆరోపణలు చేసేముందు ప్రాపర్ నోటీసు ఇవ్వాలి. నోటీసు ఇచ్చిన తరువాత you can mention.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: పేపర్లలో వచ్చింది అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్ః అవునండీ...... పేపర్లలో వచ్చినప్పటికీ బాధ్యతతో మీరు సభ నోటీసుకు తీసుకురావాలి.ఆరోపణలు చేసేటప్పుడు మీరు నోటీసు ఇవ్వాలి.

శ్రీ బొత్స సత్యనారాయణః సర్, ఆయన మాట్లాడిన మాటల మేరకు మేము రాజకీయాల్లోకి రాకముందు మాకున్న ఆస్తుల గురించి, ఇప్పుడున్న ఆస్తుల గురించి అదేవిధంగా ఆయన రాజకీయాల్లోకి రాకముందు ఆయనకున్న ఆస్తులు, ఇప్పుడున్న ఆస్తుల గురించి జుడీషియల్ ఏంక్వయిరీ చేయించండి. మా తప్పులుంటే మేము రాజకీయాల్లోంచి విరమించుకుంటాము.ఆయనను చెప్పమనండి. ఆయన తప్పులుంటే రాజకీయాల్లోంచి విరమించుకుంటామని. ఆయనను రమ్మనండి. ఆయన అవినీతి కార్యక్రమాల గురించి చెబుతాము. సుప్రీం కోర్టుఆయన చేసిన అవినీతిని గుర్తించింది. అలాంటి ఆయన ఈ రోజు మాట్లాడవలసిన అవసరం లేదు.ఈ రోజు పత్రికలన్నీ కోడైకూస్తున్నాయి మీ గురించి, మీ అవినీతి గురించి. అలాంటి మీరు మాట్లాడుతున్నారు ఇవాళ..........

**(అంతరాయం)**

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.I have made it clear. You have to give proper notice. Challenges and counter challenges should not be there in the House. హౌస్‌లో చర్చ ఏదైనా కావాలంటే మీరు ఒక నోటీసు రూపంలో ఇవ్వాలి. నోటీసులు లేకుండా మీరు మాట్లాడినవన్ని కూడా they are all expunged. మీరందరూ రూల్స్ పాటిస్తే ఇబ్బంది రాదండీ. ఐ టోల్డ్ Either from this side or that side proper notices have to be given. This is not a forum to discuss such things. మీరు ఆరోపణలు చేయాలనుకుంటే నోటీసు ఇవ్వండి. Please take your seats. You have to give proper notice. This is not the way. Chandrababu Naidu garu, please conclude. నేను చెప్పాను. మీరు నాసలహా పాటించండి. Any allegations or counter allegations made without any notice are expunged.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇరిగేషన్ మినిస్టర్ గారు చెప్పాలి. పెద్ద గడ్డ రిజర్వాయర్ పనులు రెండు సార్లు టెండర్స్‌రద్దు చేసి మూడవ సారి ఇచ్చారు. దీనివల్ల మూడు కోట్ల రూపాయలు తక్కువ వచ్చింది. మీరు దీనికిసమాధానం ఏం చెబుతారని అడుగుతున్నాను. రెండు సార్లు మీరు క్యాన్సిల్ చేశారు. దీనికి మీరు ఎక్స్‌ప్లనేషన్ చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను. దీనిలో ఎవరు ఇంటర్‌ఫియర్ అయ్యారు, ఎవరివల్ల ఈవిధంగా చేశారు? దీనివల్ల మూడు కోట్లు ఎక్కువైంది. మామూలుగా ఫస్ట్‌టైం, సెకండ్ టైం మీరు చేసి వుంటేఈ విధంగా తక్కువ వచ్చేది కాదు. కాని మీరు కావాలని, మీరు అనుకున్న కంపెనీ వచ్చేవరకు మీరు మేనేజ్ చేసి మూడు కోట్ల రూపాయలు ఎక్కువ తీసుకున్న మాట వాస్తవమా, కాదా? మీరు క్లారిఫై చేయండి. ఇది అన్ని పేపర్లలోనూ వచ్చింది. ఇందులో మంత్రిగారు ఇన్‌వాల్వ్ అయ్యారని ఇది అవునో కాదో చెప్పమనండి తరువాత డిసైడ్ చేసుకుందాము.

**(అంతరాయం)**

అధ్యక్షా, వారిని ప్రూవ్ చేసుకోమనండి. నేను పేపర్లలో వచ్చింది చెప్పాను I am not telling anything.

మిస్టర్ స్పీకర్ః మీకు తెలుసు. పేపర్లలో వచ్చినా You have to give me notice. It has to be followed. It does not go on record.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః రెండు సార్లు టెండర్స్‌మీరు ఎందుకు పోస్ట్‌పోన్ చేశారో చెప్పమని అడుగుతున్నాను.

MR. SPEAKER: Please resume your seats. వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ మాట్లాడిన అన్ని మాటలూ do not go on record.

శ్రీ బొత్స సత్యనారాయణః సర్, మొట్టమొదట ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే ఈసభలో కొన్ని నియమ నిబంధనలున్నాయి. తగిన నోటీసు ఇవ్వకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ మాట్లాడడం తప్పు. కాబట్టి ముందుగా వాటిని విత్‌డ్రా చేసుకొని క్షమాపణ చెప్పాలి. రెండోది. ఆయన టెండర్స్ గురించి అడుగుతున్నారు. ప్రభుత్వం దగ్గర రికార్డ్స్ వున్నాయి. ఏ ప్రభుత్వంలో తప్పులు జరిగాయో, ఏ ప్రభుత్వంలో టెండర్స్ క్యాన్సిల్ చేసి ఎన్ని రకాల అవినీతి పనులు చేశారో ఆ విషయాలన్నీ రికార్డ్స్‌లో వుంటాయి. ఆ రికార్డ్స్‌ని చూడవచ్చు. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను ఆ రికార్డ్స్ చూద్దాము. లేకపోతే మీ ముందు పెట్టించమనండి. అప్పుడు ఆయన ప్రభుత్వంలో తప్పు జరిగిందో, ఆయన మనుషులు తప్పు చేశారో తెలుస్తుంది.
మ.1.50

ఆయన ప్రభుత్వంలో తప్పు జరిగిందా, ఆయన మనుష్యులు తప్పు చేశారా అన్న దానిపై రికార్డుల్లో ఏముందో తెలుస్తుంది. ఎవరేమి చేశారో రికార్డులను చూస్తే తెలుస్తుంది. ఎవరు ఏవిధంగా దోచుకుందామని ప్రయత్నం చేశారో రికార్డులను చూస్తే తెలుస్తుంది. ఆయన ముఖ్యమంత్రిగా వున్నపుడు అవినీతికి ఎంత వత్తాసు పలికారో , ఎంత దోచుకునే ప్రయత్నం చేశారో, ఆయనగారి వాటా ఎంతో కూడా తెలుస్తుంది. కాబట్టి రికార్డులను పెట్టమనండి. మాకు అభ్యంతరం లేదు. అంతేకాదు సార్, ఇంకొక విషయం కూడా వుంది. ఆయన లాగా మేము వెన్నుపోటు రాజకీయాలతో అధికారంలోకి రాలేదు . ఆయన లాగా మేము మామను చంపి అధికారంలోకి రాలేదు . ఆయన లాగా దోపిడీ విధానాలతో మేము రాజకీయాల్లోకి రాలేదు. ప్రజల మద్దతుతో మేము రాజకీయాల్లోకి వచ్చాం , ప్రజామద్దతుతోటే మేము అధికారంలోకి వచ్చాం . మాగురించి మాట్లాడే హక్కు ఆయనకు లేదు. ఆయన మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

DR. N.JANARDHAN REDDY: Sir, point of order.

MR. SPEAKER: First listen to me. Afterwards I will give you opportunity. For any allegation that has to be made, a proper notice has to be given. What is your point of order?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, ఇక్కడ మేము చూస్తున్నాం . మినిష్టర్ గార్కి సంబంధించి ఒకే ఒక మెన్షన్ ఇక్కడ వస్తే, మీరు వెంటబడి ఇలా చెప్పకూడదని చెప్పారు. మినిష్టర్ సత్యనారాయణగారు ఉపన్యాసాలు చేస్తుంటే మీరేమీ అడగడం లేదు, చెప్పడం లేదు. ఎందుకు సార్, ఇంత పక్షపాతం? ఎందుకు సార్ ఇలా జరుగుతోంది? ఇది మంచిది కాదు సార్.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిష్టర్ స్పీకర్ : దయచేసి అందరూ కూర్చోండి. చంద్రబాబు నాయుడుగారు దయచేసి పూర్తి చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీద్వారా ఇంకొక విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును ఎస్ఇసి, కిర్లోస్కర్ అనే జాయింట్ వెంచర్‌కు ఇచ్చాం . అక్కడ ఒక రోడ్డుకు సంబంధించి వాళ్లతో ఒప్పందం కూడా వుంది. ఆ రోడ్డు వాళ్లే చేయాలి. కాని అక్కడ నక్సలైట్లు ఉన్నారు మేము చేయలేమంటూ రూ. 11 కోట్ల విలువైన పనులను వాళ్లు చేయకుండా వదలేశారు. దానికి సంబంధించి టెండర్లు పిలవమని అధికార్లు మీకు రికమెండ్ చేస్తే టెండర్లు

పిలవకుండా నామినేషన్‌పై ఇచ్చిన మాట వాస్తవమా? ఇచ్చింటే ఎందుకు ఇచ్చారు? అదే విధంగా నాణ్యతను పరీక్షించడానికి రేడియోగ్రఫీ నూరు శాతం చేయాలి, కాని దాన్ని కూడా exempt చేసిన విషయం వాస్తవమా?

తాడిపూడి, పుష్కర్ ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ల విషయంలో కూడా భారీ ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయి . వీటికి సంబంధించి టెండర్లు పిలిచిన తర్వాత అంచనా వ్యయాన్ని రూ. 150 వరుకు అధికంగా పెంచి ఎల్-2 గా వుండే సంస్థలకు వాటిని అప్పజెప్పారు. ఎల్-1 క్రింద ఎల్ అండ్ టి వస్తే, కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్‌ను చూపించి వాళ్లను ప్రక్కన బెట్టి ఎవరైతే ఎల్-2 గా వున్నారో వారికి అప్పజెప్పారు. ఈ రెండు టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్లు పిలవాలని ధవళేశ్వరం ఎస్.ఇ. వెంకటేశ్వరరావు చెప్పినా మీరు వినకుండా ఆ పని చేశారు. దాని మీద రూ. 150 కోట్లు అదనంగా ఖర్చు వచ్చింది. దీనికి కారణమేమిటని అడుగుతున్నాను . ఏదేమైనా అవినీతికి పాల్పడిన వాళ్లను వదలిపెట్టే పరిస్థితే లేదు. మీరు ఎంత గట్టిగా మాట్లాడినా, మీరు కరప్ట్ కాకపోతే మిమ్ములను ప్రజలు పట్టించుకోరు, కరప్ట్ అయితే మాత్రం తప్పించుకోలేరు. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుందని మనవి చేసుకుంటున్నాను. ప్రజలు అంతా గమనిస్తున్నారు, మేము ప్రజల తరపున వాచ్‌డాగ్ లా పని చేస్తాం . ఏ చెడ్డ పని చేసినా మేము దాన్ని ఎత్తి చూపుతాం . మీ పార్టీలోని వాళ్లందరి మీద ఆరోపణలు చేయడం లేదు. ఎవరైతే ఇలాంటి పనులు చేస్తున్నారో వాళ్ల పైన ఆరోపణలుంటాయి. వాళ్లను వదలి పెట్టే పరిస్థితే లేదు.

ఈరోజు హైకోర్టులో జడ్జిమెంటు వెలువడిన తర్వాత, తమకు సంబంధించి ఎటువంటి స్ట్రిక్చర్స్ అందులో లేవని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ఇది మీద ప్రభుత్వం, మీరు ఏమి చర్యలు తీసుకున్నా మేము అభ్యంతరం చెప్పడం లేదు, కాని డిమాండ్ చేస్తున్నాం . మద్యం గురించి కూడా డిస్కస్ చేద్దాం . నెలవారీ మామూళ్లు వస్తున్నాయి. దాని మీద కూడా మాట్లాడుదాం . చాలా విషయాలున్నాయి, మంత్లీ మామూళ్లు ఎవరికి వస్తున్నాయో దాన్ని కూడా చర్చిద్దాం .

Sir, they are important observations. It was thus observed: "Subject to relaxation of essential criteria in the matter of qualification prescribed for enlisting as a pre-qualified tender was granted which should not have been done more particularly after the notification had been issued and bids had been submitted. There is no transparency in the matter and taking decision to relax the pre-qualified criteria. It was alleged that such action of the respondents in selectively granting relaxation to some of the selected agencies is not bonafide and is motivated by extraneous considerations. In any case, the petitioner's case is that the procedure adopted by the State does not satisfy the test of transparency, reasonableness and fairness. అదే విధంగా రెండవ విషయం చూస్తే, The second respondent in his affidavit, categorically stated that only two bids satisfied all the conditions of pre-qualification. మీ అడ్వకేట్ జనరల్, మీ ఆఫీసర్లే చాలా స్పష్టంగా అఫిడవిట్ ఫైలే చేశారు. The remaining did not qualify during technical evaluation. Out of the seven contractors most of their registrations with State of Andhra Pradesh had expired. Requests for renewals were under process in respect of whom they have applied for registration as well as I.S.I. certificates. We are not informed whether renewal was applied for after the issue of notification notifying bids or prior to that. There is no dispute that in the matter of execution of irrigation projects of such magnitude, it is essential to maintain sanctity and integrity of process of evaluating the bids. శాంక్టిటీ గాని, ఇంటిగ్రిటీ గాని మీరు ఫాలో కాలేదని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ జడ్జిమెంటు రెండవ జడ్జిమెంటు . మీ తరపున రాలేదు, కాంట్రాక్టర్స్‌కు ఇచ్చిన జడ్జిమెంటు ఇది, ఇందులో మీకు ఎటువంటి రిలీఫ్ లేదు . మీమీద చేసిన కామెంట్స్ గాని, స్ట్రిక్చర్స్ గాని ఎక్కడా పోలేదు.

శ్రీ కె. రోశయ్య : ఆ జడ్జిమెంటు ఎప్పుడు వచ్చిందో దయచేసి చదివి వినిపించాలి కదా? ఏ డేటు నాడు ఆ జడ్జిమెంటు వచ్చింది?

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు ః 18th day of November, 2004 నాటి జడ్జిమెంటు .

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఆ జడ్జిమెంటుకు సంబంధించి మొన్నటి రోజున హైకోర్టు వాళ్లు ఏమి చెప్పారంటే – మేము సరిగా పరిశీలించకుండా నవంబర్18, 2004 నాడు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది, దాన్ని మార్పు చేస్తున్నాం, ఈ సిస్టం బాగుంది – అని చెప్పారు. ఆ మాట మరచిపోతే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, రోశయ్యగారి దగ్గర కూడా జడ్జిమెంటు కాపీ వుంది. పేజీ నెంబర్ కూడా చెబుతాను. మొన్న రెవ్యూ పిటిషన్ వేశారు, దానికి సంబంధించిన జడ్జిమెంటు కాపీ కూడా రెడీ గా వుంది. దాన్ని చదివి క్లారిఫై చేయమనండి. ఎక్కడ రిలీఫ్ ఇచ్చారో చెప్పమనండి. మీకు ఏదైనా రోషం, సిన్సియారిటీ వుంటే ఈ జడ్జిమెంటు మీద సుప్రీంకోర్టుకు పోవాలి, కాని మీరు పోలేదు. ఏమి ఆలోచించుకున్నారో ఏమో గాని భయపడ్డారు. అక్కడికి పోతే ఇంకా భారీ ఎత్తున వాతలు పడతాయని భయపడి ఇక్కడే కూర్చున్నారు.
మ.2.00

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ఇందాకటి నుండి చాలా విషయాలు చెబుతున్నారు. బాగా జరిగింది. పర్సనల్ ఎలిగేషన్స్ వచ్చేసరికి దారి తప్పుతుంది. వారిని కోరేది, అనుభవం కలిగిన వారు తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన వారు రోషం, తొడ కొట్టడం ఇవన్నీ వద్దు. రోషం నాకు ఉందో మీకు ఉందో ఎవరికైనా తెలుసు. మీ మామగారు ఏమి అన్నారో ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే రోషం ఉందో, లేదో తెలుస్తుంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రోశయ్యగారి మాదిరిగా నాకు అలవాటు లేదు. నేను అడ్జస్ట్‌కాలేను. రోశయ్యగారు ఎవరి దగ్గరైనా బ్రహ్మాండంగా షైన్ అవుతారు. అది ఆయనకు ఆర్ట్. పదే పదే చెబుతున్నారు. చాలాసార్లు చెప్పాను. ఈరోజు కూడా చెబుతున్నాను. మీ ముందుండే ముఖ్యమంత్రిగారు మీ ప్రధానమంత్రి పైన చెప్పులు వేసిన ఘనత మీ ముఖ్యమంత్రిగారికి ఉంది. మీరు మాట్లాడుతున్నారూ.

MR.SPEAKER: Please conclude. It is almost two hours now.

SRI N.CHANDRABABU NAIDU: "Adherence to the instructions cannot be given a go-by. Otherwise it would amount to encouraging and providing scope for discrimination, arbitrariness and favouritism. The very purpose of prohibiting the pre-qualification in the tender notice is to ensure its enforcement lest the rule should be a casuality. There being no such power reserved to relax or waive a rule or a condition of any pre-qualification, action of respondents 1 and 2 in relaxing or waiving essential qualification is nothing but arbitrary exercise of power thereby impairing the rule of transparency, fairness and providing room for manipulation to suit the whims of State agency and choosing a bidder for awarding contract. The apex Court held that such an approach is always avoided. Even in such cases where power to relax or to waive a condition exists, the law expects that such power existing in the rules has to be strictly complied with. దీనికి ఏమంటారో ఆలోచించాలి. రోశయ్యగారు మాట్లాడుతున్నారు. చాలా క్లియర్‌గా మీకు అధికారం లేదని, మీరు ఎక్సర్‌సైజ్ చేశారని ఇవన్నీ పద్ధతి ప్రకారం చేశారని కామెంట్స్ పాస్ చేశారు. స్టేట్‌కు అధికారం లేదని స్పష్టంగా చెప్పారు. దానికి సెకండ్ జడ్జిమెంట్‌లో ఎక్కడ ఉందో చెప్పండి. Relaxation or waiver of a rule or a condition unless so provided in the tender document by the State or its agencies in favour of one bidder would create justifiable doubt in the mind of the other bidder and would impair the rule of transparency and fairness and provide room for manipulation to suit the whims of State agencies and choosing the bidder for awarding contract. The Court also ruled that where

power to relax or waive a rule or a condition exists under the rules it should be strictly in compliance with the rules. But what was expected as a matter of fair play before taking any decision to relax in favour of any chosen one is to have made known of those who would have otherwise been interested in participation in the bidding process. ఎవరికీ చెప్పకుండా మీరే ఇవన్నీ చేసుకున్నారు. ఇది ఇంపార్టెంట్. అందరూ వినాలి. ఏమి లేవని రోశయ్యగారు అంటున్నారు. మీరు చూడాలి. 32వ పేజి లాస్ట్ పేరా. We are of the view that the action of the respondents in waiving an essential pre-qualification condition in favour of the seven bidders qualifying them as pre-qualified tenders is patently arbitrary, irrational and discriminatory. For that reason, selection of seven bidders having been placed on the selected list of short listed pre-qualified tenders is bad in law. చట్ట ప్రకారం తప్పని చాలా స్పష్టంగా చెప్పారు. తరువాత ఇక్కడ వెరీ క్లియర్‌గా గవర్నమెంట్‌కు చాలా స్పష్టంగా చెప్పారు. "Till this process is completed we restrain the respondents 1 and 2 from going ahead in awarding any of the 51 packages aforementioned or any part thereof to any of the nine short-listed tender respondents. చాలా క్లియర్‌గా డైరెక్షన్ ఇచ్చారు. ఎవరికీ ఇవ్వవద్దని దాని తరువాత మీరు ప్రాసెస్ అన్నీ స్టార్ట్ చేశారు. కోర్టులో అడిగారు. ఈ మాదిరిగా వర్క్స్ ఇచ్చారు. ఏమి చేయాలంటే after the judgment is announced the learned counsel for the petitioner pointed that during the pendency of the writ petitions, respondents 1 and 2 have gone ahead in awarding some of the 51 packages aforementioned to some of the nine short-listed tenders. Since it was made clear that any action done during the pendency of writ petitions will be subject to the result of the writ petition, we quash and set aside anything done in pursuance to calling for tenders for awarding any of the 51 packages aforementioned or any part thereof." మీకు వచ్చింది దీని పైననే రోశయ్యగారు అర్థం చేసుకోవాలి. కాంట్రాక్టర్సు దీని పైన కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లిన తరువాత, గవర్నమెంట్ ఇచ్చిన దానిని కోర్టు ఇచ్చింది చూస్తే, we may notice an important aspect. రెవ్యూ పిటిషన్ నాలుగవ పేజిలో లాస్ట్ పేరా . ఇవన్నీ మీకు తెలియాలి. మీకు రిలీఫ్ వచ్చిందని చంకలు కొట్టుకుంటున్నారు. కాని మీకు రిలీఫ్ రాలేదు. "We may notice an important aspect that it was not a petition in which rival bidder had come forward before us. The writ petition was filed only as a public interest litigation. In such public interest litigation the anxiety shown was to ensure that public money is not wasted. In case more bidders can be brought in case they are otherwise eligible and entitled to relaxation, the same be also directed to be brought in. In such a case we are of the opinion that without going into various aspects including equity etc., further order passed is likely to be corrected. Mistake having occurred which is apparent on the face of record will have to be corrected. The error is the ultimate direction which was not the subject matter of the writ petition but was the subsequent act, subsequent to filing of writ petition. Only at the time of pronouncing the final order, additional direction was given affecting the rights of the applicants also. Accordingly we will dispose of the application modifying the last part of the judgment. మీకు ఎక్కడా కూడా రెమిడీ ఇవ్వలేదు. Last para is very clear. Interest of the justice would be met in case the package already awarded and contract entered into will continue to hold good. But the remaining 30 packages will be awarded only after the further biddings for short listing are finalised. With the above direction, W.P.M.P. No.29234 and 29234/04 are disposed of.

మ.2.10

అంటే మీరు ఇక్కడ అర్థం చేసుకోవలసింది మీరు ఎక్కడా కూడా రెమిడీ ఇవ్వలేదు. మీరు ఇంటీరిమ్ డైరెక్షన్ ఫాలో అయి వుంటే ఈ డైరెక్షన్ వచ్చేది కాదు. ఫైనల్ జడ్జిమెంట్ వచ్చిన తరువాత చాలా కామెంట్స్ వచ్చాయి. మీరు దానిని కూడా పట్టించుకోలేదు. మీరు ఏమైనా చేసుకోండి, నాది ఏమి పోయింది అనే యాటిట్యూడ్ చూపించారు తప్ప కోర్టు ఈ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ పాస్ చేసిందనో, కామెంట్స్ చేసిందనో మీరు ఎక్కడా కూడా పట్టించుకొనే పరిస్థితిలో లేరు. ఈ రోజున ఇవన్నీ వచ్చాయి కాబట్టి మళ్లీ కొంతమంది కాంట్రాక్టర్లు వెళ్లినందువలన జడ్జిమెంట్ వాళ్లకు ఫేవరబుల్‌గా వచ్చింది. నాలుగైదు రోజుల నుండి మేము చూస్తూనే వున్నాము. ముఖ్యమంత్రి గారు స్వీట్స్ తింటున్నారు, తిని ఆనందపడుతున్నారు. టిడియల్పి.,లో ఫోటోలు మేము చూస్తూనే వున్నాము. దేనికి ఆనందమో నాకు అర్థం కాలేదు. ఇది ముఖ్యమంత్రి గారి విజయమని పేపర్లలో వేస్తున్నారు. పెద్ద గార్లెండ్ వేసి ఇది ముఖ్యమంత్రి గారి విజయమని వేస్తున్నారు. అంటే ఈ రాష్ట్రంలో 1300 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు

కట్టబెట్టడంలో మీరు విజయం సాధించారా అని అడుగుతున్నాము. మీరు కాంట్రాక్టర్ల పక్షాన వున్నారో, ప్రజల పక్షాన వున్నారో మీరు నిర్ణయించుకోవాలి. మీరు కాంట్రాక్టర్ల పక్షాన వుంటే ప్రజలేమి చేయాలో వారు చేస్తారు. మీరు అట్లాకాకుండా ప్రజల పక్షాన వుండాలని నేను అనుకుంటున్నాను. ప్రజల పక్షాన వుండాలంటే తప్పకుండా ఏదైతే ఈ డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయో ఆ డబ్బులను పొదుపు చేయాలి, ఆదా చేయాలి. లేకపోతే ప్రజలు మనలను స్పేర్ చేసే పరిస్థితిలో వుండరు. ప్రతిరోజూ మీరు ఎక్కడకు వెళితే అక్కడ ప్రజలకు మీమీద ఏదో చెప్పి, మీకు అడ్డం పడుతున్నామని మీరు అనుకుంటున్నారు. ఎప్పుడైనా ఈ ప్రజలకు కట్టొద్దు అని మేము చెప్పామా అని అడుగుతున్నాము. కనీసం సత్యనారాయణ గారు ఒకటి, రెండు సార్లు అన్నారు. నీళ్లు లేవు, పర్మిషన్ లేదు, ప్రాజెక్టులు ఎందుకు కడుతున్నారని వారు ధైర్యంగా చెప్పారు గాని మేము ఆ మాట కూడా చెప్పడం లేదు. ఆ విధంగా మీరు ఆలోచిస్తే ప్రాజెక్టుల విషయంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు పెట్టి కడుతున్నారంటే ఒకసారి ఆల్ పార్టీలను పిలవడానికి ఎందుకు భయమని నేను అడుగుతున్నాను. మేము సజెషన్స్ ఇస్తాము. ఒకవేళ మేము కాకపోతే సిపిఐ., సిపి(ఐ)యం., వారిని పిలిపించి అడగవచ్చు. అక్బర్ వున్నారు, వారినైనా పిలిపించి అడగవచ్చు. ఎవరినీ అడగకుండా అందరూ ఆల్ పార్టీ అని అడిగితే, ఆల్ పార్టీ కూడా సుముఖంగా లేని పరిస్థితిలో వున్నారంటే మీరు చేసిన తప్పులు బయట పడతాయని మీరు భయపడుతున్నారా అని నేను అడుగుతున్నాను. ఈ రోజు ఇంత స్పష్టంగా హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది.

MR. SPEAKER ; Please conclude now.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఈ రోజున పేపర్లన్నీ కోడై కూస్తున్నాయి. నేను ఆ విషయానికి కూడా పోవడం లేదు. అందుకని నేను ఈ రోజున స్పష్టంగా అడుగుతున్నాను. ఇది చాలా క్లియర్ కట్‌గా ఎస్టాబ్లిష్ అయిన కేసు. ముఖ్యమంత్రి గారికి ఏ మాత్రం సంబంధం లేదనుకుంటే ఆయన ఇమ్మీడియట్‌గా సుప్రీం కోర్టుకు వెళ్లి, ఏవైతే వుంటే వాటినన్నింటినీ క్యాన్సిల్ చేయించి, ఫ్రెష్ టెండర్లను పిలిచి, ఆ విధంగా లెస్ దేనికి వచ్చిందో దానికి ఆయన ఎబైడ్ అవుతారా అని నేను అడుగుతున్నాను. ఒకవేళ దానిని మీరు ఒప్పుకోకపోతే తప్పకుండా మీరు కాంట్రాక్టర్ల పక్షాన వున్నారు, వారికి ఫేవర్ చేస్తున్నారు. ఇది ప్రజలు భరించే స్థితిలో లేరు. ఇక్కడ ప్రజాధనం కూడా దుర్వినియోగం అవుతుంది. అందుకని మా పార్టీ తరపున నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ..........

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఒక జడ్జిమెంట్‌లోని కొన్ని పోర్షన్‌లు చదివి వినిపించారు. నా దగ్గర కూడా వంద పేజీల కంటే ఎక్కువ వున్నది. ఈ జడ్జిమెంట్ 1993, సెప్టెంబరు 12వ తారీఖు నాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చినటువంటి జడ్జిమెంట్. ఇది పిటీషనర్ గార్గ్‌మార్టిన్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్, తిలామోవ్, గోవాకు సంబంధించినది. దీనిలో వారు అన్న మాట చదివి వినిపిస్తాను. అన్నీ చదవను కాని రెండు పేరాగ్రాఫులు చదువుతాను, ఓపిక పట్టండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

Sir, it says " it is delcared for the decision of the first respondent the procure be permitted varieties of liquor spirit in increasing quantity and hereafter exclusively from the existing distilleries in the State while denying permission to any applicant to set up a new distillery and in the context of its policy not to procure the specified categories of liquor spirit from distilleries set up beyond the territory of the State amounts to creation of an unconstitutional, illegal manufacture and supply monopoly in favour of the existing private distilleries constituting an invidious, hostile and unconstitutional discrimination of distilleries intending to establish fresh units in the State."

DR.N. JANARDHANA REDDY : I am on Point of Order Sir.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఒక జడ్జిమెంట్ వస్తే దాని తరువాత వారు సుప్రీం కోర్టులో అప్పీలు చేశారు. అధ్యక్షా, ఇది న్యాయమేనా, చదివి వినిపిస్తాను, మీరు చెప్పండి. నవంబరు 18న వచ్చిన జడ్జిమెంట్‌లోని రెండవ పోర్షన్‌లో వున్న ఇష్యూ మీదనే తరువాత హైకోర్టు జడ్జిమెంట్ ఇస్తే వాటిని చదవకుండా పాత జడ్జిమెంట్ చదివితే అధ్యక్షా, వంద పేజీలు వున్నది ఇది. చివరకు ఒక పేరాగ్రాఫులో ... ' Consequently, the respondent first and two are directed to forthwith, evolve a fair, transparent and neutral administrative scheme by appropriate instrument to enable equal participation of any individual or agency desirous and intending to establish a distillery in the State of Andhra Pradesh for the purpose of manufacture of permitted category variety of liquor spirit for supply to the A.P. Beverages Corporation." ..... అందువల్ల ఏదో జడ్జిమెంట్ చదవడం రెలెవెంట్ కాదు.

డాక్టర్ యన్. జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, ఇప్పుడు మనం షార్ట్ డిస్కషన్ చేసుకుంటున్నాము. టెండర్ల మీద, ఇర్రిగేషన్ ప్రాజెక్టుల మీద మాట్లాడుతున్నాము. ఇప్పుడు లీడర్ ఆఫ్ ది ఆపోజిషన్ మాట్లాడింది ఈ ఇర్రిగేషన్ టెండర్ల మీద హైకోర్టులో ఇచ్చిన జడ్జిమెంట్‌లో వున్న కొన్ని నిజాలు చదువుతుంటే ఎక్కడదో లిక్కర్‌ది అని చెప్పి మాట్లాడడానికి ప్రభుత్వానికి అవకాశాలు వున్నాయి. మేము కూడా మాట్లాడదలచుకున్నాము. నెలవారీగా మామూళ్లుగా వచ్చిన బివరేజస్ కార్పోరేషన్ గురించి కూడా మాట్లాడదలచుకున్నాము. నేను

( అధికార పార్టీ సభ్యుడు యన్. దివాకర్ రావు నుండి అంతరాయం )

ఈ రోజున కరెక్ట్‌గా వచ్చారు. దాని విషయంలో కూడా మాట్లాడతాము. మీరు పూర్తిగా కూరుకుపోయారు. మీకు మాట్లాడే హక్కు లేదు.

( అధికార పార్టీ సభ్యుడు యన్. దివాకర్ రావు నుండి అంతరాయం )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మేము కూడా అదే చెప్పాము. రోశయ్య గారు మీకు ఏదైతే ఇంటీరిం రివ్యూ పిటీషన్ వుందో, దానిలో చాలా స్పష్టంగా ఐదవ పేజీలోని ఏడవ లైనులో చూస్తే.....' accordingly, we will dispose of the application modifying the last part of the judgement saying that the interest of justice would be made met in case the packages already awarded and contracts entered into will continue to hold good but the remaining 30 packages will be awarded only after the further bids for shortlisting are finalized"
నేను ఏమంటున్నానంటే మీకు సజెషన్ ఇస్తున్నాను. చాలా క్లియర్‌గా ఇంటీరిం డైరెక్షన్ ఇచ్చారు. మీరు ఫాలో కాలేదు. జడ్జిమెంట్ ఇచ్చారు, మీరు చూశారు. రివిజన్ పిటీషన్ వచ్చింది. అందులో ఎక్కడా మీకు రిలీఫ్ రాలేదు. ఇదీ మన ప్రభుత్వానికి వచ్చిన ప్రతిష్ట అని నేను అంటున్నాను. మీరు కూడా ఆలోచించండి. సుప్రీం కోర్టుకు వెళితే ఇవి పోతాయి. మనకు న్యాయం జరుగుతుంది. 1300 కోట్ల రూపాయలు ఆదా అవుతాయి. మీకు సిన్సియారిటీ వుందా , మీకు చిత్తశుద్ధి వుందా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రజా ధనాన్ని సేవ్ చేస్తారో లేక 1300 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు ఇస్తారో మీరు నిర్ణయించుకోండి. మా పార్టీ తరపున మాత్రం చాలా స్పష్టంగా కోరుతున్నాము. మీరు సుప్రీం కోర్టుకు వెళితే గవర్నమెంట్ సైడ్ వస్తుంది, 1300 కోట్ల రూపాయలు మిగులుతుంది. అది మీరు చేయవలసిందిగా మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను. రెండవ డిమాండ్ ఏమిటంటే ఈ ఫైల్స్ ప్రాసెసింగ్‌లో చాలా గందరగోళాలు జరిగాయి. నేను చాలా ఎగ్జాంపుల్స్ చెప్పాను. కేటగిరీ 1 వుంది, కేటగిరీ 2 వుంది. చాలా మ్యానిప్యులేషన్స్ జరిగాయి. ఈ మ్యానిప్యులేషన్స్‌కు ఎవరెవరు కారణమో ఇవన్నీ మనం చెప్పవలసిన అవసరముంది. ఫస్ట్ ఆఫ్ ఆల్ మీరు మా కస్టోడియన్ కాబట్టి ఆ ఫైల్స్ అన్నిటినీ మీరు తెప్పించుకోండి. మనమందరమూ కూర్చుందాము. మీరు చూపించండి, మేము చూస్తాము. మీరు ఏ విధంగా అనుకుంటే అన్ని ప్రతిపక్షాలను పిలిపించండి, ఫ్లోర్ లీడర్స్ అందరినీ

పిలిపించండి. అందరమూ కూర్చుందాము. ఫైల్స్ అన్నీ చదువుదాము. తప్పులుంటే కరెక్ట్ చేద్దాము. తప్పులు లేకుంటే మనం గవర్నమెంట్‌ను అభినందించవచ్చు. తప్పు లేదు. ఆ ఫైల్స్ అన్నీ తెప్పించమనండి. దానికి ప్రభుత్వం సిద్ధముగా వున్నారా? తప్పనిసరిగా ఆ ఫైల్స్ అన్నీ పెట్టాలని కోరుతున్నాను.

మ. 2.20

అధ్యక్షా, చాలా వరకు అవకతవకలు జరిగాయి. ప్రాసెస్ స్టార్ట్ అయిన తరువాత వారికి అధికారం లేదు. ట్రాన్స్‌పరెన్సీ ఉండాలి, అందరికీ ఈక్వల్ ఆపర్ట్యూనిటీస్ ఉండాలి. ఎవరు చెప్పారో ఏమో కాని మొత్తం టెండర్లు మార్చారు, రెండు విషయాలలో మార్చారు. అలాంటివి అన్ని బయట పడాలంటే, సి.బి.ఐ ఎంక్వయిరీ వేయించండి, వాస్తవాలు బయటకు వస్తాయి. నాల్గవ డిమాండ్ ఏమిటంటే, ఇండిపెండెంట్ హై పవర్ టెక్నికల్ కమిటీ కావాలి. ఈనాడు వర్క్ లిఫ్ట్ చేశారు, దాని మీద వారికి ఐడియా లేదు, ఏ విధంగా చేయాలో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది. పదమూడు వందల కోట్ల రూపాయలు వాళ్లు, వర్క్‌కి ఎస్టిమేషన్ వేశారు, ఇండిపెండెంట్ హై పవర్ టెక్నికల్ కమిటీ వేస్తే , అన్నీ బయటకు వస్తాయి. తప్పకుండా ఈ విషయాలపై మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. వారి సిన్సియారిటీని, నీతి నిజాయితీని ప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి గారి మీద పడిన అపవాదు పోవాలంటే మేము పెట్టిన డిమాండ్స్‌ని ఫుల్‌ఫిల్ చేయమనండి. ఆ విధంగా చేస్తే, ప్రజానీకంలో ఉన్న డౌట్స్ తొలగిపోతాయి. మేము వారు చేస్తున్న కుంభకోణాలకు అడ్డువస్తున్నాం తప్ప వారు కట్టే ప్రాజెక్టులకు అడ్డు రావడం లేదు. వారు, రాష్ట్ర ప్రజాధనాన్ని మొత్తం లూఠీ చేస్తున్నారు, దానిని అడ్డు పడుతున్నాం తప్ప, వారు చేసే మంచి పనులకు కాదు. వాళ్లు ఈ నాలుగు డిమాండ్లను ఒప్పుకొని నీతి నిజాయితీని ప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మరొక్కసారి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 AM on Thursday, the 9th Dcember, 2004.

(The House then adjourned at 2.24 PM to meet again at 8.30 AM on Thursday, the 9th December, 2004)